Published from Kadapa

PRGI NO:APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల లబ్ది అర్హులకు తప్పకుండా అందించాలి

కడప KADAPA | సంపుటి:01 | సంచిక:275 | శనివారం | సెప్టెంబరు 20, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :12 | వెల: 3 రూ

Vol.No.01 | Issue No.275 | Saturday | 20 September 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# నాలా చట్టం రద్దు సహా 13 బిల్లులకు కేబినెట్ ఆమోదం



■సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీ■నాలా ఫీజు రద్దు చట్ట సవరణకు ఆమోదం■వాహనమిత్ర కింద రూ.15 వేల సాయానికి గ్రీన్ సిగ్నల్■అసెంబ్లీలో ప్రవేశపెట్టే 13 బిల్లులకు ఆమోదముద్ర■భారీ ప్రాజెక్టుల కోసం స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు■ జీఎస్టీ బిల్లు 2025 సవరణలకు కేబినెట్ ఓకే

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రి వర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న 13 బిల్లులకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. బిల్డింగ్ పీనలైజేషన్ స్కీంలో చట్టసరణ, నాలా చట్టం రద్దు ప్రతిపాదించే చట్టానికి ఆమోదం తెలిపింది. వైఎస్ ఆర్ తాడిగడప మున్సిపాల్టీ పేరులో వైఎస్ ఆర్ పేరు తొలగిస్తూ చట్ట సవరణ చేపట్ట నుంది. స్థానిక సంస్థల్లో ఓటర్ల జాబితా సవరణ బిల్లు కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.అటు జీఎస్టీలో సంస్కరణలు అమలు -2025 బిల్లు, ఏపీ ఆక్వాక ల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టసవరణ, ఏపీ విశ్వ విద్యాలయాల చట్టంలో పలు సవరణలు, బార్ కౌన్సి ల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అంతర్జాతీయ న్యా య విశ్వవిద్యాలయం ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం

☞2వ పేజీలో

# మారిన దసరా సెలవుల తేదీలు

■ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు సెలవులు■ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం నిర్ణయం■రెండు రోజుల ముందుగానే ప్రారంభం కానున్న సెలవులు ■ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేశ్ ప్రకటన




ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ ఏడాది దసరా సెలవుల తేదీలలో మార్పు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ కంటే రెండు రోజుల ముందే, అంటే ఈ నెల 22 నుంచే సెలవులు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఉపాధ్యాయుల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి లోకేశ్ తెలిపారు.

☞2వ పేజీలో

## కాలినడకన కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటన

■దసరా మహోత్సవాల ఏర్పాట్ల పర్యవేక్షణ■హోర్డింగ్ ప్రాంతాల పరిశీలన■ఎక్కడా భక్తులకు ఇబ్బంది లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు■జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమిప్రతినిధి,ఎన్‌టీఆర్ జిల్లా
భక్తులకు ఎక్కడా ఎలాంటి లోటు పాట్లు లేకుండా దసరా మహోత్స వాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.ఈ నెల 22న ప్రారంభమయ్యే దసరా మహో త్సవాలకు సంబంధించిన ఏర్పాట్ల నిరంతర పర్యవేక్షణలో భాగం గా కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం ఉదయం క్షేత్రస్థాయిలో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. 15 లక్షల మందికి పైగా భక్తులు వచ్చే అవకాశ మున్నందున అందుకు తగ్గట్లు చేసిన ఏర్పాట్లలో ఎక్కడా లోపాలు లేకుండా అధికారులకు దిశానిర్దేశం చేశారు. మూలా నక్షత్రం రోజున అధిక సంఖ్యలో వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకొని




☞2వ పేజీలో

# జగన్ చేతకాని పాలనలో పోలవరం పనులు రివర్స్ అయ్యాయి

అసెంబ్లీలో సాగునీటి రంగంపై ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
గత ప్రభుత్వ చేతకానితనంతోనే పోలవరం డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని విమర్శ
2025 డిసెంబరు నాటికి డయాఫ్రం వాల్ పూర్తి చేసి చూపిస్తామని స్పష్టం
రాష్ట్రంలోని నదులన్నింటినీ అనుసంధానం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యం
గత ఐదేళ్లలో సాగునీటిపై అతి తక్కువ ఖర్చు చేశారంటూ గణాంకాలతో విమర్శ
738 కిలోమీటర్ల నుంచి నీళ్లిచ్చి కుప్పం ప్రజల రుణం తీర్చుకున్నానన్న సీఎం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పూర్తిగా తిరోగమనంలో పయ నిం చిందని, విధ్వంసంతో పరిపాలన ప్రారంభిం చిన వారు విధ్వంసంతోనే చరిత్రలో నిలిచిపోయా రని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో విమ ర్శిం చారు. జగన్ చేతకాని పాలనలో పోలవరం పనులు రివర్స్ అయ్యా యని విమర్శించారు. రాష్ట్రంలో నీటి సమర్థ నిర్వహణపై శాసనసభలో జరిగిన చర్చలో ఆయన ప్రసంగించారు. గత పాలకుల అసమ ర్థత, అహంకారం వల్లే రూ. 400 కోట్లతో నిర్మిం చిన పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని ఆరోపించారు. కాంట్రాక్టర్లను మార్చవద్దని కేంద్ర జలసంఘం సూచించినా పెడచెవిన పెట్టడం వల్లే ఈ దుస్థితి దాపురించిందని అన్నారు. దెబ్బతిన్న డయాఫ్రం వాల్‌ను 2025 డిసెంబరు నాటికి పూర్తి చేసి, పోలవరానికి పూర్వ వైభవం తీసుకొస్తామని చంద్రబాబు సభకు హామీ ఇచ్చారు.సాగునీటి రంగంపై తమ ప్రభుత్వానికి



ఉన్న చిత్తశుద్ధిని వివరిస్తూ, గత ప్రభుత్వ హయాంలో జరిగిన నిర్లక్ష్యాన్ని గణాంకాలతో సహా ఎత్తిచూపారు.

☞2వ పేజీలో



## ప్లాస్టిక్ రహిత ఏపీ లక్ష్యంగా.. త్వరలో పటిష్ట కార్యాచరణ

■ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ కోసం ప్రత్యేక కార్యాచరణ ■ రెండు మూడు నెలల్లో పూర్తిస్థాయి ప్రణాళిక వెల్లడి■రాజకీయ నాయకుల నుంచే మార్పు మొదలవ్వాలని పవన్ కల్యాణ్ పిలుపు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ఆంధ్రప్రదేశ్‌ను ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మార్చే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ప్లాస్టిక్ వ్యర్థాల నియం త్రణ కోసం త్వరలోనే ఒక పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను తీసుకురానున్నట్లు ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. శుక్రవారం అసెంబ్లీలో ప్లాస్టిక్ వినియోగంపై ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. ప్లాస్టిక్ మన జీవితాల్లో భాగమైపోయిందని, దీనికి ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

## పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అందరికీ అందుబాటులో ఉంటుంది

బొండా ఉమ ప్రశ్నకు అసెంబ్లీలో పవన్ కల్యాణ్ రిప్లయ్
త్వరలోనే బోర్డును పూర్తిస్థాయిలో పనిచేయిస్తానని హామీ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
రాష్ట్రంలో కాలుష్యానికి కారణమవుతున్న పరిశ్రమలపై చర్యలు తీసుకునే విషయంలో ఏ ఒక్కరినీ లక్ష్యంగా చేసుకోబోమని, కక్ష సాధింపు చర్యలకు పాల్పడే ప్రసక్తే లేదని ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అదే సమయంలో, నిబంధనలు అతిక్రమించే పరిశ్రమలపై మరీ కఠినంగా వ్యవహరిస్తే చాలా కంపెనీలు మూతపడిపోయే ప్రమాదం ఉందని

☞2వ పేజీలో

# వీధి వ్యాపారికి, సీఈఓకి ఒకే టెక్నాలజీ



■టెక్నాలజీనే దేశంలో అతిపెద్ద ఈక్వలైజర్ అన్న ప్రధాని మోదీ■వీధి వ్యాపారి, కార్పొరేట్ అధికారికి ఒకే యూపీఐ విధానమని వెల్లడి■అంత్యోదయ స్ఫూర్తితోనే ప్రతి డిజిటల్ పథకం అమలు చేస్తున్నామన్న మంత్రి అశ్విని వైష్ణవ్ ■గుజరాత్ అనుభవంతో దేశంలో డిజిటల్ విప్లవమని వ్యాఖ్య

న్యూఢిల్లీ:దేశంలో టెక్నాలజీనే అతిపెద్ద ఈక్వలైజర్ (సమానత్వ సాధనం) అని, ఇది వీధి వ్యాపారి నుంచి కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ వరకు ప్రతి ఒక్కరికీ సాధికారతను అందించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ రాసిన ఒక వ్యాసానికి ఆయన సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ 'ఎక్స్'లో స్పందించారు. గతంలో ప్రభుత్వ పత్రం కావా లంటే ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు టెక్నాలజీ పుణ్యమా అని అన్నీ మొబైల్ ఫోన్ లోనే అందుబాటులోకి వచ్చాయని అశ్విని వైష్ణవ్ తన వ్యాసంలో వివరించారు. దీనిపై ప్రధాని స్పందిస్తూ, "ఇండియా స్టాక్, యూపీఐ, జామ్ ట్రినిటీ, కొవిన్ వంటి కార్యక్రమాలతో ఆవిష్కరణలు, సమ్మిళిత వృద్ధి ప్రజల జీవితాలను మార్చాయి. పాలన మెరుగుపడటంతో పాటు ప్రపంచ వేదికపై భారత్ పాత్రను బలోపేతం చేశాయి" అని మోదీ తెలిపారు. అంతకుముందు తన వ్యాసంలో... ప్రధాని మోదీ దార్శనికతలో

☞2వ పేజీలో

## సినిమా టికెట్ ధరలు పెంచడంపై ఉన్న శ్రద్ధ అన్నదాతలపై లేదు




■ఉల్లి ధరల సంక్షోభంపై కూటమి ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల ధ్వజం■రైతులకు కిలోకి 50 పైసలు కూడా దక్కడం లేదని తీవ్ర ఆవేదన■క్వింటాకు రూ.1200 గిట్టుబాటు ధర ఇస్తామన్న హామీని ప్రభుత్వం నిలబెట్టుకోలేదని విమర్శ■మార్క్‌ఫెడ్ ఒక్క కిలో ఉల్లి కూడా సేకరించలేదని ఆరోపణ■ఉల్లి రైతుల సమస్యలపై అసెంబ్లీలో చర్చ చేపట్టాలని డిమాండ్■కర్నూల్ మార్కెట్‌లో దళారుల దోపిడీని అరికట్టాలని ప్రభుత్వానికి పిలుపు

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-
రాష్ట్రంలో ఉల్లి రైతులు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారని, వారిని ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు కనీస ధర లేక రైతులు కన్నీళ్లు పెట్టుకుంటుంటే, ప్రభుత్వం చోద్యం చూస్తోందని ఆమె మండిపడ్డారు.

☞2వ పేజీలో

# 'ఛలో మెడికల్ కాలేజ్' విజయవంతం

■ఆంక్షలు, అరెస్టులతో భయపెట్టేందుకు ప్రయత్నించిన ప్రభుత్వం■అయినా స్వచ్ఛందంగా పాల్గొన్న విద్యార్థులు, యువత, ప్రజానీకం■పెల్లుబికిన ప్రజాగ్రహంతోనైనా చంద్రబాబు కళ్ళు తెరవాలి ■మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలి■ ప్రభుత్వం మేల్కొనేదాకా వైయస్సార్సీపీ పోరాటం ఆగదు ■డాక్టర్లు కావాలన్న పేద విద్యార్థుల ఆశలు వమ్ము చేస్తున్న కూటమి ప్రభుత్వం ■రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందించడమే వైయస్సార్సీపీ లక్ష్యం■మాజీ మంత్రి విడదల రజని



ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:
ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్సీపీ అధ్యక్షులు, మాజీ సీఎం వైయస్ జగన్ పిలుపు మేరకు నిర్వహించిన ఛలో మెడికల్ కాలేజ్ కార్యక్రమం విజయవంతం అయిందని మాజీ మంత్రి విడదల రజని స్పష్టం చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ "మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తూ ఇచ్చిన జీవోను తక్షణం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే దిగొచ్చేదాకా వైయస్సార్సీపీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని రజని హెచ్చరించారు. పోలీసులను ప్రయోగించి నిరసన కార్యక్రమాన్ని అడ్డుకోవాలని చూసినా పార్టీ శ్రేణులు, విద్యార్థులు, యువత, ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చారని వివరించారు. మెడికల్ కాలేజీలు పూర్తి కాలేదని కూటమి నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు ఆయా మెడికల్ కాలేజీల వద్దకు వెళ్లి ఫొటోలు, వీడియోలు ప్రదర్శించారని ఆమె మీడియాకు వివరించారు. ఆమె ఇంకా ఏమన్నారంటే... మెడికల్ కాలేజీల నిర్మాణానికి నిధుల కొరత లేదువైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో జరిగిన ఛలో మెడికల్ కాలేజీల కార్యక్రమం విజయవంతమైంది. గత ఐదేళ్ల వైయస్సార్సీపీ పాలనలో రూ.8,500 కోట్ల వ్యయంతో వైయస్ జగన్ 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టి 5 కాలేజీలను పూర్తి చేశారు. వాటిల్లో అడ్మిషన్లు పూర్తయ్యి క్లాసులు జరుగుతున్నాయి. ఎన్నికల నాటికి పూర్తయిన పాడేరు మెడికల్ కాలేజీని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రారంభించింది. మా నాయకులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ గారి మీద కక్షతో పులివెందుల మెడికల్ కాలేజీని మాత్రం ప్రారంభించకుండా ఎన్ఎంసీ సీట్లు కేటాయించినా వద్దని లేఖరాసిన నీచుడు చంద్రబాబు. వీటితోపాటు రెండో దశలో ప్రారంభంకావాల్సిన మరో 3 మెడికల్ కాలేజీలు 90 శాతం పనులు పూర్తయినా,

☞2వ పేజీలో

# తెలంగాణలో కూడా ఓ ట్రంప్ ఉండేవాడు

ఢిల్లీ వేదికగా రేవంత్ రెడ్డి

■కేసీఆర్ ను ట్రంప్ తో పోల్చిన రేవంత్ రెడ్డి■ట్రంప్ లాంటి వ్యక్తుల ఆటలు ఎక్కువ రోజులు సాగవని హెచ్చరిక■ప్రజలు కేసీఆర్ ను ఫామ్ హౌస్ కు పంపారని వ్యాఖ్య

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
తెలంగాణలో గతంలో ఒక డొనాల్డ్ ట్రంప్ ఉండేవారని, ఆయన పాలన నచ్చకే ప్రజలు మూకుమ్మడిగా ఓడించి ఫామ్‌హౌస్‌లో కూర్చోబెట్టారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి ఆయన పరోక్షంగా ఈ విమర్శలు చేశారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన 'బిజినెస్ స్టాండర్డ్స్ యాన్యువల్ ఫోరం' సదస్సులో పాల్గొన్న రేవంత్ రెడ్డి, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలను తీవ్రంగా తప్పుబట్టారు.

☞2వ పేజీలో







# సంపాదకీయం

## సామాన్య జనసైనికుడికి ఊహించని పదవి..

### ద టీజ్ పవన్ కల్యాణ్ అంటున్న కార్యకర్తలు



కూటమి ప్రభుత్వంలో సాధారణ కార్యకర్తలకు పెద్ద పదవులు దక్కుతున్నాయి. గత ప్రభుత్వంలో ప్రజల తరపున పోరాడిన కార్యకర్తలకు ఊహిం చని పదవులు కట్టబెడుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుం టుంది. రాష్ట్రంలో ప్రధాన ఆల యాల్లో ఒకటైన శ్రీకాళహస్తి ఆలయ ట్రస్టు బోర్డు చైర్మనుగా అత్యంత సాధారణ కార్యకర్తను ఎంపిక చేశారు. తిరుపతి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టే సాయి ప్రసాద్ కు ఈ పదవిని కట్టబెట్టడం ద్వారా పనిచేసిన వారికి తగిన గుర్తింపు, గౌరవం దక్కుతుందని జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిరూపించారని కార్యకర్తల ప్రశంసలు అందు కుం టున్నారు.శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన కొట్టే సాయి ప్రసాద్ రాజకీయాలపై ఆసక్తి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై అభిమానంతో జనసేన తరపున చురుకైన కార్యకర్తగా మారారు. ఫ్యాన్సీ షాపు వ్యాపారిగా ఉంటూ రాజకీ యంగా చురుగ్గా వ్యవహరించిన సాయి ప్రసాద్ గత ప్రభు త్వంలో చేసిన ఓ చిన్న పోరా టం ఆయనకు రాష్ట్రవ్యాప్త గుర్తింపు తెచ్చింది. ఇప్పుడు ఓ పెద్ద ఆలయానికి చైర్మన్ గా చేసిందని అంటున్నారు. వైసీపీ అధికా రంలో ఉండగా, శ్రీకాళహస్తిలో ఓ బాలిక మిస్సింగ్ కేసుకు సంబంధించి ఆందోళన కార్యక్ర మం జరిగింది. ఈ సందర్భంగా అప్పటి శ్రీకాళ హస్తి సీఐ అంజూ యాదవ్ ఆందోళన చేస్తున్న జనసైనికుడు కొట్టే సాయిప్రసాద్ ను చెంపపై కొట్టారు. అంతేకాకుండా ఆయనపై దురుసుగా వ్యవహరించారు.ఈ సంఘటనపై వీడియో వైరల్ అయింది. అంతేకాకుండా పోలీసు అధికారిగా ప్రజలకు రక్షణ కల్పించాల్సిందిపోయి, తమ పార్టీ కార్యకర్తలపై చేయిచేసుకోడాన్ని సీరియస్ గా తీసుకున్న జనసేనాని పవన్ కల్యాణ్, పార్టీ సీనియర్ నేత నాదెండ్ల మనోహర్ తో కలిసి శ్రీకాళహస్తి వచ్చి సాయిప్రసాద్ కి సంఘీ భావం తెలిపారు. అంతేకా కుండా అతడిని తీసుకుని వెళ్లి తిరుపతి ఎస్పీకి అప్పట్లోనే ఫిర్యాదు చేశారు. బాలిక మిస్సింగ్ కేసుపై జనసేన కార్య కర్తలు ఆందోళన చేయడం, ఈ సందర్భంగా చోటుచేసుకున్న వివాదం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది.ఇక అధికారంలోకి వచ్చిన తర్వాత జనసేనాని పవన్ గతంలో పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించుకుని పదవుల పందే రంలో ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ క్రమంలో చిత్తూరు జిల్లాలో టీటీడీ తర్వాత పెద్దదైన శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్ పదవిని ఏరికోరి సాయిప్రసాద్ కి కట్టబెట్టారు. ఈ పదవి కోసం కూటమిలోని టీడీపీ, బీజేపీ నుంచి కూడా తీవ్ర పోటీ ఎదురైంది. ముఖ్యంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు సైతం ఆలయ చైర్మన్ పదవిపై ఆశలు పెట్టుకున్నారు. కానీ, జనసేనాని పవన్ నిర్ణయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు జనసేన కార్యకర్త కొట్టే సాయిప్రసాద్ ను ఆలయ కమిటీ చైర్మన్ గా ఎంపిక చేశారు. ఈ నియామకంపై కూటమి పార్టీల కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని సాధారణ కార్యకర్తకు ప్రాధాన్యం ఇవ్వడాన్ని అభినందిస్తున్నారు.

## 'ఛలో మెడికల్ కాలేజ్' విజయవంతం

మొదటిపేజీ తరువాయి

కూటమి ప్రభుత్వం వచ్చాక 15 నెలలుగా పెండింగ్ పనులను పూర్తి చేయకుండా పక్కనపెట్టేశారు. మూడో దశలో పూర్తి చేయాల్సిన కాలేజీలు సైతం పిల్లర్ల దశలో ఉన్నాయి. వైయస్సార్సీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి కూడా పనులన్నీ ప్రణాళిక ప్రకారం శరవేగంగా జరుగుతుండేవి. మెడికల్ కాలేజీలు పూర్తయితే వైయస్ జగన్‌కి మంచి పేరు వస్తోందన్న కుట్రతో ప్రారంభించకుండా సేఫ్ క్లోజర్ పేరుతో మూసేసిన నీచ చరిత్ర చంద్రబాబుది. పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో జిల్లాకో మెడికల్ కాలేజీ ఉండాలని కొత్తగా 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి వైయస్ జగన్ శ్రీకారం చుట్టారు. కాలేజీల నిర్మాణం నిధుల కొరత కారణంగా ఆగిపోకూడదన్న ఉద్దేశంతో సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్స్, నాబార్డు నిధులు వచ్చేలా టైఅప్ చేసుకున్నారు. పేదల వైద్యం ప్రభుత్వ బాధ్యతగా భావించి వైయస్ జగన్ అంత గొప్పగా ఆలోచించి ముందుచూపుతో వ్యవహరిస్తే కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎం చంద్రబాబు వాటిని పీపీపీ పేరుతో పప్పు బెల్లాలకు తన వారికి కట్టబెట్టేందుకు సిద్ధమయ్యారు. 10 మెడికల్ కాలేజీలను ప్రైవేటువ్యక్తుల చేతుల్లో పెట్టడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీలు, ప్రభుత్వ ఆస్తులను దోచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయి. ప్రజారోగ్యం గురించి ఆలోచించకుండా, మెడిసిన్ చదివి డాక్టర్ కావాలని కలలు కంటున్న పేద విద్యార్థుల ఆశలను చిదిమేస్తూ దోపిడీయే ధ్యేయంగా సీఎం చంద్రబాబు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయం తీసుకున్నాడు. - పోలీసుల వేధింపులకు లెక్క చేయకుండా వచ్చారుప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి మరీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని వైయస్సార్సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ వచ్చింది. వైయస్సార్సీపీ వాదనకు, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న ఆందోళనలపై సమాధానం చెప్పుకోలేని కూటమి ప్రభుత్వం, కాలేజీల నిర్మాణమే జరగలేదని విష ప్రచారం మొదలు పెట్టింది. కాలేజీల నిర్మాణం పూర్తయి క్లాసులు జరుగుతున్నప్పటికీ పిల్లర్ల దశలో ఉన్న భవనాల పొటోలు చూపించి ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్రకు తెరలేపారు. ఈ నేపథ్యంలో ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని విద్యార్థులు, యువజన విభాగాల ఆధ్వర్యంలో `ఛలో మెడికల్ కాలేజీ`ల కార్యక్రమానికి వైయస్సార్సీపీ నిర్వహించింది. కేసులు పెడతామని బెదిరించినా ఎక్కడా వెనక్కి తగ్గకుండా 17 కొత్త మెడికల్ కాలేజీల వద్దకు వెళ్లి కాలేజీ నిర్మాణాల పరిస్థితిని ప్రజలకు వివరించాం. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి కూడా విశేషమైన స్పందన లభించింది. ఏ కాలేజీ ఏయే స్థితిలో ఉందో మా కార్యకర్తలు నేరుగా ఆయా భవనాల వద్దకు వెళ్లి వీడియోలు, ఫొటోల ద్వారా వివరించడం జరిగింది. హౌస్ అరెస్టులు, అక్రమ కేసులతో అడ్డుకోవాలని ఎంత ప్రయత్నించినా అడ్డంకులన్నీ దాటుకుని వైయస్సార్సీపీ నాయకులతో పాటు విద్యార్థులు, సామాన్య ప్రజలు ఈ ఆందోళన కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అంశంపైనే చర్చ జరుగుతోంది. కూటమి ప్రభుత్వ నిర్ణయంపై యువతలో తీవ్ర వ్యతిరేకత వస్తోంది. సోషల్ మీడియాలో సైతం స్వచ్ఛందంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కితీసుకోవాలని వైయస్సార్సీపీ చేస్తున్న ఆందోళనలకు అన్ని వర్గాల నుంచి మద్దతు లభిస్తోంది.

- ప్రైవేటీకరణ జీవోను వెనక్కి తీసుకోవాలివైయస్సార్సీపీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివస్తారనే భయంతో ఎక్కడికక్కడ నాయకులను హౌస్ అరెస్టులు చేసినా, అరెస్టులు, కేసుల పేరుతో భయపెట్టినా వైయస్సార్సీపీ శ్రేణులు వెనకడుగు వేయలేదు. పల్నాడు జిల్లా పరిధిలో నిరసన కార్యక్రమాన్ని ఎలాగైనా అడ్డుకుని తీరాలన్న లక్ష్యంతో ప్రత్యేక దృష్టి పెట్టారు.

నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా నన్ను హౌస్ అరెస్టు చేశారు. మా నాయకులు మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిని పక్క రాష్ట్రం మిర్యాలగూడలో అడ్డుకుని కార్యక్రమంలో పాల్గొనకుండా చూశారు. పోలీసులను ప్రయోగించి అక్కడక్కడా వైయస్సార్సీపీ నాయకులను అడ్డుకుని ఉండొచ్చేమో కానీ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే దాకా వైయస్సార్సీపీ పోరా టం ఆపడం జరగదని స్పష్టంగా చెబుతున్నాము. ఎంత ఆపుదామని ప్రయత్నిస్తే అంతగా రెట్టింపు ఉత్సాహంతో వైయస్సార్సీపీ పోరాడుతుంది. ప్రైవేటీకరణ పేరుతో ఇచ్చిన జీవోను తక్షణం వెనక్కి తీసుకోవాలని వైయస్సార్సీపీ డిమాండ్ చేస్తోంది. ప్రభుత్వం మేల్కొనేదాకా మా పోరాటం ఆగదని" మాజీమంత్రి రజిని హెచ్చరించారు.

## జగన్ చేతకాని పాలనలో పోలవరం పనులు రివర్స్ అయ్యాయి

మొదటిపేజీ తరువాయి

2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులపై రూ. 68,417 కోట్లు ఖర్చు చేస్తే, 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం కేవలం రూ. 28,376 కోట్లు మాత్రమే వెచ్చించిందని విమర్శించారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఒక్క ఏడాదిలోనే బడ్జెట్‌లో రూ. 12,454 కోట్లు కేటాయించిందని గుర్తుచేశారు. టీడీపీ హయాంలో 72 శాతం పూర్తయిన పోలవరం పనులను, గత ఐదేళ్లలో కేవలం 3.84 శాతం మాత్రమే ముందుకు తీసుకెళ్లారని, ఇది వారి చేతకానితనానికి నిదర్శనమని అన్నారు. రాష్ట్రంలోని నదుల అనుసం ధానం ద్వారానే శాశ్వత నీటి భద్రత సాధ్యమని తాను బలంగా నమ్ముతానని చంద్రబాబు పునరుద్ఘాటించారు. దేశంలోనే తొలిసారిగా గోదావరి-కృష్ణా నదులను అనుసం ధానం చేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని గుర్తుచేశారు. రానున్న కాలంలో రాష్ట్రంలోని అన్ని నదులను అనుసంధానం చేసి, ప్రతి ఎకరాకు నీరందిస్తామని స్పష్టం చేశారు. ఒకప్పుడు రాయలసీమలో వేరుశనగ వేసిన రైతులకు పెట్టుబడి కూడా రాని దుస్థితి ఉండేదని, తాము అధికారంలో ఉన్నప్పుడు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకున్నామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో నల్గొండ జిల్లా ఫ్లోరైడ్ సమస్యతో అల్లాడుతుంటే, శ్రీశైలం ఎడమగట్టు కాలువ నుంచి ఎత్తిపోతల ద్వారా నీరందించి ఆ సమస్యను పరిష్కరించిన చరిత్ర తమదేనని చెప్పారు.ఈ ఏడాది దేవుడి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి రాష్ట్రంలోని జలాశయాలు 94 శాతం నిండాయని, సమర్థవంతమైన నీటి నిర్వహణతో భూగర్భ జలాలు కూడా పెరిగాయని సీఎం హర్షం వ్యక్తం చేశారు.

## మారిన దసరా సెలవుల తేదీలు

మొదటిపేజీ తరువాయి

ఈ విషయాన్ని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆయన వెల్లడించారు. "పాఠశాలలకు దసరా సెలవులు ఈ నెల 22 నుంచి ఇవ్వాలని ఉపాధ్యాయులు కోరుతున్నారని టీడీపీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలు నా దృష్టికి తీసుకొచ్చారు. వారి కోరిక మేరకు విద్యా శాఖ అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకున్నాం. ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకూ దసరా పండుగ సెలవులు ఇవ్వాలని నిర్ణయించాం" అని తన ట్వీట్‌లో పేర్కొన్నారు.వాస్తవానికి, విద్యాశాఖ ముందుగా జారీ చేసిన అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఈ నెల 24 నుంచి అక్టోబర్ 2 వరకు దసరా సెలవులు ఉన్నాయి. అయితే, తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అదనంగా రెండు రోజులు సెలవులు లభించనున్నాయి. అక్టోబర్ 3న పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి. ప్రభుత్వ నిర్ణయం పట్ల ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

## సినిమా టికెట్ ధరలు పెంచడంపై ఉన్న శ్రద్ధ అన్నదాతలపై లేదు

మొదటిపేజీ తరువాయి

ఉల్లి రైతుల ఉసురు ఈ ప్రభుత్వానికి తగలకుండా పోదని హెచ్చరించారు.ఈ మేరకు శుక్రవారం ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. "ఎకరాకు లక్షా 20 వేల రూపాయల పెట్టుబడి పెట్టి ఉల్లి పండిస్తే, కిలోకి 50 పైసలు, క్వింటాకు 50 రూపాయలు కూడా దక్కని దారుణ పరిస్థితి నెలకొంది. దీనివల్ల రైతుకు ఎకరానికి కేవలం 3 వేల రూపాయలు మిగిలి, లక్షా 15 వేల నష్టం వస్తోంది. ఇంతటి నష్టాలతో రైతు ఎలా బతకాలి?" అని షర్మిల ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కర్నూల్ మార్కెట్‌లో దళారులతో సంబంధం లేకుండా క్వింటాకు రూ.1,200 చెల్లిస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం, ఆ హామీని గాలికొదిలేసిందని ఆరోపించారు. ప్రభుత్వరంగ సంస్థ అయిన మార్క్‌ఫెడ్ ఒక్క కిలో ఉల్లిని కూడా కొనుగోలు చేయలేదని ఆమె దుయ్యబట్టారు."ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదంటారు. కానీ ఆ ఉల్లి పండించిన రైతే ఉరి వేసుకునే దుస్థితికి ప్రభుత్వం తీసుకొచ్చింది. గిట్టుబాటు ధర లేక, కనీసం రవాణా ఖర్చులు కూడా రాక రైతులు మార్కెట్‌లోనే ఉల్లిని వదిలేసి వెళుతున్నారు. వారి కళ్లలో ఆనందం నింపుతామని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇప్పుడు వారిని కన్నీళ్లపాలు చేస్తున్నారు" అని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సినిమా బెనిఫిట్ షోల టికెట్ ధరలు పెంచడంపై ఉన్న శ్రద్ధ, అన్నదాతకు గిట్టుబాటు ధర కల్పించడంపై లేకపోవడం బాధాకరమని ఆమె వ్యాఖ్యానించారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఉల్లి రైతుల సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆమె స్పష్టం చేశారు. అసెంబ్లీలో ప్రభుత్వ విజయాల గురించి డబ్బా కొట్టుకోవడం మాని, ఉల్లి రైతుల కష్టాలపై చర్చ చేపట్టాలని సూచించారు. మార్క్‌ఫెడ్ ద్వారా ఇస్తామని ప్రకటించిన రూ.1200 గిట్టుబాటు ధరను తక్షణమే రైతులకు చెల్లించాలని, కర్నూల్ మార్కెట్‌లో దళారుల దోపిడీని అరికట్టాలని ఆమె డిమాండ్ చేశారు.

## వీధి వ్యాపారికి, సీఈఓకి ఒకే టెక్నాలజీ

మొదటిపేజీ తరువాయి

టెక్నాలజీకి ఎలాంటి అంతరాలు లేవని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. "ముంబైలోని ఒక వీధి వ్యాపారి, ఒక కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ ఇద్దరూ ఒకే యూపీఐ చెల్లింపుల వ్యవస్థను వాడుతున్నారు. ఇదే అసలైన సమానత్వం. క్యూలో నిల్చున్న చివరి వ్యక్తికి కూడా ఫలాలు అందాలనే 'అంత్యోదయ' స్ఫూర్తితోనే ప్రతి డిజిటల్ కార్యక్రమం రూపుదిద్దుకుంది" అని ఆయన పేర్కొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా మోదీ ప్రారంభించిన ప్రయోగాలు, దేశవ్యాప్త డిజిటల్ విప్లవానికి పునాది వేశాయని ఆయన అభిప్రాయపడ్డారు.గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు జ్యోతిగ్రామ్, నర్మదా కాలువపై సోలార్ ప్యానెళ్లు, ఇ-ధర, స్వాగత్ వంటి పథకాలతో టెక్నాలజీని పాలనలో భాగం చేశారని వైష్ణవ్ గుర్తుచేశారు. 2014లో ప్రధాని అయ్యాక గుజరాత్ అనుభవాన్ని దేశవ్యాప్తంగా అమలు చేశారని అన్నారు.దీనిలో భాగంగా ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ మౌలిక సదుపాయాలైన 'ఇండియా స్టాక్'కు రూపకల్పన జరిగిందని తెలిపారు. 'జామ్' (జన్ ధన్-ఆధార్-మొబైల్) త్రయంతో 53 కోట్లకు పైగా ప్రజలను బ్యాంకింగ్ వ్యవస్థలోకి తీసుకువచ్చారని వివరించారు. ఆధార్ ద్వారా 142 కోట్ల మందికి డిజిటల్ గుర్తింపు లభించిందని, ప్రభుత్వ సేవలు సులభతరం అయ్యాయని చెప్పారు. ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) విధానంతో దళారుల వ్యవస్థకు తెరపడిందని, దీనివల్ల ఇప్పటివరకు రూ. 4.3 లక్షల కోట్లకు పైగా ప్రజాధనం ఆదా అయిందని ఆయన తన వ్యాసంలో స్పష్టం చేశారు.

## తెలంగాణలో కూడా ఓ ట్రంప్ ఉండేవాడు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "ట్రంప్ లాంటి వ్యక్తుల ఆటలు ఎక్కువ రోజులు కొనసాగవు. వాళ్లు రాత్రి కలలో అనుకున్నది పగలు అమలు చేస్తుంటారు. ట్రంప్ ఒకరోజు ప్రధాని మోదీ తన మిత్రుడు అంటారు, మరుసటి రోజే భారత్‌పై 50 శాతం ప్రతీకార సుంకాలు విధిస్తానని బెదిరిస్తారు" అని విమర్శించారు. భవిష్యత్తులో భారతీయులకు వీసాలు ఇవ్వకపోతే నష్టపోయేది అమెరికానే అని ఆయన అభిప్రాయపడ్డారు.తెలంగాణ అభివృద్ధికి తమ ప్రభుత్వం వద్ద స్పష్టమైన రూట్‌మ్యాప్ ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహితంగా మార్చే ప్రణాళికలో భాగంగా, త్వరలోనే 3,000 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే ఎలక్ట్రిక్ వాహనాల విక్ర యాల్లో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని గుర్తు చేశారు.అలాగే, హైదరా బాద్- బెంగళూరు మధ్య బుల్లెట్ రైలు ఏర్పాటు ప్రతిపాదన ఉందని, ఔటర్ రింగ్ రోడ్డుకు అనుబం ధంగా రీజనల్ రింగ్ రోడ్డును నిర్మిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్స్‌ను నిర్మూలించేందుకు ఏర్పాటు చేసిన 'ఈగల్ స్క్వాడ్' సమర్థవంతంగా పనిచేస్తోందని, ఇటీవల విడుదలైన పోలీస్ ర్యాంకింగ్‌లో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచిందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## నాలా చట్టం రద్దు సహా 13 బిల్లులకు కేబినెట్ ఆమోదం

మొదటిపేజీ తరువాయి

తెలిపింది. టీడీపీ కార్యకర్త తోట చంద్రయ్య కుమారుడు తోట వీరాం జనేయులుకు జూనియర్ అసిస్టెం ట్‌గా ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక అంతర్జాతీయ టెన్నిస్ క్రీడాకారుడు సాకే త్ మైనేనికి డిప్యూటీ కలెక్టర్ ఉద్యో గం ఇచ్చే ప్రతిపాదనకు కూడా క్యాబినెట్ ఆమోదం తెలిపింది.అలాగే, రాష్ట్రంలో ఓటర్ల జాబితా తయారీకి సంబంధించిన తేదీలను ఖరారు చేసే ప్రతిపాదనను కూడా కేబినెట్ ఆమోదించినట్లు ఆమె తెలిపారు. ఈ నిర్ణయాలతో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

## ప్లాస్టిక్ రహిత ఏపీ లక్ష్యంగా.. త్వరలో పటిష్ట కార్యాచరణ

మొదటిపేజీ తరువాయి

ప్లాస్టిక్ భూమిలో కలిసిపోవడానికి వందల ఏళ్లు పడుతోందని, మైక్రో, నానో రూపాల్లో ఇది పశువుల కడుపులోకి, చివరికి పసికందుల రక్తంలోకి కూడా చేరుతోందని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, రాబోయే రెండు, మూడు నెలల్లో ఒక సమగ్ర కార్యాచరణతో ముందుకొస్తామని స్పష్టం చేశారు.ప్లాస్టిక్‌పై పోరాటం రాజకీయ నాయకుల నుంచే మొదలుకావాలని పవన్ అభిప్రాయపడ్డారు. చిన్న కార్యక్రమాలకు కూడా విచ్చలవిడిగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే సంస్కృతి పెరిగిపోయిందని, దీనికి అడ్డుకట్ట వేయాలని పిలుపునిచ్చారు. తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం విజయవంతంగా అమలవుతున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ ఉద్యమంలో పౌరులు కూడా భాగస్వాములు కావాలని కోరారు.ఇప్పటికే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణపై జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. సచివాలయాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చి, గాజు సీసాల్లో నీటిని అందిస్తున్నట్లు ఉదహరించారు. 'నిర్మల్ గ్రామ పురస్కారం' తరహాలో ప్లాస్టిక్ రహితంగా మారే గ్రామాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని ప్రకటించారు. అలాగే, బయోడీగ్రేడబుల్ ఉత్పత్తుల పరిశ్రమలను ప్రోత్సహించడంతో పాటు, సర్క్యులర్ ఎకానమీలో భాగంగా ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్లను, పార్కులను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ అంశాలపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేకంగా చర్చిస్తామని పవన్ కల్యాణ్ సభకు తెలిపారు.

## పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అందరికీ అందుబాటులో ఉంటుంది

మొదటిపేజీ తరువాయి

ఆయన అభిప్రాయపడ్డారు. శుక్రవారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమ అడిగిన ప్రశ్నకు పవన్ కల్యాణ్ సుదీర్ఘంగా సమాధానమిచ్చారు.కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అందుబాటులో ఉండడం లేదంటూ బొండా ఉమ చేసిన వ్యాఖ్యలపై పవన్ స్పందించారు. "కాలుష్య నియంత్రణ మండలి అందుబాటులో ఉండదనే మాట సరికాదు. ఆయన తన మాటలు సరిదిద్దుకోవాలేమో తెలియదు కానీ, ఒక్క మాట చెప్పదలచుకున్నాం. కాలుష్య నియంత్రణ మండలి అంటే పరిశ్రమలకు మాత్రమే సంబంధించినది అనుకుంటాం. కానీ ఇది ప్రజలకు కూడా సంబంధించినది. నేను బాధ్యత తీసుకున్నాక, ఎవరు వెళ్లినా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కార్యాలయం అందరికీ అందుబాటులో ఉంచాం" అని స్పష్టం చేశారు. కాలుష్య నియంత్రణ మండలిలో ఉన్న సమస్యలను కూడా పవన్ కల్యాణ్ అంగీకరించారు. బోర్డులో తీవ్రమైన సిబ్బంది కొరత, నిధుల సమస్య ఉందని ఒప్పుకున్నారు. ఈ ఇబ్బందులను సభ్యులు కూడా అర్థం చేసుకోవాలని కోరారు. త్వరలోనే సిబ్బంది నియామకాలు చేపట్టి, బోర్డు పూర్తిస్థాయిలో సమర్థవంతంగా పనిచేసేలా తాను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తానని సభకు హామీ ఇచ్చారు.ఇక, రాంకీ సంస్థ నిబంధనలు ఉల్లంఘించిన విషయంలో ఇప్పటికే చర్యలు తీసుకున్నాం, వారికి షోకాజ్ నోటీసులు కూడా జారీ చేశాం" అని తెలిపారు. అయితే, కేవలం ఒక సంస్థనో, ఒక వ్యక్తినో లక్ష్యంగా చేసుకుని ఇబ్బందులకు గురిచేయడం ప్రభుత్వ విధానం కాదని ఆయన తేల్చి చెప్పారు. కేవలం వైసీపీకి సంబంధించిన వ్యక్తుల కంపెనీలనే లక్ష్యంగా చేసుకోకుండా, రాష్ట్రవ్యాప్తంగా నిబంధనలు పాటించని ప్రతి ఒక్కరిపైనా సమానంగా చర్యలు ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ చర్యల వల్ల పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు ఎలాంటి నష్టం జరగకుండా చూస్తామని కూడా భరోసా ఇచ్చారు.

## కాలినడకన కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటన

మొదటిపేజీ తరువాయి

ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. హోల్డింగ్ పాయింట్లతో పాటు కేశఖండనశాల, స్నాన ఘట్టాలు, క్యూ లైన్లు, పార్కింగ్, భద్రత.. ఇలా ప్రతి విషయాన్నీ క్షుణ్ణంగా పరిశీలించారు. గిరి ప్రదర్శనతో ముడిపడిన అంశాలనూ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఆయా మార్గాలను పరిశీలించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిరంతర పర్యవేక్షణతో ఎక్కడ ఎలాంటి ఇబ్బంది ఎదురైనా తక్షణం పరిష్కరించేందుకు, కమ్యూనికేషన్ పరంగా వేగాన్ని అందిపుచ్చుకునేందుకు, సమన్వయ సాధనకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అమ్మవారి దర్శనం, నగర పర్యటన మధురానుభూతులను మిగిల్చేలా ఈసారి ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

## అక్రమ కట్టడాలపై ఎండిఓ కి ఫిర్యాదు చేసిన రవికుమార్



యు కొత్తపల్లి, ప్రజా భూమి

మూలపేట గ్రామం గొల్లపేట ఏరియాలో డ్రైనేజీ పై అక్రమ కట్టడం నిర్మిస్తున్నారని దీనిపై గతంలో పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేసిన పట్టించుకునే దాఖలాలు లేవని ప్రముఖ న్యాయవాది ఎం రవికుమార్ తెలియజేశారు. ఇదే విషయంపై శుక్రవారం ఉదయం మండల అభివృద్ధి అధికారి వారికి అక్రమ కట్టడాలను నిర్మూలించాలని దీనిపై సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలని ఆయన లిఖితపూర్వకంగా అభివృద్ధి అధికారి వారికి వినతిపత్రం అందజేస్తారు. ఈ సందర్భంగా న్యాయవాది మాట్లాడుతూ డ్రైనేజీ పై అక్రమ కట్టడం నిర్మిస్తున్నారని దీనిపై విచారణ జరిపించి న్యాయం చేయాలని పంచాయతీ కార్యదర్శి వారికి ఎన్నోసార్లు చెప్పినప్పటికీ పట్టించుకోలేదని అందుచేత ఉన్నత అధికారి వారిని సంప్రదించడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ అక్రమ కట్టడాలు నిర్మించుకుంటే రేపటి రోజున రోడ్లు కొనుమరుగుపోతాయని వాహనాలు వెళ్లడానికి ఇబ్బందికరంగా ఉంటుందని డ్రైనేజ్ వాటర్ రోడ్డుపైకి వచ్చి దుర్వాసన ఏర్పడుతుందని సమాజానికి కావలసిన వ్యక్తిగా దీనిపై నేను స్పందించి బాధ్యత రహితంగా వ్యవహరించానే గాని ఎవరి మీద ఎటువంటి కక్షపూరిత ఆలోచన నాకు లేదని ఆయన తెలిపారు. పూర్వంలో వీధి అరుగులు ఉండేవని ఈనాడు జనాభా ఎప్పుడైతే పెరిగిందో ఆనాడు నుండి అవి కనుమరుగు అయ్యాయని ఇప్పుడున్న రోడ్లు అన్న అక్రమనకు గురవ్వకుండా ఉండే విధంగా చూసే బాధ్యత పంచాయతీ కార్యదర్శి పై ఉందని ఇప్పటికైనా స్పందించిఅక్రమ కట్టడం నిలుపుదల చేయాలని లేనిచో పై ఉన్నతాధికారులను ఆశ్రయించే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన తెలిపారు

## దస్తావేజుల లేఖర్లు పెన్ డౌన్ కార్యక్రమం

ప్రజా భూమి, కాట్రేనికోన



ముమ్మిడివరం సబ్ రిజిస్టర్ పరిధిలోని దస్తావేజుల లేఖర్లు శుక్రవారం పెన్ డౌన్ కార్యక్రమాన్ని చేపట్టి నిరసన తెలియజేశారు. ఇటీవలే కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన లోప భూష్టమైన 2.0 విధానం వల్ల ప్రజలకు దస్తావేజు లేఖర్లకు విపరీతమైన అసౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. ఓటీపీల విధానం కూడా అమల్లోకి రావడంతో రిజిస్ట్రేషన్ చేయించుకునేవారు చేసేవారు కూడా ఓటీపీలు బహిర్గతం చేయడానికి వెనకాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటోమొటేషన్ సిస్టం చాలా మంచిదే కానీ అటు రెవిన్యూ శాఖ ఇటు రిజిస్ట్రేషన్ శాఖ ల సమన్వయం లోపం వల్ల రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి పాత ఖాతా ఉండగా మళ్లీ కొత్త ఖాతా ఇస్తుండడంతో రెవిన్యూ అధికారులు కొత్తఖాతా ను క్యాన్సిల్ చేసుకుని మరల ముటేషన్ పెట్టుకోమనటం తో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు సైతం ఇబ్బంది పడుతున్నారు ఈ సమస్యలనుప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఉద్దేశంతోనే లేఖర్లందరూ కూడా ముమ్మడివరం దస్తావేజర్ లేఖర్ల సంక్షేమంగా సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలియజేసి ఈరోజు రిజిస్ట్రేషన్లు చేయించడం బంద్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మంత్రిపగడ వెంకట కృష్ణరావు త్సవటపల్లి వెంకటేశ్వరావు అయినాపురపు గోపాలకృష్ణ తాడాల వీరభద్రరావు యల్లాప్రగధ జగన్నాధరావు మంత్రిపగడ కృష్ణారావుసలాది చిట్టిబాబునార్ని రామ లింగ వర ప్రసాద్పాలగుమ్మి రాంబాబుయనమదల సత్యంగాలిదేవర సురేష్ దొమ్మెటి గాంధీయల్లాప్రగాధ కృష్ణవాడ్రెవు భాస్కరరావుమద్దిరాల శ్రీనివాస్అయినాపురపు వంశీవంగా నాగేంద్ర బాబుయేడిద సోమరాజుబొంతు నరేష్బొక్క రఘుబాబుచవటపల్లి ఆదిబాబు లతో పాటు పలువురు లేకర్లు పాల్గొన్నారు.

## మండల రెవెన్యూ కార్యాలయం వద్ద వీఆర్ఏలు నిరసన దీక్ష

ప్రజా భూమి గండేపల్లి.




మండల కేంద్రమైన గండేపల్లి తాసిల్దార్ కార్యాలయం వద్ద మండలంలో పనిచేస్తున్న వీఆర్ఏలు దీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్ఏలకు స్కేల్ ప్రమోట్ చేయాలి, అర్హులైన వీఆర్ఏలకు వీఆర్వోలు గాను అటెండర్ , మరియు వాచ్మెన్, డ్రైవర్ల గాను ప్రమోట్ చేయాలని,నామిని వీఆర్ఏలను క్రమబద్ధీకరించాలి అని డిమాండ్ చేశారు, కూటమి ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్లు నెరవేర్చాలని లేనిపక్షంలో ఈ దీక్షలో మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎల్ సంఘం అధ్యక్షులు సాదే శ్రీనివాస్ సెక్రటరీ అమీర్ భాష మరియు సభ్యులు పాల్గొన్నారు ఈ శిబిరానికి మండలంలో పనిచేస్తున్న వీఆర్వోలు మద్దతు తెలిపారు.

## మల్లేపల్లి లో స్వస్త్ నారి - స్వశక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరం

ప్రజా భూమి గండేపల్లి .

గండేపల్లి మండలం మల్లేపల్లి లో స్వస్త్ నారి – స్వశక్తి పరివార్ అభియాన్ ప్రత్యేక వైద్య శిబిరం గండేపల్లి వైద్యాధికారి నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బలిరెడ్డి వరలక్ష్మి గంగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగరాజు మాట్లాడుతూ మహిళల ఆరోగ్యమే కుటుంబానికి బలం, సమాజాభివృద్ధికి పునాది అని అన్నారు. డాక్టర్ నరేష్ మాట్లాడుతూ గ్రామంలో మహిళలకు ఉచితం గా రక్తం,షుగర్,బీపీ, క్యాన్సర్,బ్రెస్ట్ క్యాన్సర్ తదితర పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చిన్నచిన్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే టెస్టులు చేయించు కోవాలని,పేద ప్రజల కోసం ప్రభుత్వం ప్రతి పీహెచ్సీ నందు రక్తహీనత, గర్భాశయ క్యాన్సర్,నోటి క్యాన్సర్ వంటి వ్యాధులపై పరీక్షలు చేసి, అవసరమైన వారికి చికిత్స అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేంద్ర, సిహెచ్ఓ శర్మ, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, అధిక సంఖ్యలో మహిళలు,తదితరులు పాల్గొన్నారు.




## మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ని అమ్మ వారి చిత్రపటాన్ని అందచేసి సత్కరించిన -మైనార్టీ నేత ఎండి మహమూద్

ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ



తెలంగాణ రాష్ట్రం మాజీ పార్లమెంట్ సభ్యులు ప్రస్తుత మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి శుక్రవారం ఉదయం కనకదుర్గ గుడికి విచ్చేసి అమ్మవారి దర్శనం చేసుకున్న అనంతరం నోవాటెల్ హోటల్ లో బసచేశారు గత 30ఏళు ్లగా మైనార్టీ నేత ఎండి మహమూద్ కుటుంబసభ్యులకు ఆ కుటుంబంతో సత్సంబంధాలు వున్నా నేపథ్యంలో ప్రముఖ హెూటల్ కువెళ్లి కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసి కులమతాలకు అతీతంగా సాంప్రదాయకంగా బెజవాడ కనకదుర్గమ్మ వారి చిత్రపటానికి ఎండి మహమూద్ ,మునీర్ అందచేసి శాలువా,మేడలో పూలదండవేసి సత్కరించారు ఈకార్యక్రమములో పాతబస్తీకి చెందిన పలువురు మైనార్టీలు పాల్గొన్నారు

## శాంతి భద్రతల విషయంలో చట్టపరంగా పనిచేయాలి

### రూరల్ ఎస్సై శ్రీనివాసులు

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి



మండల పరిధిలోని గ్రామాలలో శాంతిభద్రతల విషయంలో చట్టపరంగా తమ విధులను నిర్వర్తించాలని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ పోలీస్ స్టేషన్లో మహిళా పోలీసులతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ, గ్రామాలలో గల శాంతి భద్రతల సమస్యలపై వారు చర్చించారు. అలాగే మహిళలపై జరిగే నేరాల విషయంలో ముందస్తుగా తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని వారు తెలిపారు. గ్రామాలలో మహిళలను వేధించే ఆకతాయిల పైన ప్రత్యేక నిఘా ఉంచి వారి యొక్క సమాచారాన్ని ఎప్పటికప్పుడు మాకు తెలియజేయాలని తెలిపారు. అట్టివారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు.

## ప్రభుత్వం వీఆర్ఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి




వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారి సమస్యల పైన నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది. శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలో రెండవ రోజు వారి దీక్షకు మద్దతుగా ఏఐటియుసి కార్మిక సంఘం,భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో వారికి సంఘీభావం తెలియజేయడం జరిగింది. అనంతరం సిపిఐ నాయకులు మాట్లాడుతూ, వీఆర్ఏలు తమ సమస్యల సాధనలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజులపాటు చేపడుతున్న నిరాహార దీక్ష కార్యక్రమంలో వీఆర్ఏలు శుక్రవారం రెండవ రోజు వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎన్డీఏ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో ఈనెల 22వ తేదీ వీఆర్ఏలు రాష్ట్రవ్యాప్తంగా ఎవరి జిల్లాల్లో వారు పెద్ద ఎత్తున కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు. ఈ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి కూడా సిపిఐ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపి ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి కూడా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సకల రాజా,మహిళా సమైక్య లీడర్స్ లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ,ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు, గోవిందరాజులు, అన్నం లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు తాజుద్దీన్, సుబ్బు,మసూద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్లానింగ్ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

### -అక్రమ నిర్మాణాలు, లేఔట్లు గుర్తించి నోటీసులు జారీ చేయండి

### -సమీక్షా సమావేశంలో రీజినల్ డైరెక్టర్ సంజీవ్


ప్రజాభూమి, హిందూపురం టౌన్



పురపాలక సంఘంలో సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ప్లానింగ్ కార్యదర్శులు నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, వారి పరిధిలో అక్రమ నిర్మాణాలు, అనుమతులు లేకుండా వేస్తున్న లేఔట్లలను గుర్తించి ఎప్పటికప్పుడు నోటీసులు ఇచ్చి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ రీజినల్ డైరెక్టర్ సంజీవ్ పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ లో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సమక్షంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ చంద్రమ్మ తో కలిసి రీజినల్ డైరెక్టర్ పురపాలక సంఘ వ్యాప్తంగా ఉన్న ప్లానింగ్ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘంలో ఎన్ని సచివాలయాలు ఉన్నాయి, ఎంతమంది ప్లానింగ్ కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్నారు, అక్రమ నిర్మాణాలు ఎన్ని గుర్తించారు, అనుమతులు లేకుండా వేసిన లేఔట్లు ఎన్ని ఉన్నాయి, నిర్మాణాల కోసం, లేఔట్లఏర్పాటుకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటిలో ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయి తదితర అంశాలపై సచివాలయాల వారీగా సమీక్షించారు. అనంతరం రీజినల్ డైరెక్టర్ సంజీవ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం టౌన్ ప్లానింగ్ విభాగంలో సంస్కరణలను తీసుకురావడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఇళ్ల నిర్మాణాల అనుమతులను సులభతరం చేసిందన్నారు. అనుమతులు తీసుకోకుండా ఇళ్ల నిర్మాణాలు చేపడితే వెంటనే వాటిని గుర్తించి నోటీసులు ఇవ్వడంతో పాటు వారు అనుమతులు తీసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఇళ్ల నిర్మాణాల కోసం అనుమతులు తీసుకున్న నిర్మాణాలను పరిశీలన చేసి నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేస్తుంటే వారిపై సైతం శాఖాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. భవన నిర్మాణాల కోసం వేగంగా అనుమతులను ఇవ్వడానికి ఆన్ లైన్ విధానం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. నిర్మాణాల కోసం ఆన్ లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరతగితిన పరిశీలన చేసి అనుమతులను ఇవ్వాలన్నారు. అనుముతుల మంజూరు చేసే క్రమంలో అవినీతికి పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. పురపాలక సంఘ పరిధిలో లేఔట్లు ఎన్ని ఉన్నాయి, అందులో అనుమతులు పొందినవి ఎన్ని, అనుమతులు లేనివి ఎన్ని ఉన్నాయి గుర్తించి నివేదికలు సిద్ధం చేయాలన్నారు. విధి నిర్వహణలో ఎవరు నిర్లక్ష్యం వహించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అందరం కలిసి పురపాలక సంఘ ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో రీజనల్ డైరెక్టర్ తో పాటు డిటిసిపిఓ సువర్ణమ్మ, టౌన్ ప్లానింగ్ అధికారులు ఓంకార్, రాజు, హిందూపురం టౌన్ ప్లానింగ్ అధికారి అబ్దుల్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## చలో మెడికల్ కాలేజీ కార్యక్రమానికి లేపాక్షి మండల వైకాపా నేతలు.

ప్రజా భూమి,లేపాక్షి



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు లేపాక్షి మండల వైకాపా నేతలు చలో మెడికల్ కాలేజీ కార్యక్రమానికి పెనుకొండకు తరలి వెళ్లారు. లేపాక్షి మండల మాజీ వైకాపా కన్వీనర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో పలువురు వైకాపా నేతలు, కార్యకర్తలు లేపాక్షి లో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాజీ మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలలను మంజూరు చేసి, నిర్మాణపు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఆ కళాశాలలను పూర్తి చేయక ఎన్డీఏ ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తుల పరం చేసేందుకు చర్యలు తీసుకుంటూ ఉందన్నారు. అందుకు నిరసనగా పెనుకొండకు బయలుదేరి వెళుతున్నామన్నారు. నిరసన కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానసిక నిపుణుల సహకారంతో విద్యార్థులకు భవిష్యత్తుపై అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి మార్కాపురం




గజ్జలకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఆదిములపు శ్యామ్ శుభకర్ ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష వారు నియమించిన మానసిక వైద్య నిపుణులు నారాయణ, లావణ్య వారిచే.పాఠశాల..విద్యార్థి.విద్యార్థినులకు భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను ఎలా రూపొందించాలి, మానసికంగా స్థిరత్వం ఎలా పెంచుకోవాలి, పెద్దల పట్ల ఎలా నడుచుకోవాలి, ఉపాధ్యాయుల పట్ల ఎలా మెలగాలి, చెప్పిన పాఠాలు విని ఎలా గుర్తు పెట్టుకొని పరీక్షలలో విజయం సాధించాలి, ప్రభుత్వం నుంచి వస్తున్న పథకాలను ఎలా సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు సాధించాలి అని సమగ్రంగా వివరించడం జరిగింది. ఇటువంటి మానసిక నిపుణుల చే కేవలం మూడు రోజులు మాత్రమే కాకుండా నిరంతరం కొనసాగే విధంగా కృషి చేయాలని విద్యార్థులు కోరారు, పిల్లలకు అవసరమైన ఆలోచనా ధోరణిని చొప్పించగలిగే మానసిక నిపుణుల అవసరంఉందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## ఓ.టి పి విధానాన్ని రద్దు చేయాలని దస్తావేజు లేఖరుల పెన్ డౌన్

ప్రజాభూమి మార్కాపురం



రిజిస్ట్రేషన్ శాఖలో నూతనంగా ప్రవేశపెట్టిన కొన్ని విధానాల వలన దస్తావేజు లేఖరులు, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆ విధానాలను సవరణ చేయాలని కోరుతూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖరులు సంఘ కార్యదర్శి టి సుబ్బారావు ఆధ్వర్యంలో పెన్ డౌన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ విధానంలో ప్రవేశపెట్టిన ఓటిపి, స్థానిక సంస్థల డేటా బేస్ ఆధారంగా ఇంటి ఆస్తుల కార్డు ప్రైమ్ 2.0సాఫ్ట్వేర్ లోని సాంకేతిక లోపాల వలన దస్తావేజు తయారీ కష్టతరంగా తయారై తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. దీనివల్ల అటు ప్రజలు ఇటు దస్తావేజులు లేఖరులు తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోవలసి వస్తుందని అన్నారు. జీపీ విధానంలో ప్రిన్సిపల్ కు వచ్చే ఓటిపి ల వలన ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ విధానాలలో మార్పు అవసరమని ప్రభుత్వానికి నివేదిస్తూ దీనికి నిరసనగా శుక్ర శనివారంలలో పెన్ డౌన్ కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని దస్తావేజులేఖరులు పాల్గొన్నారు.

## చలో మెడికల్ కాలేజీ పశ్చిమ ప్రాంత ప్రజల గళం

### మార్కాపురం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అన్నా రాంబాబు

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం ప్రభుత్వం రూ.500 కోట్లతో నిర్మించిన మెడికల్ కాలేజీని ప్రజలకు అందుబాటులో ఉంచాలి గాని, ప్రైవేటు కా ర్పొ రే ట్ల కు అప్పగించడం పేదల ప్రాణాలకు పెద్ద అన్యాయం అని మార్కాపురం వైఎస్సార్ సీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, తీవ్రంగాప్రభుత్వంపైధ్వజమెత్తారు.ఈ నిరసనలో వేలాదిమంది వైఎస్సార్ సీపీకార్యకర్తలు, ప్రజలతో కలిసి రాయవరం మోడల్ స్కూల్ దగ్గర నుండి ర్యాలీగా నడిచి మెడికల్ కాలేజీ వద్ద చేరి ప్రజల ప్రాణాలు మాకే ప్రాధాన్యం”అనిబహిరంగంగా నినదించారు.అక్కడ మాట్లాడిన అన్నారాంబాబు స్పష్టంగాహెచ్చరించారు. మార్కాపురం డివిజన్ కరువు బీడులు, కనీస వైద్య సౌకర్యాలు లేని వెనుకబడిన ప్రాంతం.ఇక్కడ ప్రభుత్వ మెడికల్ కాలేజీని కూడా ప్రైవేటు చేతుల్లో పెట్టడం వెనుక భారీ కుట్ర దాగి ఉంది. కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి.ప్రజల ప్రాణాల కోసం ప్రజల ఆరోగ్య హక్కుల కోసం అన్నా రాంబాబు ,పోరాటంకొనసాగుతుందఈ కార్యక్రమనికి ప్రకాశం జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షుడు,దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ,ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ ,యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ,గిద్దలూరు ఇంచార్జి కె.పి.నాగార్జునరెడ్డి ,కనిగిరి ఇంచార్జి దద్దలనారాయణయాదవ్ ,ఒంగోలు ఇంచార్జి.చుండూరిరవి ,మార్కాపురం మాజి శాసన సభ్యులు జంకె వెంకటరెడ్డి వైఎస్ఆర్సిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌస్ మొహిద్దీన్ మరియు తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భార్యను హిసించిన ఘటనలో నలుగురు అరెస్ట్

### ఒక కత్తి,లెదర్ బెల్ట్, మోటర్ సైకిల్ స్వాధినం.

### వివరాలు వెల్లడించిన పొదిలి సి.ఐ టి.వెంకటేశ్వరరావు.

ప్రజాభూమి మార్కాపురం



ప్రకాశంజిల్లా తర్లుపాడు. మండలం.క ల్లుజ్వులపాడు గ్రామంలో భర్త భార్యను పందిరి గుంజలకు కట్టి క్రురంగా బెల్ట్ తో బాదిన సంఘటనలో భర్త తో పాటు మరొ ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు పొదిలి సి.ఐ వెంకటేశ్వర్లు తెలిపారు యువరాలలు.సుమారు 12 సంవత్సరాల క్రితం వివాహమైందని వీరికి నలుగురు సంతానం ఉన్నారని భర్త మద్యానికి బానిసై మరొక మహిళతో సహజీవనం చేస్తు డబ్బు అవసరమైన క్రమంలో నిందితుడు భార్యను హిసించి డబ్బు తీసుకెల్తుంటడని ఆయన తెలిపారు.నిందితుడు క్రురంగా హిసించిన సంఘటన సొషల్ మీడియా లొ వైరల్ కావడంతో తక్షణమే కేసు నమోదు చేసినట్లు తెలిపారుమహిళల పట్ల క్రురంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలుంటాయని ఆయన హెచ్చరించారు

# ప్రజాభూమి

## ఏలూరు, పశ్చిమగోదావరి 4

**శనివారం , 20 సెప్టెంబర్, 2025**


## దస్తావేజు లేఖరుల పెన్ డౌన్ కార్యక్రమం

ప్రజాభూమి ఏలూరుప్రతినిధి



స్థానిక ఏలూరు నగరంలోని జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖరులు పెన్ డౌన్ కార్యక్రమం ద్వారా నిరసన వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో వివిధ సమస్యలు ఉన్నాయని ప్రభుత్వానికి దస్తావేజు లేఖరులు నాలుగు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచుతున్నామని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కేవలం ప్రభుత్వానికి తమ డిమాండ్లను పరిష్కరించేందుకేనని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకట సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖరులు నిరసన వ్యక్తం చేస్తున్నమని అన్నారు. ముఖ్యంగా రిజిస్ట్రేషన్ శాఖలో ఓటిపి వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనివల్ల కక్షిదారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అంతేకాకుండా భూములను ఎక్కడైనా రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పించినప్పటికీ ప్రస్తుత వ్యవస్థలో 72 గంటలపాటు నిరీక్షణ చేయవలసి వస్తుందన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో కంప్యూటర్ జిల్లా రిజిస్ట్రార్కు ఓటిపి అప్పగిస్తే బాగుంటుందని సూచించారు. ప్రస్తుత ఓటీపీ వ్యవస్థలో సైబర్ నేరగాళ్ల పడకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందన్నారు. ఏది ఏమైనా పడితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇరువురు రాష్ట్రంలో జరుగుతున్న దస్తావేజు లేఖరుల సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కారానికి చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

## మహిళలు వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలి

### సొసైటీ అధ్యక్షులు పొత్తూరి కుమారస్వామి రాజు

ప్రజా భూమి ప్రతి నిది పాలకొల్లు



లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అర్ధకట్ల సచివాలయం వద్ద ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబం కార్యక్రమంలో భాగంగా డాక్టర్ జీవన ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు , పొత్తూరి కుమారస్వామి రాజు కార్యక్రమమును ప్రారంభించి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం అంతగా ఉంటే ఆ కుటుంబం అంతా బలంగా ఉంటుందని అందుకు ప్రతి మహిళ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఇటువంటి వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని తెలిపారు ఈ శిబిరమునందు 120 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు అలాగే ఐసిడిఎస్ ద్వారా. టిబి. కుటుంబ నియంత్రణ. కంటి పరీక్షలు, క్యాన్సర్ పై స్త్రీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంను జిల్లా డిపిఎమ్ఓ సిహెచ్ ధనలక్ష్మి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం నవ్య జీవన్. గ్రామ నాయకులు వ్యవసాయ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు పొత్తూరి కుమారస్వామి రాజు. ఎంపీటీసీ చింతపల్లి సాయిబాబా. మాజీ సర్పంచ్ చింతపల్లి లక్ష్మీ కుమారి. చింతపల్లి శ్రీనివాస్. కడియం లక్ష్మీపతి. సెక్రెటరీ. షేక్ ఓవైసీ ఆలీ. ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు. పీహెచ్ఎన్ పి ఎలిజిబెత్. సూపర్వైజర్ జి ఉదయ్ చందర్. బి లక్ష్మీనారాయణ. సచివాలయం సిబ్బంది. ఎం ఎల్ హెచ్ పి లు. ఏ ఎన్ ఎం లు. అంగన్వాడీ కార్యకర్తలు. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లాభాలతోపాటు భద్రతకు భరోసా పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ పథకాలు.

ప్రజాభూమి, బుట్టాయిగూడెం.



పోస్ట్ ఆఫీస్(తపాలా) సేవింగ్స్ పథకాలు లాభాలతో పాటు, భద్రతకు భరోసా ఉంటుందని జంగారెడ్డిగూడెం తపాలా శాఖ అసిస్టెంట్ సూపర్నెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ కె.శ్రీనివాస్ అన్నారు. బుట్టాయగూడెం సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలో బూసరాజు పల్లి, కొమ్ముగూడెం తదితర గ్రామాలలో శుక్రవారం ఏఎస్పీ ఆధ్వర్యంలో తపాలా శాఖ సిబ్బంది తపాలా శాఖ సేవింగ్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ తపాలా శాఖ పొదుపు పథకాల్లో సేవింగ్స్ ఖాతా, రికరింగ్ డిపాజిట్, గ్రామీణ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, డోర్ స్టెప్ బ్యాంకింగ్ ( మీ ఇంటి వద్దనే తపాలా బ్యాంకింగ్ సేవలు ), ఐపిపిబి అకౌంట్, తదితర తపాలా సేవలను గురించి వివరించారు. యాక్సిడెంట్ ఇన్సూరెన్స్, ఏఈపిఎస్ లు,, పథకాల ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరణాత్మకంగా చెప్పారు. ప్రతి గ్రామంలోని పోస్ట్ ఆఫీస్ లలో ప్రజలకు అతి త్వరగా, అత్యుత్తమ సేవలు అందించే లక్ష్యంతో సిబ్బంది పని చేస్తున్నారని ఏఎస్పీ శ్రీనివాస్ వివరించారు. అత్యుత్తమ భద్రత కలిగిన పోస్ట్ ఆఫీస్ పథకాలను ఉపయోగించుకొని ప్రజలు ఆర్థిక ప్రయోజనాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బుట్టాయిగూడెం సబ్ పోస్ట్ మాస్టర్ ఉమేష్, పోస్టుమాన్ రామకృష్ణ, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు ఎస్ ఏ ఏ బాజీ, షేక్ రఫిక్, ప్రణయ్, ప్రవీణ్, ప్రసన్న, ప్రసాద్, హర్ష, ప్రియాంక, దివ్య, నవ్య మహంతి, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్బంధాలు పెట్టిన చలో ఏలూరు కార్యక్రమం విజయవంతం చేసాం

### మాజీ శాసనసభ్యులు బాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి

రాష్ట్ర ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడాన్ని వైఎస్ఆర్సిపి పార్టీ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లాకు కేంద్రంలో నిరసన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేశామని తెలిపారు. ఏలూరు జిల్లా మెడికల్ కాలేజీగవర్నమెంట్ మెడికల్ కాలేజీ నందు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మాజి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ వినిపించామని చెప్పారు. విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో 'చలో మెడికల్ కాలేజ్' పేరుతో శాంతియుతంగా పెద్ద ఎత్తున వెళ్ళి, వాస్తవ పరిస్థితులను మీడియా ద్వారా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైయస్ఆర్ సీపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు, ఏలూరు పార్లమెంటు ఇన్చార్జి కారుమూరు సునీల్ కుమార్ , పీఏసీ మెంబర్ మరియు ఉంగుటూరు నియోజకవర్గ ఇన్చార్జి పుప్పాల వాసు బాబు ,పోలవరం నియోజకవర్గ ఇన్చార్జి తెల్లం బాలరాజు , చింతలపూడి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి కంభం విజయరాజు, ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి మామిళ్ళపల్లి జయప్రకాష్, జిల్లా విద్యార్థి, యువజన విభాగాలు, జిల్లాలోని అన్ని విభాగాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు స్టేట్, జిల్లా మండల కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## పిల్లల ఆధారు సీడింగు, బయోమెట్రిక్ అప్డేషన్ ప్రక్రియ వేగవంతం చేసి లక్ష్యాలను అధిగమించాలి

**0- 5 ఏళ్ళు లోపు పిల్లలకు నూటికినూరు శాతం ఆధారు నమోదు చెయ్యాలి.**
**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో శుక్రవారం ఆధారు మానిటరింగు కమిటీ సమావేశం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లాలో మండలాలు వారీగా ఆధారు మానిటరింగు ప్రగతిని సమీక్షిస్తూ లక్ష్యాలు సాధించిన మండలాలు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. లోటు కనిపించిన మండలాలపై జిల్లా కలెక్టరు అసహనం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 192 ఆధారు సెంటర్లు ఉన్నాయని, అన్ని మండలాల్లో ఆధారు సెంటర్లు, ఆధారు కిట్లు సమర్ధవంతంగా పనిచేసేలా చూసి లక్ష్యాలను అధిగమించాలన్నారు. 0 -5 వరకు తప్పని సరిగా ఆధారు నమోదు చేయించాలని, 5- 7 వయస్సు వారికి చేతి వ్రేలిముద్రలు తీసుకోవాలని, 15- 17 వయస్సు వారికి బయోమెట్రిక్ అప్డేట్ చేయించాలని అన్నారు. తల్లికి వందనం, తదితర పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ మనమిత్ర యాప్ ద్వారా పౌరులకు అందేసేవలుపై విస్తృతమైన ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. దివ్యాంగులకు, వృద్ధులకు స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి బయోమెట్రిక్ అప్డేట్ చేయించి సమస్యలు లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఆధారు రీజనల్ మేనేజరు ఏ.సత్యకళ, జెడ్పీ సిఈవో యం.శ్రీహరి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ శాఖ అధికారి డా. పి.జె.అమృతం, డిసి హెచ్ఎస్ డా. బి. పాల్ సతీష్ కుమార్, ఐసిడియస్ పిడి ఏ.శారద, యల్ డియం డి. నీలాద్రి, డియల్డివో ఏ. లక్ష్మీ, సంబంధిత అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సాకారం కానున్న కోనసీమ వాసుల దశాబ్దాల చిరకాల వాంఛ కోటిపల్లి- నర్సాపురం రైల్వే లైన్ నిర్మాణాలలో కదలిక

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు



దశాబ్దాల కాలం నుంచి కోనసీమ వాసుల చిరకాల వాంఛ అయిన కోటిపల్లి- నరసాపురం రైల్వే లైన్ నిర్మాణాల పనులు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముందుకు సాగను న్నాయి. ఈ రైల్వే లైన్ నిర్మాణానికి 2022లో102.5 కి. మీ పొడవు గల నిర్మానాలకు కేంద్ర ప్రభుత్వం రూ.2,120 కోట్లు నిధులు కేటాయించింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా రూ. 358 కోట్లు రూపాయలు కేటాయించాల్సి ఉండగా కేవలం అప్పటి వైసిపి ప్రభుత్వం కేవలం రూ. రెండు కోట్లు మాత్రమే విడుదల చేసినట్లు తెలిసింది. దీంతో ఈ రైల్వే లైన్ నిర్మాణాలు లో తీవ్ర జాప్యం జరిగినట్లు తెలుస్తోంది.

**కూటమి ప్రభుత్వం రాకతో మళ్ళీ కదలికలు:** కూటమి ప్రభుత్వం రాకతో కోటిపల్లి- నర్సాపురం రైల్వే లైను నిర్మాణ పనులు నెరవేరేందుకు అడుగులు ముందుకు పడుతున్నాయి. 2024 -25 రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో రూ.125 కోట్లు నిధులు కేటాయించింది. దీనికి తోడు కోర్టు కేసులు కూడా చాలా వరకు క్లియర్ అయినట్లు తెలిసింది.

**గోదావరిలో ఒరిగిన పిల్లర్స్ పునర్నిర్మించాలి :** వశిష్ట గోదావరి లో చించినాడ- దిండి గ్రామాల వద్ద నీటి తీవ్ర నీటి వడి కావడంతో ఒరిగిన పిల్లర్ ను, అలాగే మామిడికుదురు గ్రామం వద్ద గోదావరిలో ఒరిగిన పిల్లర్ నేపథ్యంలో వాటిని తిరిగి పునర్నిర్మించాల్సి ఉంది. మిగిలిన పిల్లర్లు పూర్తి కావడంతో పనులు శరవేగంగా జరుగుతాయని ఆకాంక్షిస్తున్నారు.

కోటిపల్లి -నర్సాపురం లైనుకు నాంది పలికింది దివంగత లోక్సభ స్పీకర్ బాలయోగి హయాంలోనే:
కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ నిర్మాణాలకు 1999లో అప్పటి లోక్సభ స్పీకర్ జిఎంసి బాలయోగి బీజం వేశారు. అంతకుముందు బ్రిటిష్ వారి టైం లో కూడా ఈ ప్రతిపాదన చేసి నట్లు తెలిసింది.

**రైల్వే లైన్ పూర్తి అయితే ప్రయోజనం చేకూరేది ఇలా :**
కోనసీమ వాసులు అమలాపురం తదితర ప్రాంతాల నుంచి రైలు ప్రయాణం చేయాలంటే నేటి వరకు కూడా రాజమండ్రి కానీ, నర్సాపురం కానీ వెళ్లి ఎక్కాల్సి ఉంది. కొబ్బరి ఎగుమతులు, ఆక్వా ఎగుమతులు కూడా ఇబ్బందికరంగా మారాయి. కోటిపల్లి- నరసాపురం రైల్వేలైన్ పూర్తయితే ప్రజల ప్రయాణాలకు ఇబ్బందులు తప్పడమే కాకుండా, కొబ్బరి, మత్స్య సంబంధ వ్యాపారాల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని కోనసీమ ప్రాంత వాసులు ఆకాంక్షిస్తున్నారు.

## గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఆది కర్మయోగి అభియాన్ కీలకం

### ఐ టి డి ఏ ప్రాజెక్టు అధికారి కె. రాములు నాయక్.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఆది కర్మయోగి అభియాన్ కీలకం అవుతుందని కోట రామచంద్రపురం, సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి కె. రాములు నాయక్ అన్నారు. కె ఆర్ పురం ఐటీడీఏ సమావేశ మందిరంలో శుక్రవారం ఆది కర్మయోగి అభియాన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పివో రాములు నాయక్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల సర్వతో ముఖాభివృద్ధికి, గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి, జీవన నాణ్యతకు ఆది కర్మయోగి అభియాన్ ప్రాజెక్టు ఎంతో సహకరిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ఆది కర్మయోగి అభియాన్ పథకాలను సమయానికి పూర్తి చేసి గిరిజనులకు ప్రయోజనం కలిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రాజెక్ట్ అధికారి రిషబ్ చతుర్వేది, సీనియర్ కన్సల్టెంట్ స్వాతి బాత్రా మాట్లాడుతూ ఆది కర్మయోగి అభియాన్ అమలు, గ్రామస్థాయి సామాజిక భాగస్వామ్యం, సామర్థ్యాల వృద్ధి తదితర అంశాలపై సూచనలను అందించారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, జిల్లా మాస్టర్ ట్రైనీస్, బ్లాక్ మాస్టర్ ట్రైనీస్, విలేజ్ మాస్టర్ ట్రైన్ ఇస్ హాజరై ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. గ్రామీణ స్థాయిలో చేపడుతున్న పథకాల సమర్థవంతమైన అమలు, సమస్యల పరిష్కారం, భవిష్యత్ కార్యాచరణ పై సవివరంగా చర్చించారు.

## కువైట్ దేశం నుండి ముత్యాలపాలెం కు మహిళ ను రప్పించిన కే సి ఎం: నోడల్ అధికారి కే మాధవి

ప్రజా భూమి అమలాపురం ప్రతినిధి



కువైట్ దేశం నందు నకిలీ ఏజెంట్ చేతిలో మోసపో యి రెండు నెలల 20 రోజులు పాటు తీవ్ర పని ఒత్తిడికి లోనై అనారోగ్యం పాలై తీవ్ర ఇబ్బందులు పడుతూ అటు పనిచేయ లేక ఇటు ఇండి యాకు రావడానికి అవ కాశం లేక కువైట్ దేశంలో చిక్కు కున్న మామిడి కుదురు మండలం ముత్యాలపాలెం గ్రామానికి చెందిన కొండేపూడి శ్రీదేవి ను సురక్షితంగా తన స్వగృ హానికి చేర్చడం జరిగిందని కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ నోడల్ అధికారి కే మాధవి శుక్రవారం తెలియ జేశారు.కువైట్ దేశంలో ఒక నకిలీ ఏజెంట్ ద్వారా మోస పోయి ఇబ్బందులు పడు తోందని సరైన ఆహారం కూడా అక్కడ యజమాని నుండి లభించడం లేదని తన భర్త అయిన కొండే పూడి శ్రీనివాసరావు కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ ఆశ్రయించగా స్పందించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ రావిరాల మహేష్ కుమార్ కెసిఎం బృందాన్ని ఆమె స్వదేశానికి రావడా నికి తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించగా ఆదేశాలు అందుకున్నటు వంటి కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ బృందం వెంటనే ప్రవాస భారతీయ సహాయ క కేంద్రం మరియు విదేశీ రాయబార కార్యాలయాల కు మెయిల్ రూపంలో విషయాన్ని తెలియజేయగా వెంటనే స్పందించినటు వంటి రాయబార కార్యాల యం ఆమెను హుటాహుటి న ఇండియాకు పంపించడా నికి ప్రయత్నాలు చేసి ఆమె ను వెంటనే ఇండియాకి పంపించడం జరిగిందని, స్వదేశానికి క్షేమంగా తిరిగి చేరుకుందని కే సి ఏం సమ న్వయకర్త గోళ్ళ రమేష్ తెలిపారు స్వదేశానికి వచ్చిన తన భార్యతో కలిసి కొండేపూడి శ్రీనివాసరావు జిల్లా రెవెన్యూ అధికారిని కే మాధవిని కలిసి కృతజ్ఞత లు తెలియజేశారు మేము సహాయం కోసం వచ్చిన వెంటనే స్పందించి మాకు సహాయం చేసినటు వంటి జిల్లా కలెక్టర్ వారికి కృతజ్ఞతలు తెలియజేశా రు. కువైట్ దేశంలో కొండే పూడి శ్రీదేవి ఏ విధంగా ఇబ్బందులు పడిందో అక్కడ ఆహారం దొరకక ఆమె ఎదుర్కొన్న అన్ని ఇబ్బందులు డిఆర్ఓ కే మాధవికి వివరించారు. డిఆర్ఓ కే మాధవి నోడల్ ఆఫీసర్ కోనసీమ సెంటర్ మైగ్రేషన్ మాట్లాడుతూ జిల్లాలో సరైన ఉపాధి అవకాశాలు లభించక ఎవరైనా విదేశాలకు వెళ్లి ఉద్యోగం చేసి కుటుంబాలను పోషించుకోదలచిన వారు ఖచ్చితంగా కేసీఎం సెంటర్ని సంప్రదిస్తే చట్ట బద్ధత కలిగిన ఏజెంట్ల ద్వారా వెళ్లేందుకు మార్గ నిర్దేశం చేస్తూ చట్టబద్ధ%శీ% మాత్రమే వెళ్ళడానికి ప్రయత్నం చేయాలని అందుకు అన్ని విధాల కేసీఎం కేంద్రం తగిన సహకారం అందిస్తుందని హితవు పలికారు. వెంటనే స్పందించి సహకరించిన కేసీఎం బృందాన్ని డిఆర్వో కే మాధవి జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల అభినందించారు.

## పాలకొల్లు పట్టణ, మండల ప్రాంతాలలో విద్యుత్ నిలుపుదల ప్రాంతాలు ఇవే

ప్రజాభూమి ప్రతినిది, పాలకొల్లు

విద్యుత్ వినియోగదారులు కు విజ్ఞప్తి, 33/11కే .వి పాలకొల్లు సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు నిమిత్తం పాలకొల్లు పట్టణంలోని మెయిన్ రోడ్డు,బ్యాంక్ స్ట్రీట్,పెద్ద పోస్ట్ ఆఫీస్ ఏరియా,బంగారు చెరువు గట్టు,కోడిగట్టు,శంభునిపేట,ఎడ్ల బజారు,వరదనం రోడ్డు,భార్గవి నగర్,పెనుమధం రోడ్డు,లక్ష్మీ నగర్,అడవి పాలెం,వరదనం,దిగమర్రు ఏరియాలలో ది 20.09.2025న అనగా శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలియచేస్తూ, ప్రజలు సహకరించాలని ఎలక్ట్రికల్ ఈ.ఈ కే . మధు కుమార్ తెలిపారు

## వాకర్స్ క్లబ్ వారిచే పాలకొల్లు మందులు నిత్యావసరాల సాయం



ప్రజాభూమి ప్రతినిది, పాలకొల్లు

తోటి వారి కష్టాలను చూసి చెమర్చే కళ్ళు,సాయం అందించే చేతులు సృష్టికి అలంకారాలులి అన్నారు పెద్దలు. వాకర్స్ క్లబ్, పాలకొల్లు అందిస్తున్న సేవలను వార్తాపత్రికలు మరియు సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న దూర ప్రాంతాల వారు క్లబ్ ను సంప్రదించడంతో వారికి అవసరమైన 30 వేల రూపాయల విలువైన మందులు, నిత్యావసరాలను క్లబ్ తరపున అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు సభ్యులతో కలిసి అందించారు.కోనసీమ జిల్లా రాజోలు కు చెందిన ఇంటర్మీడియట్ చదువుతూ ఫిట్స్ వ్యాధి తో బాధపడుతున్న హాసిని అనే విద్యార్థినికి మందులతో పాటు తల్లితండ్రుల ఆసరా లేకపోవడంతో నిత్యావసరాలను, రావులపాలెం నకు చెందిన 7 వ తరగతి విద్యార్థి హేమంత్ టైప్-1 మధుమేహ వ్యాధితో బాధపడుతుండడంతో అతనికి ఇన్సులిన్ ఇంజెక్షన్లు, పాలకొల్లు పెదపేట కు చెందిన నేతల ఎస్తేరు రాణి దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతుండడంతో ఆమెకు మందులు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, ఉపాధ్యక్షులు మానెం బసవరాజు, సలాది రామచంద్రరావు, జవ్వాజి కల్యాణ్, జంపన నాగేంద్ర ప్రసాద్, మాఘం శ్రీధర్, ఆదుర్తి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ విధానాన్ని రద్దు చేయాలంటూ ధర్నా



ప్రజాభూమి, జీలుగుమిల్లి

వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో చలో ఏలూరు మెడికల్ కాలేజీ కార్యక్రమం పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు ఆధ్వర్యంలో వేలాదిమంది జిల్లా కార్యాలయానికి తరలి వేళ్లి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.నియోజకవర్గంలో నుండి భారీగా విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చంద్రబాబు కు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు ఏలూరు మెడికల్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ (పి.పి.పి) విధానాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేస్తున్న పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజుకు నియోజవర్గంలోని అన్ని విభాగాలు నుండి మద్దతు తెలిపారు. ఇదే విధానాన్ని ప్రతి ఒక్క కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బాలరాజు కోరారు.

## వరి వ్యవసాయంలో రసాయనికి మందులు వాడవద్దు

### వ్యవసాయ అధికారి డి ముత్యాలరావు

ప్రజాభూమి, కామవరపుకోట

వరి సాగు చేసే రైతులు రసాయనికి ఎరువులు వాడకుండగా ఉండాలని వ్యవసాయ శాఖ అధికారి డి ముత్యాలరావు అన్నారు. రావికంపాడు గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో ప్రస్తుతం రైతులు వరి సాగు వ్యవసాయంలో అధికముగా పురుగుమందులు వినియోగించడం జరుగుతుందని తద్వారా ఖర్చు పెరుగుతుందని తెలిపారు. వ్యవసాయంలో ఖర్చును తగ్గించుకోవడం వలన నికర ఆదాయం పెరుగుతుందని,, రైతులు ముఖ్యంగా పురుగుమందులు ఎరువులు వినియోగంలో మోతాదు మేరకు, అవసరం మేరకు మాత్రమే వినియోగించుకోవాలని తద్వారా ఖర్చును తగ్గించుకోవాలని తెలిపారు. వరి వ్యవసాయంలో మిత్ర పురుగులను సంరక్షించుకోవడం ద్వారా పురుగుమందుల ఖర్చును తగ్గించుకోవచ్చని ప్రయోగాత్మకంగా రైతులకు చూపించడం జరిగింది. శత్రు మిత్ర పురుగులు పొలాల్లో ఏ మేరకు ఉన్నాయో తెలుసుకొని పురుగుమందులు వినియోగం చేపట్టాలని తద్వారా వాతావరణ కాలుష్యాన్ని కూడా తగ్గించవచ్చని తెలిపారు. ముఖ్యంగా రైతులు ఆరోగ్యవంతమైన పంటను పండించడం, మిత్ర పురుగులను సంరక్షించుకోవడం, పొలం పరిశీలన చేయడం ద్వారా మంచి నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ గ్రామ సహాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

కాకినాడ, కోనసీమ 5

శనివారం , 20 సెప్టెంబర్, 2025

## ఏలూరు నుంచి భద్రవరం వరకు రహదారి నిర్మాణం

### జిల్లా పరిషత్ నిధులు నుంచి రూ.5 లక్షల కేటాయించిన ఎంపీపీ గొల్లపల్లి రహదారి శంకుస్థాపన చేసిన జ్యోతుల పెదబాబు



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ఆదేశాలు మేరకు ఏలేశ్వరం మండలం భద్రవరం గ్రామం నుండి ప్రత్తిపాడు ఏలూరు గ్రామం వరకు అడ్డు రోడ్డు నిర్మాణమునకు ఏలేశ్వరం మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) నిధుల నుండి ఐదు లక్షల రూపాయలు శాంక్షన్ చేశారని ఏలేశ్వరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు తెలిపారు.ఈరోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న జ్యోతుల పెదబాబు భద్రవరం ఎంపీటీసీ కొప్పుల బాబ్జి. భద్రవరం తెలుగుదేశం పార్టీ నాయకులు జీగటాపు సూరిబాబు మరియు భద్రవరం తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామస్తులు ఏలూరు తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామస్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు

## తమ డిమాండ్లు అమలు చేయాలంటూ వీఆర్ఏల నిరసన దీక్ష

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




కాకినాడ జిల్లా పెద్దాపురం డివిజన్ ఏలేశ్వరం మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద రాష్ట్ర విఆర్ఏల సంఘం పిలుపుమేరకు స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద వీఆర్ఏల డిమాండ్ల కొరకు ధర్నా నిర్వహించడం జరుగుతుంది.ఈనెల 18,19 తేదీలలో స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ వద్ద మరియు 20వ తేదీన పెద్దాపురం ఆర్డీవో ఆఫీస్ వద్ద,22వ తారీఖున జిల్లా కలెక్టర్ వారి ఆఫీస్ వద్ద ధర్నాలు చేయుటకు రాష్ట్ర సంఘం పిలుపునివ్వడంతో మండల స్థాయిలో ఉన్న వీఆర్ఏలందరూ స్థానిక తాసిల్దార్ ఆఫీస్ వద్ద ధర్నాలు చేయడం జరుగుతుంది.తమ డిమాండ్లు పే స్కేల్ అమలు చేసి జీతం పెంపు చేయాలని,అర్హులైన వీఆర్ఏలకు అటెండర్ మరియు వాచ్మెన్ డ్రైవర్లుగా పదోన్నతులు కల్పించాలని,నామినీ వీఆర్ఏలకు విఆర్వోలుగా ప్రమోషన్లు కల్పించాలని అలాగే వీఆర్ఏల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ నిరసన మరియు ధర్నాలు చేస్తున్నామని వీఆర్ఏలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో షేక్ దాదాసాహెబ్,కొత్తపల్లి సత్తిబాబు,పొట్లాడ రమేష్, జాజిమొగ్గల సత్యనారాయణ,మండలంలో గల వీఆర్ఏలు పాల్గొన్నారు.

## ఆకుల అప్పారావు దాసు గురు భవాని అధ్వానంలో అమ్మవారి ఊరేగింపు



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం లో దసరా ఉత్సవాలలో భాగంగా ఆకుల అప్పారావు దాసు గురు భవాని ఆధ్వర్యంలో పండూరి నరసింహ మూర్తి తయారు చేసిన రథంలో అమ్మవారి ఊరేగింపు ఘనంగా శుక్రవారం జరిగింది.గ్రామంలోని వీధులన్నీ భక్తి గీతాలతో, మంగళ వాయిద్యాలతో మార్మోగాయి. భవానీలు, అనేకమంది భక్తులు ఈ ఆధ్యాత్మిక వేడుకలో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా సిరి ఫుడ్స్ కృష్ణ మాట్లాడుతూ "మన సనాతన ధర్మం, హిందూ సంప్రదాయం ఎప్పటికీ నిలిచి ఉండాలంటే ప్రతి ఒక్కరూ దానిని కాపాడాలి. ఆధ్యాత్మికత మనిషి జీవితానికి వెలుగునిస్తుంది. దానిని గౌరవిస్తూ ఆచరించడం ద్వారా సమాజంలో శాంతి, సామరస్యాలు నెలకొంటాయి అని పేర్కొన్నారు. రథయాత్రలో పాల్గొన్న భక్తులు అమ్మవారి నామస్మరణతో ఊరంతా మార్మోగించగా, ఆధ్యాత్మికతతో నిండిన వాతావరణం అలరారింది.

## పేద విద్యార్థిని చదువుకు రమణారావు ఆర్థిక సాయం

ప్రజా భూమి అమలాపురం. ప్రతినిధి

పేద విద్యార్థిని చదువు కొనసాగించేందుకు అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు శుక్రవారం ఆర్థిక సాయం అందజేసి ప్రోత్సాహాన్ని అందించారు. ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి ఊర పేటకు చెందిన ఆర్థిక స్తోమత లేని పేద విద్యార్థిని గంటి జానకి గోడి గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ బైపిసి గ్రూపు చదివి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది.జానకి బి ఎస్ సి ఫిషరీస్ కోర్సు చదివేందుకు ఆసక్తి కనపరిచింది. ఫిషరీస్ కోర్సు ప్రైవేటు కాలేజీలో చదవాలంటే రూ.1 లక్ష 60 వేలు ఫీజు చెల్లించాలి.తండ్రి అనారోగ్యంతో మృతిచెంది ఆర్థిక స్తోమత లేని జానకి కి తనకు ఇష్టమైన బి ఎస్ సి ఫిషరీస్ కోర్సును చదివించేందుకు రమణారావు ముందుకు వచ్చారు. నాలుగు సంవత్సరాలు బి ఎస్ సి ఫిషరీస్ కోర్సు చదివేందుకు జానకికి ఇప్పటికే రెండు సంవత్సరాల కోర్సు చదివేందుకు రమణారావు ఆర్థిక సాయం అందించారు.మూడో సంవత్సరం ఫీజుగా రూ.30 వేలు ఆర్థిక సాయం చేశారు. అమలాపురం లోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో జానకికి రూ.30 వేలు చెక్కును గుడ్ ఫౌండేషన్ సభ్యులు పందిరి సుబ్బరాజు, గంటా లక్ష్మీ ప్రసాద్, నేరేడుమిల్లి శ్రీను, మణికంఠ,విప్పర్తి రమేష్,దాసు తదితరులు అందజేశారు. చదువుకునేందుకు ప్రోత్సాహాన్ని ఇచ్చి ఆర్థిక సాయం అందజేసిన రమణారావుకు ఈ సందర్భంగా జానకి ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.




## అంజి ఆకొండికి మేఘాలయ గవర్నర్ చేతులు మీదుగా పురస్కారం

కాట్రేనికోన ప్రజా భూమి





భారతదేశపు ఈశాన్యప్రాంతంలో అందమైన ప్రదేశాలతో కూడిన రాష్ట్రము మేఘాలయ. మేఘాలయ రాజ్ భవన్ లో జరిగిన 'ప్రజాడైరీ' మాసపత్రిక 25 వార్షికోత్సవ వేడుకల్లో వివిధ రంగాలలో పేరుపొందిన ప్రముఖులకు గవర్నర్ సి హెచ్ విజయ్ శంకర్ చేతుల మీదుగా కళా పురస్కారం అందజేయడం జరిగింది..దీనిలో భాగంగా గత పది సంవత్సరాలుగా చిత్రకళా రంగాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం కాట్రేనికోన మావుల్లమ్మ గుడి వీధి కి చెందిన అంజి అకొండి చేస్తున్న చిత్రాకళా సేవలకు గుర్తింపుగా గవర్నర్ చేతులు మీదుగా కళా పురస్కార్ అందుకున్నారు.. ఈ పురస్కారాలు అందుకున్న వారిలో చిత్రపరిశ్రమ నుండి ప్రముఖ సినీనటులు నటకిరీటి రాజేంద్ర ప్రసాద్ , చిత్రకళా రంగం నుండి కళాసాగర్ ఎల్లపు కూడా ఉన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా డైరీ వ్యవస్థాపకులు సురేష్ పాల్గొన్నారు .

## పిడిప విధానంలో లోపాలను సరి చేయాలంటూప్రత్తిపాడులో దస్తావేజు లేఖర్లు పెన్ డౌన్

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు




పిడిఇ విధానంలో లోపాలను సరిచేసి,రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఓటీపీ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలని దస్తావేజు లేఖర్ల సంఘం అధ్యక్షుడు పంచదార్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.దస్తావేజు లేఖర్లు పెన్ డౌన్ చేసి ప్రత్తిపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమాలకు ఆస్కారం లేని పాత విధానంలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగించాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రైమ్ 2.0 సాఫ్ట్‌వేర్ విధానం వల్ల ప్రజలకు,లేఖర్లకు అసౌకర్యం,పలు సమస్యలు వస్తున్నాయన్నారు.ఈ విధానంలో ఓటీపీలను బహిర్గతం చేసేందుకు ప్రజలు సంకోచిస్తున్నారన్నారు.ఆటోముటేషన్ సిస్టంను స్వాగతిస్తున్నామని అయితే డిపాంట్ట్‌మెంట్‌లో సమన్వయలోపం వల్ల పలు సమస్యలు వస్తున్నాయన్నారు.లోపాలను సరిదిద్దాలని లేఖర్లు డిమాండ్ చేస్తూ రెండు రోజుల పాటు పెన్‌డౌన్ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖర్లు అత్తి ఉమామహేశ్వరరావు,ఇర్లంకిరాంబాబు,చిలకమర్తి వెంకటరమణ,చిలకమర్తి భాస్కరరావు,మదినే వెంకన్నదొర,సింగిలిదేవి బాబ్జి, రాయవరపు హనుమంతరావు,దొంగర రాంబాబు,టి.మణికంఠ, కొట్టేటి లక్ష్మణ్,శిడగం వెంకటరమణ, ఎ.దొర,గళ్లా మధు,ఆచంట రాంబాబు,వీరన్న,ప్రకాష్,గిరి,రమేష్,నాగేశ్వరావు,వీరబాబు,శ్రీను,శివ,సుందరి,లక్ష్మీ,రమేష్ శివాజీ,మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## చలో మెడికల్ కాలేజీ కార్యక్రమంలో ముద్రగడ గిరితో కలిసి పాల్గొన్న వైసీపీ నేతలు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



జగనన్న ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన కొత్త మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన మరియు విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో శుక్రవారం వైసీపీ అధిష్టానం పిలుపు మేరకు అమలాపురం నియోజకవర్గం,కామనగరువు లో నిర్మాణంలో ఉన్న కాలేజీ వద్దకు ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వెళ్ళి ఆ కాలేజీ ఎంతవరకు నిర్మాణం జరిగిందో చూడండి అని కూటమి ప్రభుత్వానికి వివరించారు.ఈ కార్యక్రమం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి కాకినాడ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో జరిగింది.కాకినాడ మాజీ ఎంపీ వంగా గీత,పెద్దాపురం జగ్గంపేట ఇంచార్జులు దవులూరి దొరబాబు,తోట నరసింహం,వైసీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట రాంజీ,వైసీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి బదిరెడ్డి సతీష్ గోవింద్ బాబు, అడపా సోమేశ్ తదితరులతో పాటు ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నాయకులు గౌతు స్వామి,రామిశెట్టి నాని, సకురు గుర్రాజు,బంక్ శ్రీను,సుంకర రాంబాబు, బెహరా రాజ రాజేశ్వరి దొరబాబు,బుద్ద గణేష్,దత్తి రాజా,లోగిసు శేఖర్,బంటుపల్లి శ్రవణ్,గౌనగాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటి కరణపై జిల్లా వైసీపీ అధ్యక్షులు జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

ప్రజా భూమి అమలాపురం ప్రతినిధి



ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలనే ఉద్దేశంతో ప్రణాళికలు సిద్ధం చేయడం పట్ల నిరసనగా అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం కామనగరువు గ్రామంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీ వద్ద శుక్రవారం వైయస్సార్ సిపి జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి యువత, విద్యార్థులు భారీగా తరలి వచ్చారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి పేద ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీను తీసుకుని వస్తే, ఈ కూటమి ప్రభుత్వం కుట్రతో మెడికల్ కాలేజీలను ప్రైవేటీ కరణకు సిద్ధమవటం చాలా దారుణమని పేర్కొన్నారు.ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో ప్రైవేట్ పరం చేయడం చాలా దారుణమని, దీని వల్ల సామాన్యులకు వైద్యం, పేద, మధ్య తరగతి విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతాయని నేతలు పేర్కొన్నారు. జగనన్న ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలన్న ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా, అమలాపురం నియోజకవర్గం కామనగరువులో నిర్మాణంలో ఉన్న కాలేజీ వద్దకు శాంతియుతంగా వెళ్లి వాస్తవాలను ప్రజలకు వివరించారు. ఈ కూటమి ప్రభుత్వం తక్షణం వారి నిర్ణయాన్ని మార్చుకోని యెడల, భవిష్యత్తులో పెద్ద ఎత్తున నిరసనలు తెలియజేస్తామని అమలాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మాజీ మంత్రులు పాల్గొని మాట్లాడారుఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ , చింతా అనురాద ,వంగా గీత, తోట నరసింహం, దాడిశెట్టి రాజా,విప్పర్తి వేణుగోపాల్, నియోజ కవర్గాల కో-ఆర్డినేటర్లు పినిపే శ్రీకాంత్ , గొల్లపల్లి సూర్యారావు, పిల్లి సూర్య ప్రకాష్ , పొన్నాడ సతీష్, పితాని బాలకృష్ణ, పాముల రాజేశ్వరి దేవి, గన్నవరపు శ్రీనివాసరావు , చెల్లుబోయిన శ్రీనివాస రావు, గెద్దం సంపద రావు , పందిరి శ్రీహరి , సంసాని బుల్లి నాని, కోనసీమ జిల్లా వైఎస్ఆర్ సిపి సెక్రెటరీ పోగాకు శ్రీను చిట్టురి పెదబాబు,నాతి శ్రీనివాస్, కుడిపూడి భాగ్యలక్ష్మి బాబు, ఇళ్ల శేష గిరి రావు ,నక్క చంద్ర శేఖర్, రాజులపూడి భాస్కరరావు , తోరం గౌతం ,సలాదిసతీష్ , దొమ్మేటి రాము , రాజులపూడి మురళి , విత్తనాల చంద్ర శేఖర్, చింతా రామకృష్ణ , విత్తనాల మూర్తి ,చాట్ల రామారావు, ఉండ్రు వెంకటేష్, బాబ్జి, కొనుకు బాపూజీ, జాన గణేష్ , సరేళ్ళ రామకృష్ణ ,కేతా భాను తేజ, కముజు రమణ, చిత్రపు రామ కృష్ణ పాల్గొన్నారు.

## ఏలేశ్వరం ఎంపీడీవో గా పదవి బాధ్యతలు చేపట్టిన సిహెచ్ రవికుమార్ వర్మ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం ఎంపీడీవో గా సిహెచ్ రవికుమార్ వర్మ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఏలేశ్వరం ఇంచార్జ్ ఎంపీడీవో గా విధులు నిర్వహించిన ఏవి సూర్యనారాయణ పదోన్నతి పై పెద్దాపురం బదిలీపై వెళ్లారు. వర్మ అనకాపల్లి జిల్లా పాయకరావుపేట ఏ ఓ గా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పై ఏలేశ్వరం ఎంపీడీవో గా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, సిబ్బంది సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## 10 సంవత్సరాలలో 1000 కోట్ల కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించడం మా లక్ష్యం స్వామి పరిపూర్ణ నంద సరస్వస్వతి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ శ్రీపీఠం లో 3వ మహాశక్తీ 100 కోట్ల కుంకుమార్చన యాగం నిర్వహనకు అన్ని ఏర్పాట్లు పూర్తి.ఈ కార్యక్రమం 7 నుంచి 11 రోజుల్లో పూర్తియ్యే లా చర్యలు..ఉదయం 6 గంటలకే పూజలు ప్రారంభించి, మధ్యాహ్నం వరకూ సాగుతుంది. అలాగే సాయంత్రం అమ్మవారి దర్శనం ఉంటుంది.8 శక్తుల యొక్క అంటే అష్ట దిక్కులను కాపాడే శక్తులకు మంత్రాలు వినిపించెయాలా పూజలు నిర్వహణ.10 సంవత్సరాలలో 1000 కోట్లు కుంకుమర్చన కార్యక్రమం నిర్వహించడం మా లక్ష్యం..ఈ కార్యక్రమం పై మూడు రాష్టాల నుంచి అధ్యాయాణం చేస్తున్నారు..అమ్మవారి మహా సంకల్పం తోనే ఈ కార్యక్రమం సాధ్యం అవుతుంది.మహా శక్తీ యాగం లో పాల్గొనే 36 వేళ మంది భక్తులకు స్వచ్ఛమైన రాగి కాంకణాలు ఉచితముగా ఇవ్వడం జరిగింది.కేవలం మా అమ్మ కోరిక మేరకు నా సొంత ఖర్చు తో ఈ కంకణాలు ఇవ్వడం జరుగుతుంది. భక్తులకు ఇబ్బందులు లేకుండా సుమారు 4వేల మంది భక్తులతో సేవలు చేస్తున్నాం.ప్రతీ రోజు సాయంత్రం అంకురాలతో పూజలు. అలాగే సహస్ర చండి హెూమం, సహస్ర రుద్ర హెూమం, 6లక్షల బాగాళముఖి హెూమం, వారాహి హెూమం, ప్రత్యామగిరి హెూమం, వటక భైరవ హెూమం నిర్వహించడం జరుగుతుంది.అనుకున్న సంకల్పం విజయవంతం అయ్యేలా ప్రతీ ఒక్కరికీ కృషిచేయండి.

## చంద్రబాబుకు అసెంబ్లీలో ధన్యవాదాలు తెలియజేసిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.



ప్రజా భూమి ప్రతి నిధి.జగ్గం పేట

అ వ ం రా వ తి లో ని అసెంబ్లీలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నె హ్రూ మా ట్లా డు త ూ రాష్ట్రంలో వ్యవసాయానికి అతి కీలకమైన అంశం ఇరిగేషన్ ప్రాజెక్టులు అని రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టులకు 97 వేల కోట్లు అవసరమని ఆ నిధులు సమకూర్చి పూర్తి చేయగల సమర్థత, సత్తా ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని ఆయన నాయకత్వంలో పోలవరం ప్రాజెక్టు అన్ని ప్రాజెక్టులు పూర్తవుతాయని అదేవిధంగా జగ్గంపేట నియోజకవర్గంలో నాలుగు ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేయగలిగామని మా నియోజకవర్గంలో తాళ్లూరు లిఫ్ట్ పూర్తిగా పైప్ లైన్లు పాడవడంతో ఐదు సంవత్సరాలు వైసిపి ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఆ ప్రాజెక్టును పూర్తిగా పక్కన పెట్టారనిముఖ్యమంత్రి చంద్రబాబు కి, జగన్ రెడ్డికి వ్యత్యాసం ఇదేనని మళ్లీ కూటమి ప్రభుత్వ వచ్చిన తర్వాత తాళ్లూరు లిఫ్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు 52 కోట్ల కేటాయించి క్యాబినెట్ ఆమోదం చేయించి వర్క్ ఆర్డర్ కూడా ఇప్పించారని మల్లవరం ఎత్తిపోతల పథకానికి 140 కోట్ల రూపాయలు నిధులు మంజూరుకు క్యాబినెట్ ఆమోదం చేయించినందుకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు .

## ఫ్రైడే డ్రైడే సందర్భంగా జగ్గంపేట గ్రామపరిసరాలు పరిశుభ్రతపాటించారు.

ప్రజాభూమి.ప్రతినిధి జగ్గంపేట.

కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేటలోఈరోజు ఫ్రైడే డ్రై డే సందర్భంగా జగ్గంపేట మండలం జగ్గంపేట గ్రామంలో మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ప్రతి శుక్రవారం రోజు మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే ప్రతి రోజు మన చుట్టుపక్కల కూడా పరి శుభ్రంగా ఉంచుకోవాలని మన ఆరోగ్య%శీ% మన చేతిలో ఉంది అని ఇంక పలు శుభ్రత అంశాలు కోసం చర్చించటం జరిగింది. 19వ వార్డు సీతానగరంలో డ్రైనేజీ పూడికతీతను పరిశీలించారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు ,రాష్ట్రఆర్యవైస్య కార్పోరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు. మరియు పాండ్రంకి రాంబాబు, దేవరపల్లి మూర్తి మరియు జగ్గంపేట పంచాయతీ కార్యదర్శి శివ,ప్రముఖులు, సచివాలయ సిబ్బంది పాలుగున్నారు



## ఎస్సీ వర్గీకరణ అమలు అయ్యేంత వరకు నిరాశ చేస్తాం దండు వీరయ్య మాదిగ

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ఏపిఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్యమాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ అమలు పూర్తిస్థాయిలో అమలు అయ్యేంతవరకు రాష్ట్ర ప్రభుత్వంకి విజ్ఞప్తి చేస్తూ ప్రత్తిపాడు మండలం ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజవర్గం ఏపీ ఎమ్ ఆర్ పి ఎస్ ఇండగబిల్లి రవికుమార్ మాదిగ. కాకినాడ జిల్లా ఏపిఎంఆర్పిఎస్ ఇన్చార్జి పలివెల శివమణి మాదిగ. తుని నియోజకవర్గ ఇన్చార్జి కుందూరి ముసలయ్య తుని మండల అధ్యక్షులు చిందాడ నాగేశ్వరరావు మాదిగ మాదిగ మార్లపూడి రాజు మాదిగ గంటేటి లోవరాజు మాదిగ గంపల సురేష్ మాదిగ పలివేలు సాయి మాదిగ అడ్డాల ధనంకొండ మాదిగ అడ్డాలు బాబ్జి మాదిగ అడ్డాల తలుపులు మాదిగ ఈ కార్యక్రమంలోతదితరులు పాల్గొన్నారు



ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

శనివారం , 20 సెప్టెంబర్, 2025

## ప్రేమించాలంటూ ప్రభుత్వ మహిళా డాక్టర్ కు వేధింపులు యువకుడి అరెస్టు.. రిమాండ్ తరలింపు

ప్రజాభూమి, అనంతపురము




అనంతపురముందుకు నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పని చేస్తున్న ఓ మహిళా డాక్టర్ ను తనను ప్రేమించాలంటూ వెంటపడి వేధిస్తున్న గిద్దలూరి మోహన్ సాయి (27) అనే యువకుడిని పోలీసులు అరెస్ట్ రిమాండ్ కు తరలించారు. అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమర్జెన్సీ వార్డులో హౌస్ సర్జన్ గా పనిచేస్తున్న సదరు లేడీ డాక్టర్.. తనను ప్రేమించాలంటూ గుర్తు తెలియని ఓ వ్యక్తి వెంటపడుతున్నాడని ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ కే ఎల్. సుబ్రమణ్యం దృష్టికి తీసుకెళ్ళింది. ఈ సందర్భంగా సూపరింటిండెంట్ ఇచ్చిన పిర్యాదుపై కేసు రిజిస్టర్ చేసి, డాక్టర్ వెంట పడుతున్న వ్యక్తిని గుర్తించి శుక్రవారం ఉదయం అరెస్ట్ చేసినట్లు టూ టౌన్ పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు.. నిందితుడు అనంతపురం రూరల్ మండలం సిండికేట్ నగర్ కు చెందిన జీ.శివ లింగయ్య కుమారుడు గిద్దలూరి మోహన్ సాయిగా గుర్తించారు. ఇతను నగరంలోని ఎస్ ఎస్ బి ఎన్ కాలేజీలో బీకాం డిగ్రీ వరకు చదివి, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నాడు. ఇతను ఈనెల 13వ తేదీన దగ్గు ఉండడంతో చికిత్స నిమిత్తం అనంతపురం సరోజన ఆసుపత్రికి వెళ్లి సదరు డాక్టర్ తో చికిత్స చేయించుకున్న అనంతరం.. తనను ప్రేమించమని ఆమె వెంటపడటం ప్రారంభించాడు. ఎట్టకేలకు కటకటాల పాలయ్యాడు.

## ఈ క్రాప్ బుకింగ్ ను సూపర్ చెక్ చేసిన తహసిల్దార్



ప్రజాభూమి,లేపాక్షి

మండల పరిధిలోని చోళ సముద్రం, లేపాక్షి పొలాల్లోని మొక్కజొన్న ఈ క్రాప్ నమోదును మండల తహసిల్దార్ సౌజన్య లక్ష్మి సూపర్ చెక్ చేశారు. చోళ సముద్రం పొలంలో syno. నెంబర్ 178-5, 180-11, లేపాక్షి పొలంలో sy no 27-2 లో వేసిన మొక్కజొన్న పంటను సూపర్ చెక్ చేశారు. ఈ క్రాప్ బుకింగ్ చేశారా లేదా అని ఆరా తీశారు. ఈ క్రాప్ బుకింగ్ నమూనాలను ఆర్ఎస్కే సిబ్బందితో అడిగి తీసుకున్నారు. ప్రతి పంటను ఈ క్రాప్ బుకింగ్ చేయాలని సిబ్బందికి సూచించారు. రైతులు కూడా ఆర్ఎస్కే సిబ్బందితో సహకరించి తాము వేసిన ప్రతి పంటను ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలన్నారు. ఈ క్రాప్ బుకింగ్ తోనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు రైతులకు అమలు అవుతాయన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్కే సిబ్బందితోపాటు రైతులు పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

### -ప్లాస్టిక్ రహిత సమాజాన్ని స్థాపిద్దాం -స్వచ్ఛత హీ సేవా వారోత్సవాలు ప్రారంభం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఇంటితోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య పేర్కొన్నారు. శుక్రవారం హిందూపురం పట్టణంలో నేతాజీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛత హీ సేవా 2025 వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణంలో ఈ స్వచ్ఛత హీ సేవా 2025 వారోత్సవాలు అక్టోబర్ 2 వరకు జరుగుతాయని చెప్పారు. ప్రతి ఇంట్లోనూ, చుట్టుపక్కల ఉన్న చెత్తాచెదారాన్ని ఉంచకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉపయోగించకూడదని తెలిపారు. ప్లాస్టిక్ బ్యాగులు, ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ పేపర్లు లాంటివి వాడకం వల్ల ప్రజలందరూ అనారోగ్య పాలవుతున్నారని చెప్పారు. ప్రజలందరూ ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలని, మన హిందూపురాన్ని, స్వచ్ఛ హిందూపురంగా తీర్చిదిద్దాలని, ఇందుకు ప్రజలందరూ తమ వంతు సహకారం అందించాలన్నారు. తెలియజేశారు. అనంతరం స్వచ్ఛ హీ సేవా ప్రతిజ్ఞ అందరితోనూ చేయించి, పాఠశాల ఆవరణంలో ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తను పరిశుభ్రపరిచారు. అందరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగేంద్రమ్మ, టీడీపీ నాయకులు మురళీ, మోదా శివ, చైతన్య, పాఠశాల హెచ్.ఎమ్. రమణ, మూర్తి, హెల్త్ అసిస్టెంట్ కేశవ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దస్తావేజు లేఖరుల పేన్ డౌన్: అధ్యక్షులు జావీద్

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి

దస్తావేజు లేఖరుల సమస్యల పరిష్కారానికై ఐక్యమత్యంగా పెన్ డౌన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధ్యక్షులు జావిద్, ఉపాధ్యక్షులు భాస్కర్,కార్యదర్శి మహేంద్ర తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రిజిస్ట్రేషన్ శాఖలో నూతనంగా ప్రవేశపెట్టిన కొన్ని విధానాల వలన అనగా ఆధార్ ఓటిపి,స్థానిక సంస్థల డేటా బేస్ ఆధారంగా ఇంటి ఆస్తుల రిజిస్ట్రేషన్లు, రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన కార్డ్ ప్రైమ్ సాఫ్ట్వేర్ లోని సాంకేతిక లోపాల వలన దస్తావేజు తయారీ అనేది జటిలమౌతూ తీవ్ర జాప్యానికి గురి అవుతున్నదని తెలిపారు.అటు ప్రజలు ఇటు దస్తావేజు లేఖరులు చాలా విలువైన సమయాన్ని వృధా చేసుకోవలసిన పరిస్థితులు ఎదురవుతున్నదని తెలిపారు.సదరు విధానాలలో మార్పు అవసరమని ప్రభుత్వానికి నివేదిస్తూ ఈనెల 19,20 రెండు రోజులపాటు పెన్ డౌన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు.ఈ రెండు రోజులు రాష్ట్రవ్యాప్తంగా దస్తావేజులు రిజిస్ట్రేషన్లకు సంబంధించిన ఎలాంటి సేవలు అందించబడును అని తెలిపారు. కావున ప్రజలు కూడా సహకరించవలసినదిగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సహకార దర్శి నాగార్జున, కోశాధికారి మల్లికార్జున, లేఖరులు గోపి, బాలాజీ, కీర్తి, వాజిద్,సదాశివ, సుధాకర్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఇద్దరూ అంతర్రాష్ట్ర చైన్ స్నాచర్లు అరెస్టు

ప్రజాభూమి, పుట్లూరు.



ఇద్దరు అంతర్రాష్ట్ర చైన్ స్నాచర్లు మరియు నకిలీ నోట్ల తయారీ, చెలామణీ నిందితులను సిసిఎస్ పోలీసులతో కలసి అరెస్టు చేసిన పుట్లూరు పోలీసులు రూ. 35 లక్షల విలువ చేసే 304 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 35,500 వేల నగదు, నకిలీ 500 రూపాయల నోట్లు మరియు ప్రింటర్, 2 ద్విచక్ర వాహనాలు స్వాధీనం. . తాజాగా 12 కేసుల ఛేదింపు ఈ ఇద్దరి నిందితులలో ఒకరు పాత నేరస్తుడు... సదరు నిందితుడిపై ఆంధ్ర, కర్నాటక రాష్ట్రాలలో 06 కేసులు జల్సాలకు అలవాటుపడి వాటిని తీర్చుకునేందుకు దొంగలుగా మారిన వైనం శుక్రవారం అనంతపురం పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ పి. జగదీష్

**అరెస్టు చేసిన అంతర్రాష్ట్ర నిందితుల వివరాలు**

ఎం. జశ్వంత్, కంబదూరు భోగంరాజు ఈ ఇద్దరు నిందితులు మంచి స్నేహితులు. చైన్ స్నాచింగులు మరియు నకిలీ నోట్ల తయారీ, చలామణి కి పాల్పడాలని వ్యూహరచన చేసుకున్నారు. ఈ ఇద్దరు ముఠాగా ఏర్పడి శివారు ప్రాంతాలు, జన సంచారం లేని ప్రదేశాలలో మహిళలను టార్గెట్ చేసి చైన్ స్నాచింగులకు పాల్పడుతూ వచ్చారు. ఇలా దొంగలించిన బంగారు ను విక్రయించి వచ్చిన సొమ్మును జల్సాలకు వాడుకోవాలని దగ్గర పెట్టుకున్నారు. ఇద్దరిపై 12 కేసులు ఈ ఇద్దరు ముఠాగా ఏర్పడి గత రెండేళ్లలో 12 చైన్ స్నాచింగులకు పాల్పడ్డారు.

**దొంగనోట్ల తయారీ,చెలామణి :**

ఆయాచితంగా డబ్బు సంపాదించాలనే దురాశతో దొంగనోట్ల తయారీ చేసి చెలామణి చేసేందుకు పన్నాగం పన్నారు. కలర్ ప్రింటర్ ద్వారా నకిలీ నోట్లు తయారు చేయడం మొదలెట్టారు. లాంగ్ నోట్ బుక్ లలోని వైట్ పేపర్లు తీసుకుని వాటిల్లో ఒరిజినల్ కరెన్సీ నోట్లను జిరాక్స్ చేసి చెలామణి చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. దొంగనోట్ల తయారీ, చెలామణి గుట్టు ఆదిలోని రట్టయ్యింది.ఈ ముఠాలో జశ్వంత్ కీలక నిందితుడు. ఇతనిపై ఇదివరకే 06 కేసులు ఉన్నాయి. జిల్లాలో చైన్ స్నాచర్లపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా వేశారు. పుట్లూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ అయిన పి.సత్యబాబు, అనంతపురము సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సి సి ఎస్) ఇన్స్పెక్టర్లు శేషగిరి, జయపాల్ రెడ్డి, వలి బాషు, ఎస్ ఐ రాజశేఖర్ రెడ్డి మరియు సిసిఎస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుళ్లు మల్లికార్జున, చంద్ర శేఖర్, తిరుమలేశు, శ్రీధర్ ఫణి, వెంగప్ప, మక్బుల్, కిరణ్, రఘునాథ రెడ్డి, వేణుగోపాల్, భాస్కర్, మధు మరియు పి సి ఎస్ రంజిత్ కుమార్, బాలకృష్ణ, జయరామ్, ఆసిఫ్, దాస్ మరియు పుట్లూరు పోలీసు స్టేషన్ సిబ్బంది ఏ ఎస్ ఐ, టీ.ఎస్.అనీష్ బాష, హెచ్ సి ఎస్, నూరుళ్ళ, అబ్దుల్ రహిమాన్ పి సి ఎస్ రమేశ్, నరేశ్ కుమార్, శివశంకర్, అల్తాఫ్ లు ప్రత్యేక బృందంగా ఏర్పడి రాబడిన సమాచారంతో వీరిని పుట్లూరు మండలం శెనగల గూడూరు గ్రామ సమీపంలో స్పీడ్ బ్రేకర్ వద్ద ఈరోజు పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపీఎస్ ఈ పోలీసు బృందాలకు రివార్డ్ లు ఇచ్చి అభినందించారు.

## దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### -సిఐటియూ నాయకుల నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



బుక్కపట్నం వెలుగు కార్యాలయంలో సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్ పై దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులను నమోదు చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. దాడికి నిరసనగా శుక్రవారం హిందూపురం సిఐటియూ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియూ పట్టణ కన్వీనర్ వీఆర్ రాము మాట్లాడుతూ, సత్య సాయి జిల్లా బుక్కపట్నం శ్రీ సంతోషి డ్వాక్రా మహిళలకు సంబంధించి రూ.8 లక్షల అవినీతి జరిగిందని, నెలకు ఒకసారి వేర్వేరు సభ్యురాలు బ్యాంకు లోకి వెళ్లి సంఘానికి సంబంధించి డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు . అయితే అలా కాకుండా ఒక డ్వాక్రా సంఘానికి సంబంధించి ఒక మహిళ లీడర్ గా ఉండి సంఘానికి సంబంధించిన పొదుపు డబ్బులు ప్రతినెలా ఆమె మాత్రమే బ్యాంకుకు వెళ్లి గ్రూప్ ఖాతాలో జమ చేయకుండా సంవత్సరం పాటు తన సొంత ఖాతాలోకి జమ చేసుకున్నట్లు ఆరోపించారు. దీని వల్ల మిగిలిన సభ్యులు మహిళా గ్రూపుల సభ్యులకు మోసపోయారన్నారు. ఈ విషయాన్ని కొంతమంది మహిళలు సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లగా దీనిపై ఆయన స్పందిస్తూ వెలుగు కార్యాలయానికి వెళ్లివిషయం తెలుసుకోవడానికి ప్రయత్నించారన్నారు. ఈ డబ్బులు వాటాదారులుగా ఉన్న బుక్ కీపర్ నాగరాజు, సిసి రవీంద్ర దౌర్జన్యంతో దాడి చేయడమే కాక ఒక దశలో హత్యాయత్నానికి పాల్పడినట్లు విమర్శించారు. ఈ సంఘటనను సిఐటియూ తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. దాడికి పాల్పడిన సిసి రవీంద్ర, బుక్ కీపర్ నాగరాజుల పై హత్యాయత్నం కేసు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, విధుల నుంచి తప్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం సిఐటియు కో కన్వీనర్ రామకృష్ణ, ఆటో యూనియన్ అధ్యక్షులు బాబు రెడ్డి, కొట్నూరు సంజీవరాయుడు, నాయకులు సూరి, గురు ప్రసాద్, కొట్నూర్ బాబా, హరీష్, ఆది, సంజీవ, గోపాల్, కుమార్, మూర్తి, వలీ, జబీ, మునీర్, హనుమంతు, మణే సముద్రం హరి, గంగాధర, రామాంజి, గోపాల్, సుబ్రహ్మణ్యం, లక్ష్మణ్, మూర్తి, అంజి, నౌషాద్, గోవిందప్ప, కొట్నూరు శీను తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి - డిఎంహెచ్ఓ

ప్రజాభూమి, ముదిగుబ్బ

ప్రస్తుత వర్షాలతో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని ప్రజల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఫైరోజాబేగం పేర్కొన్నారు. శుక్రవారం ఆమె ముదిగుబ్బలోని గేటికొట్టాల ప్రాంతంలో పర్యటించారు. గేటుకొట్టాల కు చెందిన 8వ తరగతి చదువుతున్న విద్యార్థి షేక్ మహమ్మద్ షాహిద్ నెల రోజులుగా జ్వరంతో బాధపడుతూ మృతి చెందిన సంఘటన తెలుసుకొని స్థానిక వైద్యాధికారి డా.శ్వేత తో కలసి బాధిత ఇంటికి వెళ్లి తల్లిదండ్రులను పరామర్శించారు. మృతికి గల కారణాలను, ఎక్కడెక్కడ ఏవిధంగా చికిత్సలు తీసుకున్న విధానం గూర్చి అడిగి తెలుసుకుని వారి వద్ద ఉన్న రిపోర్టులను పరిశీలించారు. అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో తొమ్మిది రోజులు బాలుడుకు వైద్యం అందించామని రోజురోజుకు బాలుడు క్షీణిస్తున్న అక్కడి వైద్యులు సిబ్బంది నిర్లక్ష్యానికి తమ బాలుడిని కోల్పోవాల్సి వస్తుందని ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి చికిత్స తీసుకున్నామన్నారు. అయినా బాలుడు తమకు దక్కలేదని మదనపడ్డారు. అనంతరం ఆ ప్రాంతంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని పరిశీలిస్తూ వైద్య సిబ్బందికి పలు సూచనలు సలహాలు సూచించారు.

మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ తోనే బాలుడు మృతి - డిఎంహెచ్ఓ

ముదిగుబ్బలో అనారోగ్యంతో మృతి చెందిన విద్యార్థి మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ తోనే మృతి చెందినట్లు డా.ఫైరోజా బేగం చెప్పారు. శుక్రవారం ముదిగుబ్బ పిహెచ్సి సిబ్బందితో సమావేశమై ప్రస్తుత సీజన్లో వ్యాధులు ప్రబలకుండా చేపట్టాల్సిన విషయాల గురించి సిబ్బందికి వివరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. గేటు కొట్టాలలో మృతి చెందిన బాలుడు గత నెల రోజులుగా జ్వరంతో బాధపడుతూ, ఆహారం సైతం సరిగా తీసుకోనట్లు తెలిసిందన్నారు. వారి వద్దన ఉన్న రిపోర్టుల్లో ఎక్కడ డెంగ్యూ అని నిర్ధారించలేదన్నారు. గ్రామంలో వ్యాధులు పట్ల తీసుకుంటున్న చర్యలు గూర్చి వైద్యాధికారి డా.శ్వేత తో అడిగి తెలుసుకున్నారు. ముదిగుబ్బ 2 సచివాలయ పరిధిలో ఈరోజు 177 గృహాలలో జ్వర పీడితుల సర్వే, లార్వా సర్వే చేసినట్లు తెలిపారు. గ్రామంలో అపరిశుభ్రత గల ప్రాంతాల్లో అబేట్ పిచికారి చేయడం జరుగుతుందని, పలు గృహాలలో పెరాతిన్ స్ప్రేయింగ్ చేస్తున్నట్లు చెప్పారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని శుభ్రత గూర్చి ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యాధికారికి ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు వెళ్లి పలు తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల హాజరు శాతము ఎవరెవరికి ఎంతకాలంగా ఏ ఏ జబ్బులు ఉన్నట్లు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు ఇటీవల కాలంలో జ్వరాలు ఎక్కువగా వస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి ఓబులు, సిహెచ్ఓ వన్నప్ప, మలేరియా సబ్ యూనిట్ అధికారి దేవలనాయక్, మలేరియా సూపర్వైజర్ శశిధర్, ఎం ఎల్హెచ్ఐఎస్, పిహెచ్సి సూపర్వైజర్లు, సనావుల్లా, సచివాలయ ఏఎన్ఎంలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు ఉన్నారు.





## చలో మెడికల్ కాలేజ్ కార్యక్రమానికి తరలి వెళ్ళిన లేపాక్షి వైకాపా నేతలు

ప్రజాభూమి, లేపాక్షి



రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు శుక్రవారం చలో మెడికల్ కాలేజ్ నిరసన కార్యక్రమానికి వైకాపా కన్వీనర్ సయ్యద్ నిసార్ అహ్మద్ ఆధ్వర్యంలో వైకాపా నాయకులు,కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కన్వీనర్ నిసార్ అహ్మద్ తో పాటు సీనియర్ వైకాపా నేత, మండల ఉపాధ్యక్షులు ఆంజన రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణ దశలో ఉన్న 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసేందుకు ప్రయత్నం చేస్తోందన్నారు . రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కళాశాలలను మంజూరు చేయడం జరిగింది అన్నారు. నిర్మాణ దశలో ఉన్న మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయడం వల్ల ప్రజలకు నష్టం వాటిల్లుతుందన్నారు. వెంటనే మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బోర్ల ఆంజన రెడ్డి , కిరణ్ రెడ్డి, శ్యాం ప్రసాద్ రెడ్డి, తదితరులు భారీ ఎత్తున ద్విచక్ర వాహనాలు, కార్లలో పెనుకొండ తరలి వెళ్లారు.

## జక్కంపూడి రాజాను సన్మానించిన వైకాపా నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలో చలో మెడికల్ కాలేజ్ నిరసనలో పాల్గొనేందుకు విచ్చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజాను హిందూపురం వైకాపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. లిహిందూపురం వైఎస్ఆర్ సిపి నేత గుడ్డంపల్లి వేణురెడ్డి ఆధ్వర్యంలో జక్కంపూడి రాజాను కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు మనోజ్ జూలియట్, నియోజకవర్గ విద్యార్థి విభాగం నాయకులు కదిరిష్, రాష్ట్ర బూత్ కమిటీ సంయుక్త కార్యదర్శి కొల్లకుంట వరుణ్ రెడ్డి, జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు లోకేష్ వాల్మీకి తదితరులు పాల్గొన్నారు

## రహదారుల పనులు త్వరగా పూర్తి చేయాలి

### - సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి




జిల్లాలో రహదారుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, ఆ పనులు పూర్తి అయ్యాక బిల్లులు నెలలోపు ఖచ్చితంగా ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఆర్.అండ్.బి., పంచాయతీ రాజ్, ఆర్.డబ్ల్యు.ఎస్, ఎంఎస్ఐడిసి, సమగ్ర శిక్ష, హౌసింగ్, ఇతర ఇంజనీరింగ్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల పరిధిలో చేపడుతున్న వివిధ రకాల పనుల్లో ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు. పనులు పూర్తి అయ్యాక నెల దాటి ఒక్క బిల్ పెండింగ్ ఉండడానికి వీలు లేదన్నారు. కింద స్థాయిలో నెలదాటి అధికారుల దగ్గర ఉండరాదని, ఆన్ లైన్ లో బిల్ అప్లోడ్ చేయాలన్నారు. ఇందులో ఏదైనా తేడా కనిపిస్తే ఉపేక్షించేది లేదన్నారు. నెలకొకసారి ఇంజనీరింగ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. వచ్చే నెలకు సంబంధించి ఆర్.అండ్.బి పరిధిలో లక్ష్యం నిర్దేశించుకుని రహదారుల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు పనుల వారిగా వివరాలు, ఎంత విలువైన పని పూర్తి చేశారు, ఎంత బిల్లు అప్లోడ్ చేశారు అనేది తెలపాలన్నారు.అలాగే, ఆర్.అండ్.బి శాఖ పరిధిలో జాతీయ, రాష్ట్ర రహదారుల గురించి ఎస్ఈ వివరించారు. జాతీయ రహదారి ఎన్.హెచ్44, ఎన్.హెచ్42, ఎన్.హెచ్544డి, ఎన్.హెచ్544డిడి, ముఖ్యమైన రహదారుల గురించి తెలిపారు. ఆర్.అండ్.బి పరిధిలో మంజూరైన ఎండిఆర్ పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించి ఎన్ఆర్ఈజిఎస్ కింద సిసిరోడ్లు, బిటిరోడ్ల నిర్మాణాలను ప్రభుత్వం ప్రాధాన్యతగా చేపట్టడం జరుగుతోందని, ప్రత్యేక దృష్టి పెట్టి మంజూరైన పనులు పూర్తి చేయాలని ఎస్ఈని ఆదేశించారు. పీఎంశ్రీ, పబ్లిక్ హెల్త్ కింద అమృత్ 1, హౌసింగ్ శాఖ, టిడ్కో, జాతీయ రహదారులకు సంబంధించి పెండింగ్ ఉన్న భూసేకరణ పూర్తి చేయడం తదితరాలపై కలెక్టర్ సమీక్షించి సూచనలు చేశారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణ పై జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్




చెత్త సేకరణ పై ప్రజలతోపాటు పంచాయతీ కార్మికులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పరిశీలన కమిటీ సభ్యులు కావ్య, ఆశాలత లు సూచించారు. శుక్రవారం రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హిందూపురం రూరల్ మండల పరిధిలోని తూమకుంట పంచాయతీలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వులు మేరకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్ గురించి థర్డ్ పార్టీ టీమ్ వెరిఫికేషన్ పై అవగాహన కల్పించారు. ఆకస్మిక తనిఖీ చేపట్టి తడి, పొడి చెత్త సేకరణ పరిశీలించడంతోపాటు వర్మీ కంపోస్ట్ ఏర్పాటు చేయడం, ట్రై సైకిల్, ట్రాక్టర్ ద్వారా ఇంటి నుండి ప్రతి రోజు వంద శాతం చెత్త సేకరణ పరిశీలించారు. అదేవిధంగా వర్మీ కంపోస్ట్ షెడ్ పరిశీలించి వర్మీ కంపోస్ట్ అమ్మకాలు, వాటి చలానా వివరాలు, తడి, పొడి చెత్త నిర్వహణ, సేల్స్ రిజిస్టర్ తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి శివకుమార్, సర్పంచ్ రత్నమ్మ, చిన్నవీరప్ప, స్వచ్ఛభారత్ ఎం.సి.ఓ దాదాపీర్, ఎంపీటీసీ సభ్యులు షేక్ షమీమ్ ఉన్నీసా, పంచాయతీ కార్యదర్శి కెంచరాయప్ప, సచివాలయం సిబ్బంది, క్లాప్ మిత్రలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

శనివారం , 20 సెప్టెంబర్, 2025


## శ్రీ చక్ర సహిత అమ్మవారికి విశేష పూజలు

(ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని ముద్దనూరు రోడ్డు నూతన ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల శ్రీ చక్ర సహిత మహాలక్ష్మి ఆలయంలో శుక్రవారం పురస్క రించుకొని అమ్మవారికి విశేష పూజ కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పురస్కరించుకొని తెల్లవారు జామున నుండి అమ్మవారికి పంచామృతాభిషేకం, సహ స్రనామార్చన, లలిత సహస్రనామం, గాయత్రి మంత్రోచ్ఛరణం కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాల అనంతరం అమ్మవారు అలం కారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు తూగుట్ల రామచంద్రారెడ్డి, తూగుట్ల మధు సూదన్ రెడ్డి, లు మాట్లాడుతూ ఎంతో మహిమగల శ్రీ చక్ర సహిత మహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి ప్రతి శుక్రవారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తమ మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసా దాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లి, టమోటా పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధరను కల్పించాలి

### పీసీసీ డెలిగేట్ వేలూరు శ్రీనివాసుల రెడ్డి

(ప్రజాభూమి, పులివెందుల



రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన పంటలకు గిట్టు బాటు ధరలు లేక ముఖ్యంగా రాయల సీమ లో అనేక వోట్ల రైతులు ఇబ్బందులు పడుతున్నార ని పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాసులరెడ్డి అన్నా రు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ రైతులు సాగు చేసిన పంటలు ఉల్లి ,టమోటా, రైతులు తీవ్రంగా నష్ట పోయారు అన్నారు.రైతులు రాయలసీమ వ్యాప్తంగా టమోటా పంట సాగు చేశారన్నారు. కిలో టమోటా ధర ఒక్క రూపాయి మాత్రమే ఉండటం తో రైతులు నష్ట పోయారన్నా రు అన్నారు. దసరా పండగ సందర్భంగా ప్రతి ఏటా చీనీ ధరలు టన్నుకు ముప్పై వేల రూపాయలు ఉండేదని, కానీ ఈ సంవత్సరం టన్ను చీనీ కాయల ధర 15,000 వేల రూపాయలు ఉండడం వలన రైతులు పరిస్థితి దయనీయంగా ఉందన్నా రు .పాలకులు రైతులు పండించిన పంటలు పై దృష్టి పెట్టాలని కోరుతున్నామని ఆయన అన్నారు.ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలావతి కి ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారో అంతే ప్రాధాన్యత రైతులు పండించిన పంటలు కు గిట్టు బాటు ధరలు కల్పించడంలోకూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## ఆదివారం సూర్య గ్రహణం లేదు

### పంచాంగ విశ్లేషకులు రామ్ కుమార్ శర్మ

(ప్రజాభూమి, పులివెందుల



ఈ నెల 21 ఆదివారం అమావాస్య రోజు సూర్యగ్ర హణం లేదని ప్రముఖ పురోహితులు పంచాంగ విశ్లేషకులు రామ్ కుమార్ శర్మ పలు విషయాలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ సమయంలో భారతదేశంతో ఎక్కడ సూర్యగ్రహణం లేదని, భాద్రపద అమావాస్య మహాలయ అమావాస్య పెత్తర అమావాస్య వారి వారి ఆచారం ప్రకారం పెద్దలకు తర్పణాలు మొదలగు కార్యాలన్నీ యధా ప్రకారం ఆచరించవచ్చని, తెలిపారు. చరవాణిలో, యూట్యూబ్ లలో ఆధారాలు లేని శాస్త్ర సమ్మతం. కాని విషయాలను ఎవ్వరూ పరిగణలనికి తీసుకో రాదని ఆయన తెలిపారు. ఈ విషయమై ఎటువం టి సందేహాలు అవసరములేదని మహాలయ పేత్తర అమావాస్య ఆచరింప దగినదని 'పురోహితులు రామ్ కుమార్ శర్మ ప్రజలకు తెలిపారు.

## కల్తీ లేని ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### -పాంచజన్య శ్రీనివాసులు

(ప్రజాభూమి, హిందూపురం టౌన్

నేడు ప్రతి వస్తువు కల్తీ అవుతోందని, దీంతో అందరూ అనారోగ్య బారిన పడుతున్నారని, కల్తీ లేని ఆహారం వాడితే సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారని పాంచజన్య శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం పాఠశాలలో సూక్ష్మ (ఫ్రూట్స్) సంస్థ అధినేత వెంకటేష్ ఆధ్వర్యంలో 'సర్వ' వారు తయారు చేసిన మసాలా పొడర్లను పాఠశాలలోని విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏ వంట చేసినా అందులో మసాలా వాడకులు తప్పనిసరని, అయితే కల్తీ మసాలా పొడర్లను వాడితే ఎన్నో అనారోగ్య సమస్యలు ఎదురవుతాయన్నారు. కల్తీ లేకుండా నాణ్యతతో పాటు సాంప్రదాయ పద్ధతిలో తయారుచేసిన మసాలా వాడితే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. సర్వ సంస్థ వారు సాంప్రదాయ పద్ధతిలో రసాలు తయారుచేసి తక్కువ ధరకు అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి సంస్థలను అందరూ ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నందకుమార్, హెచ్ఎం గాయత్రి, ఏఓ భాస్కర్, సూపరింటెండెంట్ విజయేంద్ర, ఏహెచ్ఎంలు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.



## మంచి ప్రభుత్వం కాదిది - కుట్రల,కుతంత్రాల ప్రభుత్వం

### ఎన్నికలకు ముందు చెప్పింది ఒకటి చేసేది ఒకటి -వైకాపా పార్టీ ప్రజాసేవ కోసమే పుట్టిన పార్టీ

### కడప జిల్లా యువజన విద్యార్థి, సోషల్ మీడియా వాలంటీ విభాగం, అనుబంధ విభాగ నాయకులు

(ప్రజాభూమి, పులివెందుల



కూటమి ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం పులివెందుల మెడికల్ కళాశాల ప్రాంగణంలో కడప జిల్లా యువజన, విద్యార్థి ,సోషల్ మీడియా, వాలంటీర్ విభాగాలు, అనుబంధ నాయకులు కదం తొక్కారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజ్ బయట నుండి మెడికల్ కాలేజ్ ప్రాంగణం వరకు ర్యాలీగా వారు వచ్చి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యార్థి విభాగ కార్యదర్శి డిసి ఆదిత్య రెడ్డి,రాష్ట్ర యువజ న విభాగ కార్యదర్శి షేక్ ఉమేర్, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి వివేక్, జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు దేవిరెడ్డి ఆదిత్య , విద్యార్థి విభాగ జిల్లా అధ్యక్షుడు సాయి దత్త, నియోజకవర్గ విద్యార్థి విభాగ యువజన అధ్యక్షుడు రామ లక్ష్మణరెడ్డి, ఉపాధ్యక్షుడు రాఘవేంద్రారెడ్డి లు మాట్లాడుతూజగన్మోహన్ రెడ్డి హయాంలో 17 మెడికల్ కాలేజీలు కు 8500 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది అన్నారు. ఇప్పటికే ఐదు కాలేజీలు పూర్తయి ప్రారంభించారు కూడా జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్న ఒక్క ఇటుక కూడా పేర్చకుండా పబ్బం గడుపుతూ చేసేది ఏమీ లేక జగనన్న కట్టించిన మెడికల్ కాలేజీలు అన్ని ప్రైవేటీకరణ చేస్తూ వైద్య విద్యార్థులకు పేద ప్రజలకు ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పొడుస్తోంది అన్నారు. ఇది కూటమి ప్రభుత్వం కాదు కుట్రల ప్రభుత్వం అన్నారు. ఎన్నికలకు ముందు చెప్పింది ఒకటి అధికారంలోకి వచ్చాక చేసేది ఇంకొకటిని వారన్నారు. ప్రభుత్వం తీసుకున్న ప్రైవేటీకరణ నిర్ణయానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాష్ట్ర ప్రజలు, పేద వైద్య విద్యార్థులు ప్రతి ఒక్కరు ఈ కూటమి ప్రభుత్వాన్ని ఎండగట్టడం జరిగింద న్నారు. మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణ తీసుకున్న వారి పరిస్థితి అప్పుడు ఏమిటని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిచి మెడికల్ కాలేజీని ప్రైవేటీకరణను ఆపి ప్రభుత్వమే నడపాలన్నారు. లేదంటే వైకాపా పార్టీ ఆధ్వర్యంలో నిరంతర ధర్నాలు జరుగుతూనే ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ చైర్మన్ రసూల్, మాజీ డైరెక్టర్ నారాయణస్వామి, ఎరుకల సంఘ అధ్యక్షుడు చెన్నకేశవులు, మాజీ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, వివిధ అనుబంధ విభాగా ల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, జిల్లా నలుమూలల నుంచి విద్యార్థినీ , విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

## ఆలయాల్లో నాయీ బ్రహ్మణులను నియమించాలి

### - దేవదాయశాఖ సూపరింటెండెంట్ కి వినతిపత్రం

(ప్రజాభూమి,వేంపల్లె



స్థానిక శ్రీ లక్ష్మి వృషభాచలేశ్వర స్వామి దేవస్థానానికి అనుసంధానమైన ఆలయాల్లో నాయీ బ్రహ్మణులను నియమించేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. శుక్రవారం తిరుపతిలోని దేవాదాయశాఖ సూపరింటెండెంట్ మల్లికార్జునరెడ్డి కి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవస్థానానికి సంబంధించి దాదాపు రూ.100 కోట్లు ఆస్తులు ఉన్నాయని, ప్రతి ఏటా రూ. కోటి వరకు ఆదాయం వస్తుందన్నారు. అయితే సాంకేతిక కారణాల వల్ల వీరిని తొలగించినట్లు గత ప్రభుత్వం చెప్పిందన్నారు. ఆలయాల్లో వివిధ పూజా కార్యక్రమాలకు భజంత్రీలు తప్పనిసరిగా ఉండాలని, నాయీ బ్రహ్మణులను విధుల్లోకి తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. అలాగే దేవస్థానంలో అసంపూర్తిగా నిలిచిన పనులు పూర్తి చేయాలని సూపరింటెండెంట్ ని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు రామచంద్రా రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు రవి, రాజారెడ్డి, గణేష్ రెడ్డి, హరీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య సంరక్షణకు మొక్కలు అవసరం

### - ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్. నాగేంద్ర

(ప్రజాభూమి, వేంపల్లె



పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య సంరక్షణకు మొక్కలు ఎంతో అవసరమని స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర అన్నారు. శుక్రవారం స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్రలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన అధ్యాపకులు సుబ్రమణ్యం, శ్రీకాంత్ రెడ్డి లు మాట్లాడుతూ ఇంటి ఆవరణం, సమీప ప్రాంతాల్లో మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహద పడుతుందన్నారు. టెర్రస్ గార్డెన్ వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ అధికారి ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ కాలుష్యం, ఆరోగ్య సమస్యలు నివారించేందుకు ప్రకృతి వ్యవసాయ విధానాలను అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.సతీష్, అధ్యాపకులు మల్లేశ్వరమ్మ, నాగలక్ష్మీదేవి, తేజేంద్ర, వినోద్, ప్రసాద్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలి

### - పంచాయతీ ఈవో కు వినతిపత్రం అందజేత- జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

(ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణ పంచాయతీ పరిధిలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత, ఛలో విశాఖపురం సమన్వయ కర్త డా. దాసరి రవిశంకర్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రజా సమస్యల పై పంచాయతీ ఈవో నాగభూషణం రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఈవో కు శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ పట్టణంలో కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈగలు, దోమల వల్ల ప్రజలు అనారోగ్యానికి గురి కాకుండా చూడాలని చెప్పారు. అంతే కాకుండా వేంపల్లె టౌన్ నందు ఆవులు రాత్రి, పగలు ఎక్కువగా తిరగడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, దీని వల్ల ఆక్సిడెంట్లకు గురి కాకుండా చూడాలని తెలియజేశారు. ప్రజలకు పరిశుభ్రమైన మంచి నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పంచాయతీ కార్యాలయంలో పని చేసే పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి నెల సక్రమంగా జీతాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ఈవో నాగభూషణం రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాగ మల్లికార్జున, గంగులయ్య, చెన్నకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రీషి విద్యాలయం సృజనాత్మక విద్యకు నిలయం

### హెడ్మాస్టర్ కరణ్ స్వరూపాసింగ్

(ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి



రిషి విద్యాలయం సృజనాత్మక విద్యకు నిలయమని హెడ్మాస్టర్ కరణ్ స్వరూపాసింగ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాల విద్యార్థుల చేత సొంతంగా ఆర్టికల్స్,నమీక్షలు రాయడం నేర్పడం జరుగుతోందని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులకే ఆధర్శ బోధన చేసే కార్యక్రమాన్ని కూడా చేపట్టడం జరిగిందని తెలిపారు. నాలుగో తరగతి చదువుతున్న సహర్ష్,నందన్, రిషిత,కమల్,నికిత సవిత్రులు ప్రాజెక్ట్ పద్ధతిలో ప్రత్యక్ష పాఠ్య బోధన చేసినందుకుగాను వారికి డీన్.భాస్కర్ రెడ్డి సిఏఓ. రవీంద్ర ఆధ్వర్యంలో బహుమతులను ప్రదానం చేశారు. డీన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, పిల్లలలో సృజనాత్మక శక్తిని వెలికి తీసేలా వారిలోని ప్రతిభ పాటవను మెరుగుపడేలా ఈ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో.రంగారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్.కళ్యాణి, సైన్స్ ఉపాధ్యాయులు ఉమాదేవి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మానవ హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలి: డా. పసుపులేటి శంకర్

(ప్రజాభూమి ఒంటిమిట్ట:




విద్యార్థి దశ నుంచే మానవ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, జాతీయ సమైక్యతకు ఇది దోహదపడుతుందని ఒంటిమిట్ట శ్రీ పోతన సాహిత్య పీఠం అధ్యక్షుడు డా. పసుపులేటి శంకర్ పేర్కొన్నారు. హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కడప ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాల వాడకాన్ని నివారించుకోవాలని, మానవ అహారణ, నాయకత్వ లక్షణాలు, వృత్తి నైపుణ్యాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే తెలుగు భాషా విలువలపై ప్రసంగించారు. ఆయన ప్రసంగం విద్యార్థుల్లో ఉత్సాహం నింపిందని, కరతాళధ్వనులు వెల్లువెత్తాయని నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ ప్రసన్నకుమార్, మహిళా చైర్మన్ మాలతి, అన్నమయ్య జిల్లా చైర్మన్ డేవిడ్ కళ్యాణ్, సాయి విజ్ఞాన్ అధిపతి భూపతి రాయల్, రాజంపేట అన్నమాచార్య పి.జి. కళాశాల ప్రిన్సిపాల్ సమత నాయుడు, కడప ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు కార్యక్రమంలో ముందు వందేమాతరం, అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. చివరగా డా. శంకర్‌ను ఘనంగా సన్మానించారు.

## పెచ్చులూడిన ఆరోగ్య ఉప కేంద్రం - రోగులకు ఇబ్బందులు

(ప్రజాభూమి ఒంటిమిట్ట



పి.కొత్తపల్లిలోని ఆరోగ్య ఉప కేంద్రం పైకప్పు పెచ్చులూడిపడటంతో రోగులు, వైద్య సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సిద్ధవటం బ్రాహ్మణ వీధిలో ఉన్న ఈ కేంద్రం వర్షాల వల్ల తీవ్రంగా దెబ్బతింది. గర్భవతులు, వయోవృద్ధులు, దీర్ఘకాలిక రోగులు ఇక్కడ వైద్యం కోసం వస్తున్నారు గ్రామస్తులు మాట్లాడుతూ కేంద్రాన్ని తక్షణం మరమ్మతులు చేయించి సేవలు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ విషయంలో స్పందించిన వైద్యాధికారి డాక్టర్ రంగలక్ష్మి, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, తాత్కాలికంగా కొత్త స్థానంలో కేంద్రాన్ని ఏర్పాటు చేయేందుకు సిద్ధవటం తహసీల్దార్ ఆకుల తిరుమలబాబు సహకారంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## ఒంటిమిట్టలో పారిశుద్ధ్య పనులు ముమ్మరం

### - ప్రజలు సహకరించాలని పంచాయతీ కార్యదర్శి విజ్ఞప్తి

(ప్రజా భూమి ఒంటిమిట్ట:



వర్షాలు పెరుగుతుండటంతో దోమల సంఖ్య ఎక్కువై, రోగాలు వ్యాప్తి చెల్లడంతో ఒంటిమిట్ట పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొన సాగుతున్నాయని ఎంపీడీవో సుజాతమ్మ తెలిపారు. గత నెల రోజులుగా పంచాయతీ కార్యదర్శి సుధాకర్ నేతృత్వంలో పారిశుద్ధ్య పనులు వేగంగా చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పురవీధులన్నింటిలో బ్లీచింగ్ పౌడర్ చల్లడం, డ్రైనేజీల్లో క్లోరినేషన్ చేయడం, దోమల నివారణకు మలాథియాన్ స్ప్రే చేయడం వంటి చర్యలు చేపట్టామని పంచాయతీ కార్యదర్శి సుధాకర్ తెలిపారు. దోమల వలన డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశముండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు పరిశుభ్రత విషయంలో అధికారులు తీసుకుంటున్న చొరవ పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలో పారిశుధ్యంతోపాటు ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పంచాయతీ అధికారులు కోరుతున్నారు.

## పంట నమోదు తప్పనిసరి

### కడప జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు, బి.చంద్రా నాయక్.

(ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల వ్యవసాయ డివిజన్లోని పులివెందుల మండలంలోని ఈ.కొత్తపల్లి రైతు సేవా కేంద్రం లో జిల్లా వ్యవసాయ అధికారి బి. చంద్ర నాయక్ రైతులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ ఖరీఫ్ లో సాగు చేసిన ప్రతి పంటను పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. పంట నమోదుకు ఈ నెలాఖరు వరకు మాత్రమే గడువు ఉన్నదని తెలిపారు. అధిక వర్షాలకు, గాలు లకు అరటి పంటకు నష్టం సంభవిస్తే పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే పరిహారం అందు తుం దని తెలిపారు. స్థానిక గ్రామ రైతులతో ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు యూరియా కొరకు అవసరం అయినా ఎరువులు కూడా రైతు సేవా కేంద్రం ఇంచార్జి కి తెలియచేస్తే వాటిని అందుబాటులో ఉంచుతామని తెలిపారు . రైతులు యూరియాను పంటకు ఒకేసారి వేయకుండా దశల వారీగా వినియోగించుకోవాలని అన్నా రు. యూరియాను మోతాదుకు మించి వాడినట్లు అయితే భూసారం దెబ్బతినడం , దిగుబడిలో వ్యత్యాసం లేకపోడం, చీడ పీడీలు అధికమై దిగుబడి తగ్గే అవకాశం ఉంది అనితెలియచేసారు. కావున యూరియా కోసం రైతులు ఆందోళన చెందకుండా ప్రస్తుత అవసరాలకు మాత్రమే కొనుగోలు చేయాలని, రాబోవు పంట కాలానికి అన్ని ఎరువుల అవసరం అయిన మేరకు అందు బాటులో ఉంచుతామని తెలియచేసారు. అనంత రం పులివెందులలో ఒక ప్రైవేటు ఎరువుల దుకా ణాన్ని పరిశీలించి అక్కడ నిలువ ఉన్న యూరియా బస్తాలను డి బి టి నందు నిల్వ ఉన్న బస్తాలకు వ్యత్యాసం ఏమన్నా ఉన్నాయా అని పరిశీలించా రు . ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి రైతు సేవా కేంద్రం ఇన్చార్జి ఇంతియాజ్ పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి - ఫజులుల్లా



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

తిరుపతి జిల్లా నాయుడు పేట పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నాడు వైద్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.సమావేశంలో కమిషనర్ వైద్యులను అప్రమత్తంగా ఉండాలని సూచించారు.,అనారోగ్యంతో ఆరోగ్య కేంద్రానికి వచ్చిన వారిని ప్రేమతో పలకరించి వారికి తగిన జాగ్రత్తలు చెప్పి సూచన సలహాలు ఇవ్వాలని ఆయన కోరె రు. వచ్చిన వారికి వ్యాధికి సంబంధించిన , రక్త పరీక్షలు అవసరమైతే చేయించి వచ్చిన ఫలితాన్ని బట్టి వారికి మందులు ఇవ్వవలసిందిగా ఆయన కోరేరు. ప్రజలకు అవగాహన కల్పించే విధంగా వారికి సూచనలు సలహాలు ఇవ్వాలని వైద్య అధికారులకు తెలిపేరు. .సీజనల్ వ్యాధులు ను అరికట్టడానికి మా సిబ్బంది ఎంతగానో ప్రయాసపడి ఎక్కడ నీరు నిలవ లేకుండా చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. నాయుడుపేట నగరంలో ఎక్కడ గుంటల్లోనూ, కాలువలోనూ నీరు నిలవకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. నీరు నిలువన్న ప్రాంతంలో ఆ ప్రాంతమంతా శుభ్రపరచి అక్కడ బ్లీచింగ్ చల్లడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు పాల్గొన్నారు.

## శ్రీసిటీ-రాక్‌వర్త్ పరిశ్రమ 14వ వార్షికోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:

ఆఫీస్ ఫర్నిచర్ తయారీ అగ్రగామి సంస్థ రాక్‌వర్త్ సిస్టమ్స్ ఫర్నీచర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, గురువారం శ్రీసిటీలోని తమ పరిశ్రమ 14వ వార్షికోత్సవాన్ని వేడుకగా జరుపుకుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సంస్థ ఉద్యోగులందరికీ వినోదాత్మక ఆటలు, పోటీలు నిర్వహించారు. ఈ వేడుకలో కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ శైలేష్ కుమార్, తన తల్లి జ్ఞాపకార్థం మీనాదేవి మెమోరియల్ ట్రస్ట్ పేరిట విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేశారు. రాక్‌వర్త్ ఉద్యోగుల పిల్లలు 40 మందికి, పరిసరాలకు చెందిన ఇతర పిల్లలు మరో 25 మందికి, మొత్తంగా 30 లక్షల రూపాయలను విద్యా ఫీజులు చెల్లించి, రసీదులను విద్యార్థులకు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 65 మంది విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందగ, రాబోయే ఏడాదిలో ఈ సంఖ్యను 100 మందికి పెంచాలన్నది తన సంకల్పంగా శైలేష్‌కుమార్ సింగ్ ప్రకటించారు. తమ సంస్థ సామాజిక బాధ్యత పట్ల కట్టుబడి ఉందన్నారు. విద్యారంగ అభివృద్ధికి నిరంతరం సహకరిస్తూ, మరెంతో మంది విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.

## కమ్యూనిటీ అవేర్నెస్ ప్రోగ్రాం



ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండలంలోని కోస్టల్ గ్రామమైన గోవిందపల్లి పాలెం నందు కమ్యూనిటీ అవేర్నెస్ ప్రోగ్రాం మెరైన్ పోలీసు వారి ద్వారా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెరైన్ సీఐ వెంకటేశ్వర్ రెడ్డి, తహశీల్దారు జయ జయ రావు, ఎంపీడీవో దిలీప్ కుమార్ నాయక్, ఎఫ్డివో రెడ్డి నాయక్, స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్, మెరైన్ ఎస్ఐ శివ సౌమ్య, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు హాజరైనారు. తహశీల్దారు జయ జయ రావు మాట్లాడుతూ..ఫిషరీస్ కమ్యూనిటీ వారికి ఫిషింగ్ సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో మరియు ఏమేమి అవసరాలు గ్రామానికి ఉన్నాయో అడిగి తెలుసుకుని వారికి వాటిని పరిష్కరించే దిశగా పై అధికారులకు నివేదిక పంపబడుతుందని తెలిపినారు...

## హైకోర్టు ఆదేశాల పై విచారణ

### కాంట్రాక్టర్ల బిల్లులు రికవరీ చేయమన్న జిల్లా పీడీ

ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలంలోని కల్లూరు, నెల్లిపూడి, బాలిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీల్లో గత ప్రభుత్వ కాలంలో చేపట్టిన హౌస్ సైట్ లెవెలింగ్ పనులపై వివాదం తలెత్తింది. చెల్లింపులు నిలిపి వేయబడ్డ నేపథ్యంలో సంబంధిత కాంట్రాక్టర్లు హైకోర్టును ఆశ్రయించగా కోర్టు ఆదేశాల మేరకు జిల్లా పీడీ దర్యాప్తు జరిపారు. విచారణలో ఆ పనులు నాసిరకంగా జరిగాయని తేలడంతో అప్పటికే చెల్లించిన బిల్లులను రికవరీ చేయాలని పీడీ ఆదేశాలు జారీ చేశారు. కల్లూరు పంచాయతీ నుంచి 7,29,328 రూపాయలు, నెల్లిపూడి పంచాయతీ నుంచి 10,74,639 రూపాయలు, బాలిరెడ్డిపాలెం పంచాయతీ నుంచి 9,08,108 రూపాయలు, మొత్తం రికవరీ చేయాలని వాకాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారికి సూచనలు పంపారు. ఈ పరిణామంతో గ్రామ స్థాయిలో చర్చలు మొదలయ్యాయి...

## పశు సంపద వృద్ధితోనే మహిళ గ్రామీణ అభివృద్ధి సాధ్యం-డాక్టర్ కృష్ణారావు




ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలం లోని బాలిరెడ్డి పాలెం గ్రామంలో ఎస్ హెచ్ జి గ్రూప్లకు అనిమల్ క్రెడిట్ లివలిహుడ్ ప్లాన్ ఏసీ ఎల్పి అదారముగా చేసిన సర్వేలో భాగంగా ఎక్కువ మంది లైవ్ స్టాక్ సెలెక్ట్ చేసుకున్న డేటా అదారముగా ప్రభుత్వం చేసిన నిర్ణయం ప్రకారం పశు సంవర్ధక శాఖ మరియు డిఆర్డిఏ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. బ్యాంకు లింకేజీ ద్వారా అర్హులైన అభ్యర్థులుకు తమ జీవనోపాదిని మెరుగు పరచుటకు ప్రభుత్వం చేపడుతున్న ఈ స్కీంను మహిలు ఉపయోగించు కోవాలని మండల పశు వైద్యులు డాక్టర్ సిహెచ్. కృష్ణరావు అవగాహన సదస్సులో మాట్లాడటం జరిగింది. లబ్ధిదారులు కోరుకున్న లైవ్ స్టాక్ అనిమల్స్ కొనే సందర్భంలో ఆరోగ్యకరమైన పశువులను ఎంపిక చేసే విధానంలో పశు వైద్యుల ఆలోచనలు తప్పని సరిగా పాటించాలని కోరారు. ఈ నెల 25 తేదీ వరకు మండలంలో ఎంపిక అయిన మహిళలకు అవగాహన సదస్సులు పూర్తి చేసి తర్వాత ఆ తర్వాత నుండి అనిమల్ పర్చేసింగ్ చేసే కార్యక్రమం లో డిఆర్డిఏ సిబ్బందితో పాటు తాము పాల్గొంటామని తెలియచేశారు. అవగాహన సదస్సులను బాలి రెడ్డిపాలెం గ్రామం, రావిగుంట పాలెం గ్రామంలలో నిర్వహించడం జరిగింది అని తెలియచేశారు. ఈ అవగాహన సదస్సు లో డిఆర్డిఏ శాఖ నుండి సీసీ మరియు వివో, పశు సంవర్ధక శాఖ నుండి అనిమల్ హస్బెండ్రి అసిస్టెంట్ లు పాల్గొన్నారు....

## ముస్లిం ఐక్య వేదిక ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయండి

- ముస్లిం ఐక్యవేదిక ఎంఐవి తిరుపతి జిల్లా అధ్యక్షుడు నిజాముద్దీన్ పిలుపు
- ముస్లిం ఐక్య వేదిక ఎంఐవి రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ పులి ఆదేశాల మేరకు
- కోట మండలం కోట పట్టణంలో ముస్లిం ఐక్య వేదిక ఎంఐవి గూడూరు నియోజకవర్గ స్థాయి సమావేశం
- కోట పట్టణంలోని షాదీ మంజిల్ నందు 21న ఎంఐవి ఆత్మీయ సమావేశం
- ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు జరుగునన్న సమావేశం
- సమావేశానికి హాజరుకానున్న రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, కోర్ కమిటీ ఎంఐవి నాయకులు
- ముస్లిం మైనార్టీల ఐక్యత, ముస్లింల సమాజాభివృద్ధి ద్యేయంగా ఏర్పడిన ముస్లిం ఐక్యవేదిక ఎంఐవి
- సమావేశంలో ముస్లిం ఐక్య వేదిక కోట మండల కమిటీ ఎన్నిక
- కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తున్న ముస్లిం సోదరులు
- ఎంఐవి సిద్ధాంతాలు, ఉద్దేశ్యాలు వివరించి చైతన్య పరుస్తున్న ముస్లిం సోదరులు
- ఎంఐవి కర పత్రాలు ఆవిష్కరించి సమావేశానికి హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేస్తున్న ముస్లిం సోదరులు





ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండలం కోట పట్టణం లోని షాదీ మంజిల్ నందు ఈ నెల 21 తేదిన ఆదివారం జరిగే గూడూరు నియోజకవర్గ స్థాయి ముస్లిం ఐక్యవేదిక ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని ముస్లిం ఐక్యవేదిక తిరుపతి జిల్లా అధ్యక్షుడు నిజాముద్దీన్ పిలుపు నిచ్చారు. ముస్లిం ఐక్య వేదిక ఎంఐవి తిరుపతి జిల్లా అధ్యక్షుడు నిజాముద్దీన్ విలేకరులతో మాట్లాడుతూ..సమావేశం ఉద్దేశ్యాన్ని వివరించారు. ముస్లిం మైనార్టీల ఐక్యత, ముస్లింల సమాజాభివృద్ధి ద్యేయంగా ఎంఐవి ముందు కెళ్తుందన్నారు. ముస్లిం మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం చేయబోయే పోరాటాల గూర్చిన ప్రణాళికలను ఈ సమావేశంలో రూపొందిస్తామని ఆయన తెలిపారు. ముస్లిం ఐక్య వేదిక ఎంఐవి రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ పులి ఆదేశాల మేరకు, ఆయన దిశానిర్దేశంలో 2022 సంవత్సరంలో ఏర్పాటు చేసిన ముస్లిం ఐక్య వేదిక ఎంఐవి నేటి వరకు ప్రణాళిక బద్ధంగా చిత్త శుద్ధితో పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ముస్లిం హక్కుల పలు పోరాటాలు చేసినట్టు గుర్తు చేసారు. 21తేది ఆదివారం జరగబోయే ఆత్మీయ సమావేశంలో ముస్లిం ఐక్య వేదిక కోట మండలం కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. సమావేశానికి ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, కోర్ కమిటీ నాయకులు హాజరై పలు అంశాల పై దిశానిర్దేశం చేస్తారని ఆయన తెలిపారు. చేయి చేయి కలుపుదాం సామజిక అభివృద్ధి సాధిద్దాం అనే నినాదంతో జమాతులు, ఫిరా?లు, పార్టీలకు అతీతంగా ముస్లిం సమాజాభివృద్ధి ప్రధాన ద్యేయంగా ముస్లిం ఐక్య వేదిక పని చేస్తోంది అని ఆయన అన్నారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు జరుగు ఈ ఆత్మీయ సమావేశానికి ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ముస్లిం ఐక్య వేదిక ఆత్మీయ సమావేశం విజయవంతానికై కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు మండలాల్లో కోట మండలానికి చెందిన ముస్లిం పెద్దలు, యువకులు విస్తృతంగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఎంఐవి ఆత్మీయ సమావేశం కరపత్రాలు ఆవిష్కరిస్తున్నారు. ముస్లిం సమాజాన్ని చైతన్యపరుస్తున్నారు. ముస్లిం ఐక్య వేదిక సిద్ధాంతాలు, ఉద్దేశాలు వివరించి ఎంఐవి సమావేశానికి హాజరు కావలసిందిగా ఆహ్వానిస్తున్నారు. భవిష్యత్తులోనూ ఎంఐవి కార్యకలాపాల్లో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేస్తున్నారు...

## సాగరమాల రోడ్డు పుణ్యమా అంటూ ధ్వంసమైన కొత్తపాలెం విద్యానగర్ ఆర్ అండ్ బి రోడ్డు

- అడుగడుగునా లోతైన గుంతలు..చినుకు పడితే రోడ్డంతా చిత్తడే
- రోడ్డెక్కితే ఆసుపత్రి పాలే..జారి పడుతున్న ద్విచక్ర వాహన చోదకులు
- 30 లక్షల రూపాయలతో నిర్మించిన ఆర్ అండ్ బి రోడ్డు తారు రోడ్డు
- అధిక లోడుతో భారీ వాహనాలు ఈ రోడ్డు పై తిరగడంతో లోతైన గుంతలు
- ఆర్ అండ్ బి అధికారుల పర్య వేక్షణ లోపం కారణంగానే రోడ్డు ధ్వంసం అంటూ ప్రజల నుంచి విమర్శలు





ప్రజాభూమి ప్రతినిధి - కోట

సాగరమాల రోడ్డు పుణ్యమా అంటూ బాగున్న విద్యానగర్ నుండి కొత్తపాలెం ఆర్ అండ్ బి రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని ప్రజలు అధికారుల పై విమర్శలు గుప్పిస్తున్నారు. తిరుపతి జిల్లా కోట మండలం విద్యానగర్ నుండి కొత్తపాలెం వరకు సుమారు 5 కిలో మీటర్ల మేర ఆర్ అండ్ బి రోడ్డు వాహన దారులకు రైతులకు వివిధ కంపెనీలలో పని చేసే చిరు ద్యోగులకు రాకపోకలకు ఎంతో సౌలభ్యంగా ఉండేదని ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న సాగరమాల జాతీయ రహదారి పుణ్యమా అంటూ రోడ్డు ధ్వంసం అయిందని రాకపోకలకు అంతరాయమే కాకుండా ఈ రోడ్డు మీద ప్రయాణించాలంటే ద్విచక్ర వాహనదారులు భయ భ్రాంతులకు గురవుతున్నారు. కొత్తపాలెం నుండి విద్యానగర్ మీదుగా గూడూరు నాయుడుపేట ప్రాంతాలకు వెళ్లే చిన్నపాటి ఉద్యోగులు ప్రజలు రైతులు పలు మార్లు ఈ రోడ్డు పై ప్రయాణించి ఆసుపత్రి పాలయ్యారు. లోతైన గుంతల్లో ద్విచక్రాలు పలుమార్లు రిపేర్లుకు గురి కావడం వంటి నానా అవస్థలు పడుతున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. మితి మీరిన వేగంతో పరిమితికి మించి భారీ వాహనాలు టన్నులు కొద్ది బరువుతో ఈ రోడ్డు పై రాకపోకలు సాగిస్తున్న కారణంగా చిన్నపాటి వాహనదారులు ప్రజలు ఈ రోడ్డు పైకి రావాలంటే బెంబేలెత్తిపోతున్నారు. కొత్తపాలెం విద్యానగర్ రోడ్డు మీద ఎక్కడ పడితే అక్కడ రాత్రి వేళల్లో భారీ వాహనాలు నిలిపి ఉంచడం ఇనుప చువ్వలతో కూడిన వాహనాలు రోడ్డుకు అడ్డంగా ఉంచడం రాత్రి వేళలో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులకు చిన్నపాటి వాహ నదారులకు ప్రమాదం పొంచి ఉందని బాధ్యత రాహిత్యంగా నిర్లక్ష్యం వహిస్తున్న రోడ్డు నిర్మాణ గుత్తేదారులపై అధికారులు చర్యలు తీసుకోవా ల్సిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే ఈ రోడ్డు పై ప్రయాణించే వాహనదారులు రైతులు పలు ఇబ్బందులు గురవుతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు...

## దస్తావేజుల తయారీలో ఓటిపి విధానం రద్దు చేయాలి..

### - శ్రీకాళహస్తి రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎదుట రైటర్ల నిరసన



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :

దస్తావేజుల తయారీలో ఓటిపి విధానాన్ని రద్దు చేయాలని, చెక్ స్లిప్ ఎడిట్ ఆప్షన్ పునరుద్ధరించి ప్రజలు సమస్యలు తొలగించాలని కోరుతూ శుక్రవారం శ్రీకాళహస్తి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట డాక్యుమెంటు రైటర్లు ,స్టాంపు వెండర్లు, కంప్యూటర్ ఆపరేటర్ లు , సహాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు.రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల19,20తేదీలలో రెండు రోజుల పాటు చేపట్టనున్న పెన్ డౌన్ కార్యక్రమం లోభాగంగా శుక్రవారం శ్రీకాళహస్తి లో పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా పలువురు రైటర్లు మాట్లాడుతూ ఓటిపిల ద్వారా ఎన్నో ఆర్థిక లావాదేవీలు పక్క దారి పడుతున్న నేటి పరిస్థితులలో దస్తావేజుల తయారీలో ఓటిపిల వలన రైటర్లను అనుమానంతో చూస్తున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి ఓటిపి విధానాన్ని రద్దు చేయాలని, కార్డుప్రైమ్ 2,0విధానంలో ఎడిట్ ఆప్షన్ పునరుద్ధరించాలని, ప్రైవేట్ అటెండెన్స్ ఆఫ్ లైన్ విధానం కాకుండా ఇది వరలో గల పాత విధానాన్ని కొనసాగించాలని ,ఎన్ఆర్ఐ ల ఆస్తుల విక్రయ రిజిస్ట్రేషన్ కొరకు ఆధార్ మాత్రమే కాకుండా, పాస్ పోర్టుతో కూడా రిజిస్ట్రేషన్ జరిగేటట్లు 2,0లో అప్ డేట్ చేయాలని కోరారు. అనంతరం శ్రీకాళహస్తి సబ్ రిజిస్ట్రార్ కుమ్మర బాలాజీ కి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో దస్తావేజుల లేఖరులు ఉమా మహేశ్వరరావు , చంద్ర ,సూర్యప్రకాష్, శ్యామరాజ్ ,హేమకుమార్ ,గురుప్రసాద్, రూపేష్ వేణు ,స్టాంపు వెండర్లు , చెంచు క్రాంతికుమార్ ,మణి ,కిరణ్, శివయ్య,కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## నానో ఎరువులతో పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు : జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ ప్రసాదరావు

### - నానో ఎరువుల పై రైతుల్లో అవగాహన పెంచాలి




ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

నానో ఎరువులు వాడటం వల్లన ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ ప్రసాదరావు తెలియజేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ హాల్ నందు వ్యవసాయ శాఖలో పని చేస్తున్న సహాయ వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ అధికారులకు ఎస్ ప్రసాదరావు జిల్లా వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో కోరమండల్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు నానో ఎరువుల ప్రాముఖ్యత, వాడకం పై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ ప్రసాదరావు మాట్లాడుతూ ప్రస్తుతం ఏర్పడుతున్న యూరియా కొరతను అధిగమించడానికి యూరియా వినియోగం తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ నేపథ్యంలో నానో ఎరువులైన నానో యూరియా నానో డిఏపి వాడకం పై రైతుల్లో అవగాహన పెంపొందించాలన్నారు. ఈ బాధ్యతను మండల వ్యవసాయ అధికారులు రైతుల వద్దకు తీసుకుపోవాలన్నారు. యూరియా, కాంప్లెక్స్ ల రూపంలో కాకుండా నానో యూరియా, నానో డిఏపి వాడకం ద్వారా ఖర్చు తగ్గడమే కాకుండా మొక్కకు అవసరమైన పోషకాలు సరైన సమయంలో అందించడం వలన మంచి దిగుబడులు సాధించవచ్చన్నారు. కోరమండల్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ బిజినెస్ మేనేజర్ కే స్వరూప్ మాట్లాడుతూ నానో టెక్నాలజీ ద్వారా ఎరువులను తయారు చేయడం వివిధ వంటల్లో దశలవారీగా నానో ఎరువులు వినియోగం, నానో ఎరువులు వాడటం వల్ల ఎరువుల సబ్సిడీ మీద అయ్యే ఖర్చు తగ్గించవచ్చని అలాగే ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు, జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం జోనల్ మేనేజర్ రమణారెడ్డి, సీనియర్ అగ్రనమిస్ట్ సేల్స్ ఆఫీసర్ మురళి, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# బాలురు వసతి గృహం, మోడెల్ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- ఎం పి ల్యాడ్స్ కింద రూ.25 లక్షలతో చేపట్టి పూర్తి చేసిన పనులకు సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్
- వసతి గృహం, పాఠశాలలో అవసరమైన మౌళిక సదుపాయాలకు నిధులు మంజూరు చేస్తాం

ప్రజాభూమిప్రతినిధి – పూతలపట్టు

పి కొత్తకోట ఎస్సి బాలురు వసతి గృహం, మోడెల్ స్కూల్‌లో పెరిగిన విద్యార్థుల సంఖ్యను బట్టి అవసరమైన మౌలిక సదుపాయాలకు ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ పూతలపట్టు మండలం పి. కొత్తకోట ఎస్సి బాలురు వసతి గృహం, మాడెల్ స్కూల్, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసి ఎంపి ల్యాడ్స్ కింద రూ.25 లక్షలతో పూర్తి చేసిన భవన నిర్మాణాలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పి.కొత్తకోట ఎస్సి బాలుర వసతి గృహంలో గతంలో 20 మంది విద్యార్థులు ఉండగా ప్రస్తుతం వారి సంఖ్య 70కి పెరిగిందని, వారి వసతికి అనుగుణంగా పంచాయతీ రాజ్ శాఖ ద్వారా విద్యార్థుల గదులకు అవసరమైన మరమ్మత్తులు, అదనపు పడక గదులు మరియు మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలపారు. అదే గ్రామంలో ప్రాథమిక పాఠశాలను మాడెల్ స్కూల్ గా అప్ గ్రేడ్ చేయడంతో విద్యార్థుల సంఖ్య 20 నుండి 101కి పెరిగిందని, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేస్తామన్నారు. వీటితోపాటు ఆర్ ఓ ప్లాంట్, ఐ ఎఫ్ పి ప్యానల్ ను ఏర్పాటు చేయాలని, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి గ్రిల్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎంపి ల్యాడ్స్ కింద మంజూరైన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పర్యటనలో జిల్లా సాంఘీక సంక్షేమాధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీసిటీని సందర్శించిన హెచ్ సి సి ప్రతినిధుల బృందం

## - పెట్టుబడి అవకాశాల పరిశీలన

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేదు:

చెన్నైలోని హిందూస్థాన్ చాంబర్ ఆఫ్ కామర్స్ (హెచ్ సి సి) కు చెందిన 25 మంది ప్రతినిధుల బృందం శుక్రవారం శ్రీసిటీని సందర్శించి, ఇక్కడ వ్యాపార అవకాశాలు, పారిశ్రామిక సామర్థ్యాన్ని పరిశీలించింది. సంస్థ చైర్మన్ గోపీనాథ్, వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ తాతియా నేతృత్వంలో విచ్చేసిన బృందానికి శ్రీసిటీ డైరెక్టర్ (సిఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి సాదర స్వాగతం పలికారు. శ్రీసిటీ ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, వ్యూహాత్మక ప్రయోజనాలు, ఇతర ప్రత్యేకతల గురించి శ్రీసిటీ అధ్యక్షుడు (ఆపరేషన్స్) సతీష్ కామత్ వారికి వివరించారు. ఈ సందర్శనపై స్పందించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, వివిధ రంగాల వ్యాపార చర్చల నిర్వహణలో హెచ్ సి సి కీలక పాత్ర పోషిస్తుందన్నారు. పరిశ్రమ, ప్రభుత్వం, వ్యవస్థాపక పర్యావరణ వ్యవస్థ మధ్య వారధిగా హెచ్ సి సి పాత్రను ఆయన ప్రశంసించారు. వారి పరిశీలనలు, సూచనలు శ్రీసిటీలోని



చిన్న, మధ్య తరహా సంస్థల బలోపేతానికి దోహదం చేస్తాయని చెప్పారు. పర్యటనలో భాగంగా శ్రీసిటీ అధికారులతో చర్చలలో పాల్గొన్న ప్రతినిధులు, వివిధ అంశాల గురించి నిశితంగా ఆరాతీసి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం డైకిన్, వరుణ్ బేవరేజెస్ (పెప్సికో), ఎం ఎస్ ఆర్ గార్మెంట్స్ పరిశ్రమలను సందర్శించారు. కంపెనీల సాంకేతిక నైపుణ్యాలు, తయారీ విధానాలను పరిశీలించారు. సందర్శనకు సహకరించిన శ్రీసిటీ యాజమాన్యానికి గోపీనాథ్ ప్రవీణ్ తాతియా తెలిపారు. శ్రీసిటీ ప్రణాళిక, పెట్టుబడి అనుకూల వాతావరణాన్ని కొనియాడారు. పారిశ్రామిక నగరంగా శ్రీసిటీ మరింత అభివృద్ధి సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. చెన్నై కేంద్రంగా 1945లో స్థాపించబడిన హిందూస్తాన్ చాంబర్ ఆఫ్ కామర్స్ సంస్థ, దేశంలోని స్వతంత్ర, లాభాపేక్షలేని వ్యాపార సంస్థలలో



ఒకటి. వాణిజ్య సంబంధాలను ప్రోత్సహించటం, వ్యాపార విధానాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఇది పని చేస్తుంది. వ్యాపారులకు ఆధునిక వ్యాపార మార్గదర్శకాలు, మార్కెటింగ్, ఆర్థిక నిర్వహణ, అంతర్జాతీయ వ్యాపార సంబంధాలు, ఇతర అంశాలపై శిక్షణ ఇస్తుంది.

# ప్రజా సమస్యలు చర్చించి పరిష్కరించాలి - సిపిఎం

ప్రజాభూమి ప్రతినిధి –తిరుపతి కలెక్టరేట్:

అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలు చర్చించి పరిష్కరించాలని పి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన వేమన విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం జరిగిన సిపిఎం జిల్లా కమిటీ నిర్ణయించింది. ఈ సమావేశాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మూలం రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పించడంలో విఫలమైందని తడిసిన ధాన్యాన్ని కొనలేక రైతాంగానికి నష్టం కలిగిస్తున్నదన్నారు. రైతులకు యూరియా అందించలేక యూరియా వాడకపోతే రైతులకు 800 ఇస్తానని నాటకం మారడం సరైనది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వానికి పూర్తిగా మద్దతిస్తూ రాష్ట్ర ప్రజానీకానికి ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. కరేడు లాంటి ప్రాంతాల్లో ఇండోసోల్ కంపెనీకి బలవంతపు భూ సేకరణ చేయడం సరైనది కాదన్నారు. గత ప్రభుత్వంలో విమర్శించిన నేతలు అదే బాటలో నడుస్తున్నారన్నారు. పోలవరం సమస్యలు పరిష్కరించకుండా నిర్వాసితులకు పరిహారం చెల్లించకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలలో వైయస్సార్ పార్టీ కేంద్ర బిజెపి ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం రాష్ట్ర ప్రజానీకానికి అన్యాయం చేయడమన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్ 6400 కోట్లు చెల్లించక విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. విద్యార్థులు చివరకి అర్ధనగ్నంగా నిరసన తెలియజేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. జిల్లాలో కిడ్నీ బాధితుల సంఖ్య పెరుగుతూ దొరవారిసత్రం




మండలంలో కేసులు ఎక్కువ అవుతున్నాయని సూళ్లూరుపేట నాయుడుపేట ప్రాంతాల్లో డయాలసిస్ యూనిట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. పాఠశాల విలీన సమస్యను పరిష్కరించకుండా తాచారం చేస్తున్నారన్నారు. శెట్టిపల్లి మిగిలిపోయిన ప్లాట్ల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నేతలు కందారపు మురళి, పుల్లయ్య ,జనార్ధన్, లక్ష్మి, సాయి లక్ష్మి, మాధవ కృష్ణా, వెంకటేష్ ,రవి, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నై - నాయుడుపేట సిక్స్ లైన్ రోడ్డుపై స్థానికుల నిరసన

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :



చెన్నై నాయుడుపేట రోడ్డు విస్తరణలో భాగంగా ప్రతిపాదించిన ఆరు లైన్ల రహదారిని పునరాలోచించాలని స్థానికులు డిమాండ్ చేశారు. శుక్రవారం శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయం ఎదుట వారు ఆందోళనకు దిగారు. ఊరు లోపల 6 లైన్ వద్దు ఊరు బయట ముద్దు అంటూ ప్లేకార్డులు ప్రదర్శించారు. అనంతరం ఏవో శాంతికి వినతిపత్రం అందజేశారు. స్థానికులు మాట్లాడుతూ గతంలో చెన్నై నాయుడుపేట రోడ్డు విస్తరణలో భాగంగా తొట్టంబేడు, బస్సయ్యపాలెం వద్ద నాలుగు లైన్ల రోడ్డు వేయడం జరిగిందని, అయితే దానిలో ఇంకా అనేక పనులు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. ఇప్పుడు దానిని ఆరు లైన్ల రహదారిగా మార్చడం వలన స్థానికులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, తుడా చైర్మన్ దృష్టికి కూడా సమస్యను తీసుకెళ్లినట్లు తెలిపారు. అభివృద్ధి చెందిన ఊర్ల మధ్యలో రోడ్డు వెడల్పు చేయడం సమంజసం కాదని, దీనికి ప్రత్యామ్నాయంగా తొట్టంబేడు-సాంబయ్యపాలెం-కల్లిపూడి రోడ్ల మార్గాన్ని ప్రభుత్వం పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిగణనలోకి తీసుకొని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసమే వైద్య శిబిరాలు

ప్రజాభూమిప్రతినిధి – పొదలకూరు



మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసమే వైద్య శిబిరాలు నిర్వపి ాస్తున్నట్లు డాక్టర్ వి శ్రీ కావ్య టిడిపి నాయకులు నెట్టెం పెంచలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని వామిటిపర్తి సచివాలయంలో 'స్వస్థ- నారీ -స్వశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీ కావ్య మాట్లాడారు. మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రభుత్వం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తుందని, ప్రజలు ఈ అవకాశాని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మహిళలకు గుండెజబ్బులు, నోరు, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్‌లకు పరీక్షలు, కిశోరబాలికలు, గర్భిణులకు, పిల్లలకు వివిధ పరీక్షలు చేయటంతోపాటు అవసరమైన చికిత్సలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్పీ మెర్సీ స్వరూప,అమల , ఏఎన్ఎం వై. ప్రసన్న ,మాధవి అంకమ్మ, రత్నకుమారి ఆశా కార్యకర్త లు పెంచలమ్మ ,సుమతి అంగన్వాడి సూపర్వైజర్ జ్యోతిలక్ష్మి అంగన్వాడి వర్కర్ పద్మమ్మ, ఉషా,శ్రీదేవి పాల్గొన్నారు


# ఏబీవీపీ సైద్ధాంతిక శిక్షణా తరగతులు

## జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఏబీవీపీ ప్రాంత సంఘటన కార్యదర్శి సుమన్

ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్



తిరుపతి జిల్లా గూడూరు టౌన్ నందు స్థానిక వనజా కృష్ణ కళ్యాణ మండపం నందు ఏబీవీపీ సైదాంతిక శిక్షణా తరగతులు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రాంత సంఘటన కార్యదర్శి సుమన్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ అని విద్యార్థుల సమస్యలు మాత్రమే కాకుండా విద్యార్థులలో దేశభక్తిని పెంపొందిస్తూ వ్యక్తి నిర్మాణం ద్వారా జాతీయ పునర్ నిర్మాణం సాధ్యమవుతుందని వారు తెలియజేశారు. వివేకానందను ఆదర్శంగా తీసుకొని ఏబీవీపీ పని చేస్తుంది అన్నారు. భరతమాతనువిశ్వ గురువు చేయాలనే ప్రయత్నంతో విద్యార్థులు జాతీయ వాదులుగా మారితేనే సాధ్యమవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు తిరుపతి జిల్లాల నుండి ముఖ్యమైన విద్యార్థి పరిషత్ నాయకులు పాల్గొన్నారు. ఈ రెండు రోజుల పాటు అనేక రకాల విద్యార్థి ఉద్యమాల పై కళాశాలలో ఏబీవీపీ పని పెంచడం ఎలా విద్యార్థులను దేశ భక్తులుగా తీర్చిదిద్దడం ఎలా ఇలా పలు రకాల అంశాల పైన చర్చ కార్యక్రమాలు కూడా జరుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమశేఖర్, విభాగ్ సంఘటన కార్యదర్శి సత్యనారాయణ, రెండు జిల్లాల విద్యార్థి పరిషత్ నాయకులు పాల్గొన్నారు...




## జిల్లా కలెక్టర్ కు ఘనంగా సన్మానించిన జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు చిడదల శ్రీనివాస్ మాదిగ

ప్రజాభూమిప్రతినిధి – పొదలకూరు



నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ని శుక్రవారం జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు చిడదల శ్రీనివాస్ మాదిగ కలిసి, ఘనంగా సన్మానం చేశారు. తిరుమల ప్రసాదం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పేదల సమస్యలు ఉంటే, వెంటనే తీర్చాలని కోరారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగేలా చూడాలని కోరారు. జిల్లాలో ఇప్పటికే అనేక సమస్యలు ఉన్నాయి వాటిని పరిష్కరించాలని కోరారు. తమ నిజాయితీ తో పేదలు బాగుపడేలా చూడాలన్నారు. ఆంధ్రప్రదేశ్ లో నెల్లూరు జిల్లా అభివృద్ధిలో అగ్రస్థానం లో ఉండేలా జిల్లాను ముందుకు తీసుకుపోతారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల యువసేన నాయకులు ఎద్దుల తిరుపాల్ మాదిగ పాల్గొన్నారు.

# పాండూరు జిహెచ్ పరిధిలో మహిళల ఆరోగ్య అవగాహన పై వైద్య శిబిరం

ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం



తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలంలో పాండూరు గ్రామంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరం శుక్రవారం శ్రీ కోదండ రామ స్వామి ఆలయ ప్రాంగణంలో చిన్న పాండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ ప్రశాంత్ మరియు సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ద్వారా మహిళలకు హైపర్‌టెన్షన్, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధుల ఉచిత స్క్రీనింగ్‌లు పై అవగాహన కల్పించారు. తల్లి ఆరోగ్యం పిల్లలకు బలమైన భవిష్యత్ అని డాక్టర్ ప్రశాంత్ అన్నారు. ఈ వైద్య శిబిరం ద్వారా ప్రధానంగా మహిళలకు ఆరోగ్యం పై అవగాహన కోసం స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆర్ కవిత, విశ్రాంత ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ సి.పరంధామ రెడ్డి , ఆయకట్టు సంగం అధ్యక్షులు ఎన్.సురేష్ రెడ్డి, బిజెపి నాయకులు వి.భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చిన్నయ్య, విశ్రాంత వెటర్నరీ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఎస్.నాగరాజు, తెలుగుదేశం నాయకులు ఎస్. ప్రతాప్ రెడ్డి, ఏ.యుగంధర్ రెడ్డి, ఎంపిహెచ్ ఈఓ రవీంద్రుడు, హెల్త్ సూపర్వైజర్ సి.పవన కుమారి, పంచాయతీ కార్యదర్శి గురవయ్య, ఏఎన్ఎంలు, సునీత, శాంతి కవిత రోహినిన్, కార్యకర్తలు వి. ముని రత్నమ్మ, ఎం.నిర్మల, గౌరీ కుమారి, సి.సుజాత, ఎం.బాలమ్మ, ఆశా వర్కర్స్ జ్యోతి, ఎం.విచిత్ర, సి. హేమావతి, డి.పద్మ, వైద్య సిబ్బంది మరియు మహిళలు పాల్గొన్నారు...

## శ్రీసిటీ నూతన డిఎస్పిని మర్యాద పూర్వకంగా కలిసిన మండల నాయకులు


ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం



తిరుపతి జిల్లా వరదయ్యపాలెం, సత్యవేదు మండలంలో విస్తరించి ఉన్న పారిశ్రామిక వాడ శ్రీసిటీలో డీఎస్పీగా నూతనంగా నియమించ బడి పదవి బాధ్యతలు చేపట్టిన బీవీ.శ్రీనివాసులును కలిసి వారికి తమ శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్ఛం మరియు దుశ్యాలు వలతో సత్కరించిన మండల తెలుగుదేశం నాయకులు. కార్యక్రమంలో వరదయ్యపాలెం మండలం తెలుగుదేశం క్లస్టర్ ఇంచార్జ్ లు పి.నిర్మల్ కుమార్ మరియు వి.నాగరాజ యాదవ్ మాత్తేరిమిట్ట పి.బాబు రెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ సీపీ.మురళి చిలమత్తూరు సర్పంచ్ వై.ప్రవీణా కిషోర్ మరదవాడ సర్పంచ్ కుమార్, బి.నాగేశ్వరావు, శంకర్, రాజు, లీలా కుమార్, తతిదరులు పాల్గొన్నారు...

# నందీశ్వరునికి వైభవంగా ప్రదోష పూజలు

ప్రజా భూమి ప్రతినిధి – నాగలాపురం



నాగలాపురం మండలం సురుటుపల్లిలో ప్రదోష క్షేత్రంగా భాసిల్లుతున్న శ్రీ సర్వ మంగళ సమేత శ్రీపల్లి కొండేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు నందీశ్వరునికి ప్రదోష పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు కానుకలుగా సమర్పించిన పాలు, పెరుగు,చందనం, విభూతి, కొబ్బరినీరు, పంచామృతంతో ఏకకాలంలో నందీశ్వరునికి, వాల్మీకేశ్వరునికి అభిషేకాలు చేశారు. వివిధ రకాల పుష్పాలు, పచ్చగడ్డితో నందీశ్వరుని సుందరంగా అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించి మహా హారతులు అందించారు. ప్రదోష పూజల అనంతరం శివపార్వతుల ఉత్సవమూర్తులను సుందరంగా అలంకరించి శివనామ స్మరణ చేస్తూ ఆలయంలో ప్రాకార ఉత్సవం నిర్వహించారు. భక్తులు భారీగా తరలివచ్చి ప్రదోష పూజలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందారు. ఆలయ ఈవో లత పర్యవేక్షించారు.

## గాదంకి విలేజ్ క్లినిక్ లో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం-డాక్టర్ అలగ్జాండర్ బాబు

ప్రజాభూమి ప్రతినిధి – చంద్రగిరి



నియోజకవర్గం పరిధిలోని పాకాల మండలం గాదంకి విలేజ్ క్లినిక్ లో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం శుక్రవారం డాక్టర్ అలెగ్జాండర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడి జన్మదినాన్ని పరష్కరించుకొని సెప్టెంబర్17 న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ అనే శీర్షికతో భారతదేశ ప్రభుత్వం ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వం అంతటా ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే విధంగా మొదలైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం మహిళలలో శక్తి సామర్థ్యాలు, ఆరోగ్య పరిమాణాలు పెంపొందించడం ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో 62 మంది మహిళలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఇరుగు.గురుమూర్తి, డాక్టర్ అలెగ్జాండర్ బాబు, సూపర్వైజర్ చిట్టెమ్మ, సుధ, సుష్మ స్వరాజ్, లలిత, డిస్నీ, షరిమాబి, రెడ్డమ్మ, గ్రామ మహిళలు పాల్గొన్నారు...

# టిడిపిలో చేరిన వైసిపి ఎమ్మెల్సి బల్లి కళ్యాణ్

ప్రజాభూమిప్రతినిధి – గుడూరు



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ తెలుగుదేశం పార్టీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, తిరుపతి జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్ ,గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ , సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, చంద్రగిరి ఎమ్మెల్యే నాని పాల్గొని ఆయనకు తెలుగుదేశంలోకి స్వాగతం పలికారు.

# ప్రతి మహిళా శక్తికి ప్రతి రూపమే

## తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోవూరు గోపాల్

ప్రజా భూమి ప్రతినిధి - ఓజిలి
మహిళలు బాగుంటేనే..కుటుంబం సమాజం బాగుంటాయని ఆవకాయ పెట్టాలన్నా, అంతరిక్షానికి వెళ్లాలన్నా మహిళలకే సాధ్యమని స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోవూరు గోపాల్ అన్నారు. శుక్రవారం ఓజిలి మండలంలోని వెంకటరెడ్డి పాలెం గ్రామంలో వైద్యులు డేనియల్, ఆయుర్వేద వైద్యులు కలపాటి శేఖర్ ఆధ్వర్యంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోవూరు గోపాల్, సర్పంచ్ లలితమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించేయన మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో మహిళలు ఇంటి బాధ్యతలతో పాటు విద్య, ఉద్యోగం,



వ్యాపారం వంటి అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నందున వారి ఆరోగ్యాన్ని కాపాడటం ఎంతో ముఖ్యమన్నారు. ఆరోగ్యవంతులైన మహిళలతోనే బలమైన కుటుంబం అనే నినాదంతో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ఈ నెల 17 నుండి అక్టోబర్ 02 పదిహేను రోజుల పాటున నిర్వహిస్తుందని ఈ కార్యక్రమానికి మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలం క్యాంపులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వీటి ద్వారా మహిళల లో గుండె జబ్బులు, మధు మేహం, నోటి కాన్సర్ మరియు గర్భాశయ కాన్సర్ లను పరీక్షల ద్వారా తగిన వైద్య చికిత్సలను మరియు రెఫరల్ సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళలు మరియు కిషోర బాలికలలో రక్త హీనతను గుర్తించి తగిన చికిత్సలను అందించడం గర్భవతులను పరీక్షించి వారికి సరైన పోషకాహారం ఆవశ్యకతను తీసుకోవల్సిన జాగ్రత్తలను గురించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పిల్లలకు మరియు గర్భిణి స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగుతుందని తెలిపారు. యుక్త వయస్సు బాలికలు మరియు మహిళలకు బహిస్టు పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం రక్తదాన శిబిరాలు నిర్వహించడం ఆయుష్మాన్ ఆరోగ్య కార్డులు అందించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు...

# జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్న గుత్తా కోటేశ్వర నాయుడు

## కండువా కప్పిఆహ్వానించిన ఇన్చార్జ్ దేవర మనోహర్

ప్రజాభూమి ప్రతినిధి - చంద్రగిరి




నియోజకవర్గ పరిధిలోని తిరుపతి రూరల్ మండల ఇంచార్జ్ పగడాల యువరాజ్ ఆధ్వర్యంలో చెర్లోపల్లి గ్రామ పంచాయతీకి చెందిన రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు వార్డు మెంబర్ గుత్తా కోటేశ్వర నాయుడు తన అనుచరులతో కలిసి చంద్రగిరిలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం జనసేన పార్టీలో అధికారికంగా చేరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర మనోహర్ నూతనంగా పార్టీలో చేరిన నాయకులకు జనసేన కండువా కప్పి ఆహ్వానించారు. దేవర మనోహర్ మాట్లాడుతూ..ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆయన స్ఫూర్తితోనే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు జనసేన వైపు ఆకర్షితులవుతున్నారు. ఈ క్రమంలో చంద్రగిరి నియోజకవర్గంలో ప్రభావశీల నాయకుడు గుత్తా.కోటేశ్వర నాయుడు తన అనుచరులతో కలిసి జనసేనలో చేరడం పార్టీ బలాన్ని మరింతగా పెంచింది. గ్రామీణ ప్రజలతో మమేకమై పనిచేసే నాయుడు చేరికతో స్థానికంగా పార్టీకి మంచి ఊపునిచ్చింది. రాబోయే రోజుల్లో చంద్రగిరిని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు ఆయనతో కలిసి కృషి చేస్తాము అని తెలిపారు. గుత్తా.కోటేశ్వర నాయుడు మాట్లాడుతూ..ఇప్పటి వరకూ గ్రామ స్థాయి ప్రజల సమస్యల పరిష్కారానికి రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడిగా ఎంత వరకూ సాధ్యమో అంత వరకూ కృషి చేశాను. కానీ పెద్ద స్థాయిలో గ్రామీణ ప్రజల కష్టాలను తీర్చాలంటే రాజకీయ వేదిక అవసరం అవుతుంది. అందుకే ప్రజల పక్షాన ఎప్పుడూ పోరాడే పవన్ కళ్యాణ్ ఆలోచనలతో ఆకర్షితుడనై నేను నా అనుచరులతో కలిసి జనసేనలో చేరుతున్నాను. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తాను అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ స్థానిక నాయకులు, గ్రామ స్థాయి కార్యకర్తలు, గుత్తా కోటేశ్వర నాయుడు అనుచరులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# పొదలకూరులో కిలాడి దొంగలను పోలీసులకు అప్పగించిన వ్యాపారస్తులు

ప్రజాభూమిప్రతినిధి - పొదలకూరు



బంగారు దుకాణాల్లో వస్తువులు కొనుగోలు చేసేందుకు సాధారణ మహిళల్లా వచ్చి వారికి అవసరమైన కమ్మలు, దండలు పరిశీలిస్తున్నట్లు నటిస్తూ వారి దగ్గర ఉన్న నకిలీ బంగారాన్ని అక్కడ పెట్టి బంగారు కమ్మలు,దండలు అపహరించుకొని వెళ్తున్న మహిళలను నెల్లూరు జిల్లా పొదలకూరు లో పట్టుకొని పోలీసులకు అప్పగించారు కృష్ణా జిల్లా వీర్లపాడు మండలం గోకరాజుపాళేనికి చెందిన బొజ్జగాని జ్ఞానమ్మ, ఆదెమ్మ, మరికొంత మంది జట్టుగా ఏర్పడి నెలరోజుల క్రితం పొదలకూరులోని బంగారు దుకాణంలో ఏడు జతల కమ్మలు చోరీ చేశారు. పది రోజుల క్రితం రామమందిరం సమీపంలో ఉన్న మరో దుకా ణంలో రెండు జతల కమ్మలు అపహరించి పరారయ్యారు. ఎవరికీ అనుమానం రాకుండా మళ్లీ దుకాణాల వద్ద సంచరిస్తుండగా వ్యాపారులు అనుమానంతో వారిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు.. పలుచోట్ల చోరీలకు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు.పోలీసులు బందోబస్తు నిమిత్తం వెళ్లడంతో ఎస్సై, పోలీసులు వచ్చిన తరువాత విచారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది


# ఘనంగా ప్రారంభమైన ఎస్జీఎఫ్ మండల స్థాయి క్రీడలు



ప్రజాభూమి ప్రతినిధి - ఏర్పేడు : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ ఏర్పేడు నందు శుక్రవారం ఎస్జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సుమారు 400 మంది విద్యార్థి క్రీడాకారులు ఈ క్రీడల్లో పాల్గొనారు . హెచ్ఎం ముని కుమారి అధ్యక్షతన ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ దయాకర్, ఏర్పేడు సర్పంచ్ శివ హాజరయ్యారు. విద్యార్థులకు బహుమతులు స్పాన్సర్ చేసిన రమేష్, భాను ప్రకాష్, పీడీలు మణి, జయచంద్ర, లోకేష్, వెంకటేశులు, శ్రీనివాసులు, సోము, పుష్పవాణి, వాణి పాల్గొనారు మొదటి రోజు పోటీల్లో యూ-17, యూ 14 బాల, బాలికల విభాగాలలో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడలు ఉత్సాహభరితంగా సాగాయి. విద్యార్థుల పోరాట పటిమ, ఆటల పట్ల ఉత్సాహం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రధానోపాధ్యాయురాలు ముని కుమారి మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణ, జట్టు భావన పెంచుతాయని, ఇలాంటి పోటీల్లో పాల్గొనడం భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపేందుకు దోహదం చేస్తుందని పేర్కొన్నారు.

# స్వస్త్ నారీ స్వసక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరానికి స్పందన

ప్రజాభూమి ప్రతినిధి- నాగలాపురం



నాగలాపురం మండలం సదాశివ శంకరాపురం పంచాయతీలో శుక్రవారం జరిగిన స్వస్థనారీ స్వసక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరానికి మహిళల నుండి పెద్ద స్పందన లభించింది. నాగలాపురం పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ విజయకుమార్ ఆధ్వర్యంలో జరిగిన వైద్య శిబిరంలో 105 మంది రోగులను పరీక్షించినట్లు తెలిపారు. వీరిలో ఐదు మంది గర్భవతులు ఉన్నారన్నారు. గర్భవతులను పరీక్షించి వారికి కావలసిన మందులను ఉచితంగా అందజేసి తగు సూచనలు ఇచ్చారు. వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జలుబు దగ్గు జ్వరం బారిన పడిన రోగులు అధిక సంఖ్యలో వచ్చారు. మహిళలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యవంతంగా ఉంటేనే ఆ కుటుంబం ఆరోగ్యవంతంగా ఉంటూ అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మండలంలోని మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్వాడి సూపర్వైజర్, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# జెండా పండుగకు గూడూరు ముస్తాబు

## - సమైక్యతకు చిహ్నంగా.. భక్తుల విశ్వాసాలకు ప్రతీకగా సంబరంగా జరుపుకునే పండుగ దసరా

ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు ఆర్సి ఇంచార్జి
తిరుపతి జిల్లా గూడూరులో ప్రతిష్ఠాత్మకంగా ఏటా జరిగే జెండా పండుగ నిర్వహణకు స్థానికులు కోట్లాది రూపాయలు వెచ్చిస్తారు. గూడూరు ఏర్పడిన తొలినాళ్లలో అరిష్టాలు ప్రబలి వ్యాధులు ప్రబలి గాలులు సోకుతున్నాయని ప్రజలు భీతిల్లుతున్నారు. ఆంజనేయ స్వామిని పూజిస్తే ఎటువంటి దోషాలు ఉండవని పెద్దలు భావించారు. సుమారు 75 ఏళ్ల క్రితం స్థానిక బొడ్డుచౌక వద్ద శక్తిరాయి వద్ద ఆంజనేయస్వామి జెండాను ప్రతిష్ఠించినట్లు పెద్దలు చెబుతున్నారు. ఆరు గజాల తెల్లని గుడ్డ పై సంజీవని పర్వతం తీసుకుని భూమి పై దిగుతున్న భంగిమలో ఆంజనేయ స్వామి చిత్రాన్ని బొగ్గుతో రూపొందించి విజయ దశమి ముందు వచ్చిన అమావాస్య నాడు అసురహా సంధ్య వేళ కాగడాల వెలుగుల్లో 8 అడుగుల



వెదురు కర్రకు గుడ్డ పై ఆ జెండాను అమర్చి తప్పెట్ల హోరు నడుమ గ్రామోత్సవం నిర్వహించి బొడ్డుచౌక వద్ద ప్రతిష్ఠించారు. క్రమేణా వ్యాధులు తగ్గు ముఖం పట్టడంతో ఏటా జండా పండుగను నిర్వహించడం ఆన వాయితీగా మారింది. పట్టణంలో విస్తరిస్తున్న దశలో వారి వారి ప్రాంతాలలో ఆంజనేయ స్వామి జెండాలను ప్రతిష్ఠించి పూజించడం ఎక్కువైంది. ప్రస్తుతం పట్టణంలో 50కి పైగా ప్రాంతాలలో జెండా ఉత్సవాలు జరుపుకుంటారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆంజనేయ స్వామి జెండాలు రంగుల మయంగా మారాయి. పట్టణానికి ఆనుకుని ఉన్న గ్రామాలకూ ఈ జెండా పండుగ విస్తరించింది. గూడూరు మండల పరిధిలోని నెల్లటూరు, చెన్నూరు, తిప్పవరప్పాడు తదితర ప్రాంతాలతో పాటు చిల్లకూరు మండలంలోని చిల్లకూరు, తిక్కవరం, చేడిమాల గ్రామాల్లోనూ జెండా పండుగ జరుపుకుంటున్నారు.

### జన సందడిగా...

ఈ ఉత్సవాలు చూసేందుకు వివిధ ప్రాంతాల నుంచి బంధు మిత్రులు, ఉద్యోగ రీత్యా ఇతర ప్రాంతాల్లో ఉంటున్న స్థానికులు లక్షల మంది గూడూరుకు చేరుకుని జెండా పండుగను జరుపుకుంటారు. జీవకళ ఉట్టిపడే ఆంజనేయుడు సంజీవని పర్వతం పెకలించుకెళ్లే చిత్రాన్ని గీయించి ట్రాక్టరు పై అలంకరించిన ఆర్చిలో ఉంచి ఊరేగిస్తారు. ఊరేగింపు ముందు తెనాలి బ్యాండు, బేతాళనృత్యాలు, విద్యుద్దీప అలంకరణలు, జింగిరి మేళం, తప్పెట్లు, తాళాలు, బాణసంచా పేలుళ్లు, కోలాట నృత్యాలు, బొమ్మల వేషధారణలు, పార్వతీ మహిషాసురుల యుద్ధ ప్రదర్శనలు, యువకుల చిందుల మధ్య పట్టణమంతా సందడిగా మారుతుంది...

# జేశాప్ తిరుపతి జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక ..!

## - అధ్యక్ష, ప్రధానకార్యదర్శి, కోశాధికారులుగా విజయ్ యాదవ్, హరిబాబు, నరేష్





ప్రజాభూమిప్రతినిధి - చంద్రగిరి:
రాష్ట్రంలోనే ఏకైక జర్నలిస్టు క్రీడా సంఘం గా గుర్తింపు పొందిన జేశాప్ (జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ) ఉమ్మడి తిరుపతి చిత్తూరు జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. జేశాప్ రాష్ట్ర అధ్యక్షులు రత్నాకర్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, తిరుపతి జిల్లా ఇంచార్జ్ నరేష్ ఆదేశాల మేరకు శుక్రవారం తిరుపతి కరకంబాడి రోడ్డులోని సివి క్రికెట్ అకాడమీలో జిల్లాస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జేశాప్ గత జిల్లా కమిటీ అధ్యక్షులు పులుగూరు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఎన్.శ్రీనివాసులు సమక్షంలో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జేశాప్ ఉమ్మడి తిరుపతి చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా విజయ యాదవ్ , ప్రధాన కార్యదర్శిగా నారా హరిబాబు, కోశాధికారిగా నరేష్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితోపాటు ఉపాధ్యక్షులుగా పి.సుబ్రహ్మణ్యం,దుగ్గానిప్రసాద్ , నెల్లూరు శ్రీనివాసులు, ఉప కార్యదర్శులుగా కామేశ్వరయ్య, శ్రీనివాసులు , సుబ్రహ్మణ్యం, ప్రసాద్, సీనయ్యఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటుఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నాగార్జున, ప్రతాప్ కుమార్, చిన్నబాబు, మునిశేఖర్, అమర్నాథ్, విజయ్ కుమార్, మునికృష్ణారెడ్డి, భాస్కర్, లోకేష్ రాజు, సతీష్ కుమార్, తులసి రామ్, జగదీష్, మనోహర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయిన వారిలో ఉన్నారు.

# నాగలాపురం పిహెచ్సి కి భారీగా సీజనల్ వ్యాధిగ్రస్తులు

ప్రజాభూమి ప్రతినిధి- నాగలాపురం



నాగలాపురం మండలంలో వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాతావ రణంలో పెను మార్పులు సంభవించాయి. దీంతో మండలంలోని గ్రామీణ ప్రాంతాల లో జ్వరం, జలుబు, దగ్గు రోగాల పాడిన పడిన వ్యక్తులు భారీగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారు. స్థానిక పిహెచ్సి వైద్యాధికారులు డాక్టర్ విజయకు మార్, డాక్టర్ అరుణ్ కిషోర్, వైద్య సిబ్బంది రోగులను పరీక్షించి వారికి కావలసిన మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రోగులకు వైద్యాధికారులు సూచిస్తున్నారు. పీహెచ్సీకి వస్తున్న రోగులలో మలేరియా, డెంగ్యూ బారిన పడ్డరోగులు లేరని తెలిపారు.

# సురప్పకసం తుడా లేఔట్ కు ప్రజల నుంచి విశేష స్పందన

## -తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి నగరం



తిరుపతి రేణిగుంట హైవే పద్మావతి నగర్ లోని సురప్పకసం తుడా లేఔట్ ఈ వేలంకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందని తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం అయన మీడియుతో మాట్లాడుతూ సురప్పకాశంలోని మొత్తం 277 ఫ్లాట్లకు ఈ నెల 4వ తేదీ నుంచి 17 వా తేదీ వరకు 13వ విడత ఈ వేలం నిర్వహించామన్నారు. ప్రజల నుంచి అనూహ్య స్పందన రావడంతో ఈ వేళలను ఈ నెల 24 వరకు పొడిగించడం జరిగిందని పేర్కొన్నారు. గతలో ఎన్నడూ లేని విధంగా ఇప్పటి వరకు 105 ఫ్లాట్లు అమ్మకం జరగగా సుమారు 39 కోట్ల రూపాయలు తుడాకు ఆదాయం లభించిందని తెలియజేసారు. పొడిగించిన సమయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తుడా పై నమ్మకం ఉంచి తుడా లేఔట్స్ లో ఫ్లాట్స్ కొనుగోలు చేస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు...

# ఎండి అబ్దుల్ రహీం జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు ఆర్సి ఇంచార్జి



తిరుపతి జిల్లా గూడూరులో నియోజకవర్గంలో తెలుగుదేశం నాయకులుగా తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకొని ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా మెలుగుతూ ఆయన సన్నిహితులకు మరియు పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ వాళ్లకి ఏ ఆపద వచ్చినా సరే నేనున్నానని భరోసా ఇస్తూ మంచికి ఎప్పుడు నేనుంటాను చెడు అనే మాటకి ఎదురు నిలబడతాను అంటూ పార్టీకి విధేయుడుగా ఉంటూ తెలుగుదేశం పార్టీ మైనార్టీ లీడర్ గా పేరు ప్రత్యేకలు సాధించి ఈ రోజు గూడూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాశం సునీల్ కి నమ్మిన స్నేహితునిగా ఒక మంచి గుర్తింపు ఉన్న వ్యక్తిగా ఒక మంచి మనిషిగా గుర్తింపు ఉంది అలాంటి ఎండి అబ్దుల్ రహీమ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయనకి ఆయన కుటుంబ సభ్యులకి ఆ పై వాడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరుకుంటూ ఆయన జన్మదిన సందర్భంగా పలచోట్ల అల్పాహారము మరియు మధ్యాహ్నం భోజనము, బిరియాని ప్యాకెట్లు, పంపిణీ చేయడం జరిగింది. మరొక్కసారి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ మరియు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మెంబర్ డాక్టర్ సయ్యద్ తాజుద్దీన్ తెలియజేశారు...

# అనుమతులు లేని భవన నిర్మాణాల తొలగింపు

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి నగరం



నగరపాలక సంస్థ పరిధిలోని గోదా దేవి మార్గంలోని వెంకటేశ్వర స్కూల్ వెనుక భాగంలో అనధికారికంగా నిర్మిస్తున్న నిర్మాణాలను తొలగించామని డిప్యూటీ సిటీ ప్లానింగ్ ఆఫీసర్ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఖాన్ మాట్లాడుతూ..నగరంలోని గోదా దేవి మార్గంలోని వెంకటేశ్వర స్కూల్ వెనుక అనుమతులు లేకుండా నిర్మాణాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం నుండి అనుమతులు లేని భవన నిర్మాణాలను పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది తొలగించారని తెలిపారు. నగరంలో అనుమతులు లేకుండా అనధికారికంగా నిర్మాణాలు చేపడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీసీపీ వెంట ఏసిపి మూర్తి, మధు, టిపిఓ వంశీ, సచివాలయ సిబ్బంది ఉన్నారు...

# నూతన పీఏసీ-5 భవనంలో టీటీడీ ఈవో తనిఖీలు

ప్రజాభూమిప్రతినిధి - తిరుమల



తిరుమలలో నూతనంగా నిర్మించి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పీఏసీ-5 భవనంలో శుక్రవారం టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరితో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా భవనంలోని హాళ్లు, అన్న ప్రసాద వితరణ హాలు, కల్యాణకట్ట, మరుగుదొడ్లు, తదితర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సెప్టెంబర్ 25వ తేదిన పీఏసీ-5 భవనాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తుండటంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా భవనంలో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్ యంత్రాన్ని పరిశీలించారు. ఈ తనిఖీల్లో ఈవో వెంట సీవీఎస్వో మురళీకృష్ణ, ఎస్పీ సుబ్బారాయుడు, సిఈ సత్య నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బండి సుబ్బమ్మ భౌతికయానికి నివాళి అర్పించిన తుడా ఛైర్మన్

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి నగరం



తిరుపతికి చెందున బండి నారాయణ తల్లి బండి సుబ్బమ్మ అనారోగ్యంతో చికిత్స పొందుతూ శుక్రవారం వైకుంఠ ప్రాప్తి పొందారు. ఆమె మరణ వార్త తెలుసుకున్న తుడా ఛైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి బండి సుబ్బమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి తెలియజేశారు...

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు సూక్ష్మ-క్షేత్రస్థాయిలో ప్రణాళికలు

## భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి : టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్

ప్రజాభూమిప్రతినిధి - తిరుమల



తిరుమల పవిత్రత కాపాడటమే కాకుండా సాధారణ భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడం ముఖ్య లక్ష్యంగా పని చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలకు సూక్ష్మ, క్షేత్రస్థాయి ప్రణాళికలు రూపొందించి భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు. తిరుమల అన్నమయ్య భవన్ లో ఆయన టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరితో కలిసి శుక్రవారం జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, టీటీడీ వివిధ విభాగాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బ్రహ్మోత్సవ ఏర్పాట్లను వివరించారు.

**సమావేశంలోని ముఖ్యాంశాలు**

2025 సాలకట్ల బ్రహ్మోత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి.

జిల్లా పాలన, పోలీసులతో కలిసి సూక్ష్మ-క్షేత్రస్థాయి ప్రణాళికలు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చినప్పటికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా పాల్గొనగలిగేలా సమన్వయంతో ఏర్పాట్లు.

ఇప్పటికే కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, ఆభరణాల శుభ్రత, వాహనాల ట్రయల్ రన్ పూర్తి. ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహన సేవలు. సాయంత్రం 6.30 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు గరుడసేవ.

ధ్వజారోహణం రోజు (సెప్టెంబర్ 24) రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టువస్త్రాలు సమర్పణ. సెప్టెంబర్ 25న పిఏసి-5ను ప్రారంభం.

సివిల్ ఇంజినీరింగ్ పనులకు రూ.9.50 కోట్లు, విద్యుద్దీపాలంకరణకు రూ.5.50 కోట్లు కేటాయింపు. దాతల విరాళాల ద్వారా రూ.3.50 కోట్లతో పుష్పాలంకరణ.

పుష్పాలంకరణకు 60 టన్నుల పుష్పాలు వినియోగం.

బ్రహ్మోత్సవ రోజుల్లో సిఫార్సు లేఖల ద్వారా గదుల కేటాయింపులు రద్దు. ఈ సమయంలో 3500 గదులు ఆఫ్‌లైన్‌లో సాధారణ భక్తులకు మాత్రమే కేటాయింపు.

భక్తులు వాహన సేవలు, సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించేందుకు ఈ ఏడాది 36 ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు.

1.16 లక్షల ప్రత్యేక దర్శన టికెట్లు, రోజూ 25 వేల టోకెన్లు (గరుడసేవ మినహా) విడుదల. అన్ని ప్రివిలేజ్ దర్శనాలు రద్దు. వీఐపీ బ్రేక్ దర్శనం స్వయంగా విచ్చేసే ప్రోటోకాల్ ప్రముఖులకే పరిమితం.

రోజూ 8 లక్షల లడ్డూలు బఫర్ స్టాక్.

20 హెల్ప్ డెస్కులు ఏర్పాటు. ప్రతి గ్యాలరీలో భక్తుల అభిప్రాయాలను సేకరించేందుకు శ్రీవారి సేవకులు ప్రత్యేకంగా నియామకం.

గరుడసేవ రోజున భక్తులకు 14 రకాల వంటకాలు. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కేంద్రంలో రోజూ ఉదయం 8 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు అన్నప్రసాద వితరణ. తిరుమలలో 24 ప్రాంతాల్లో సుమారు 4000 వాహనాలకు పార్కింగ్ ఏర్పాట్లు.

తిరుపతిలో అలిపిరి లింక్ బస్‌స్టాండ్, నెహ్రూ మున్సిపల్ గ్రౌండ్, ఇస్కాన్ గ్రౌండ్, ఎస్వీ మెడికల్ కాలేజ్ గ్రౌండ్, భారతీయ విద్యాభవన్ గ్రౌండ్, దేవలోక్, ఎపి టూరిజం ఓపెన్ ఏరియాల్లో మొత్తం 5250 ద్విచక్ర వాహనాలకు, 2700 కార్లకు పార్కింగ్ స్థలం కేటాయింపు.

పార్కింగ్ ప్రదేశాల నుండి తిరుమలకు ఆర్టీసీ బస్సులు. సాధారణ రోజుల్లో ఆర్టీసీ బస్సుల ద్వారా 1900 ట్రిప్పులు, గరుడసేవ రోజున 3200 ట్రిప్పులు తిరిగేందుకు ఏర్పాట్లు.

2000 మంది టీటీడీ భద్రతా సిబ్బంది, 4700 పోలీసు సిబ్బంది, 450 సీనియర్ అధికారులు విధులు. 3500 మంది శ్రీవారి సేవకుల ద్వారా భక్తులకు సేవలు.

3000 సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్ రూమ్‌తో అనుసంధానం. పారిశుద్ధ్యం కోసం 2300 సిబ్బందితో పాటు, 960 మంది అదనపు సిబ్బంది నియామకం.

కల్యాణకట్టలో భక్తుల తలనీలాల సమర్పణకు అందుబాటులో 1150 మంది క్షురకులు.

గతంలో ఎన్నడూ లేని విధంగా 28 రాష్ట్రాల నుండి వచ్చిన 298 బృందాల ప్రదర్శనలు.

గరుడసేవ రోజున 20 రాష్ట్రాల నుండి వచ్చిన 37 బృందాలు సంప్రదాయ, ఆధ్యాత్మిక కళారూపాల ప్రదర్శన. భక్తులకు వైద్య సేవలు అందించేందుకు 60 డాక్టర్లు, 60 మంది పారా మెడికల్ సిబ్బంది. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 14 అంబులెన్స్ లు ఏర్పాటు.

ఈ సమావేశంలో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, తిరుపతి మున్సిపల్ కమిషనర్ శ్రీమతి మౌర్య, జేఈవో వీరబ్రహ్మం, ఎస్పీ సుబ్బరాయుడు, సిఈ సత్య నారాయణ, తిరుమల ఏఎస్పీ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ పదవి పై గుసగుసలు...

- జనసేనకు వరించిన పదవి- తెలుగుతమ్ముళ్లలో రగడ
- బ్లాక్ డే గా ప్రచారం సోషల్ మీడియాలో వేడి చర్చలు
- ప్రజాభూమి శ్రీకాళహస్తి ఆర్సిఇంచార్జ్ పెరిమిడి రఘు ప్రత్యేక కథనం


ప్రజాభూమిప్రతినిధి - శ్రీకాళహస్తిటౌన్




శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పదవి చుట్టూ రాజకీయ కసరత్తులు, గుసగుసలు ఊపందుకున్నాయి. ఆరు నెలలుగా సాగిన నాటకీయ పరిణామాలకు తెరదించి ఈ పదవి జనసేనకు చెందిన కొట్టే సాయి ప్రసాద్‌కి వరించడం తెలుగు తమ్ముళ్లలో తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఇటీవలే మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడే చైర్మన్ అవుతారని బహిరంగంగా చెప్పడంతో, నియోజకవర్గంలో చెంచయ్య నాయుడు పేరు వినిపించింది. అదే సమయంలో, గత రెండు వారాలుగా బీజేపీ శ్రేణులు తమ ఇన్‌ఛార్జ్ కోలా ఆనంద్‌కి పదవి ఖరారైనట్లు ప్రచారం సాగించాయి. అయితే చివరికి అనూహ్యంగా జనసేనకు చెందిన కొట్టే సాయి ప్రసాద్‌కే అవకాశం దక్కింది. సాయి గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో జరిగిన ధర్నాలో పాల్గొనగా, అప్పటి శ్రీకాళహస్తి సీఐ అంజూ యాదవ్ చెంపదెబ్బలు కొట్టి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లిన సంఘటన పెద్ద సంచలనంగా మారింది. ఆ వీడియోలు అప్పట్లో వైరల్ కావడంతో సాయి పేరు పెద్ద ఎత్తున వినిపించింది. ఇప్పుడు అదే సాయికి చైర్మన్ పదవి దక్కడం తెలుగుతమ్ముళ్లలో ఆగ్రహానికి కారణమైంది. మేము చెంపదెబ్బలు తిన్నాం మాకు ఇవ్వాలి అంటూ కొందరు తెలుగు తమ్ముళ్లు సామాజిక మాధ్యమాల్లో బ్లాక్ డే పోస్టులు పెడుతున్నారు. మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు కూడా అధిష్టానానికి ఫిర్యాదులు చేస్తూ చెంచయ్య నాయుడికే పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారిక ఉత్తర్వులు ఇంకా వెలువడకపోయినా, శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ పదవి చుట్టూ నెలకొన్న ఈ గుసగుసలు జిల్లా, రాష్ట్ర స్థాయిలోనే కాకుండా కూటమి వర్గాల్లోనూ హాట్ టాపిక్‌గా మారాయి. ఇంత జరుగుతున్న శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఎక్కడ స్పందించకపోవడంతో తెలుగు తమ్ములు ఏం చెయ్యాలో అర్థం గాక తమ అగ్రహం సోషల్ మీడియా ద్వారా తెలియపరుస్తున్నారు శ్రీకాళహస్తి కూటమి నాయకులు కార్యకర్తలలో గుసగుసలు వినిపిస్తున్నాయి. అదెలా ఉంటే సాధారణ కార్యకర్తకు జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గుర్తించి శ్రీకాళహస్తి వాయు లింగేశ్వర స్వామికి సేవ చేసుకునే భాగ్యం కలిగించి చైర్మన్ పదవి కట్టబెట్టడంతో జనసేన నాయకులలో కార్యకర్తలు తమ సంతోషం అదే సోషల్ మీడియా ద్వారా వ్యక్తపరుస్తున్నారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలపై ఎస్పీ ప్రత్యేక సమీక్ష

- తిరుమల ప్రైవేట్ ట్యాక్సీ డ్రైవర్లతో జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు ప్రత్యేక సమీక్షా సమావేశం
- భక్తుల భద్రతే ప్రాధాన్యం జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు
- గరుడసేవ రోజున అదుపు తప్పకూడదు ఫిట్‌నెస్ లేని వాహనాలపై కఠిన చర్యలు
- డయల్ 112 ద్వారా వెంటనే ఫిర్యాదు చేయండి





ప్రజాభూమిప్రతినిధి - తిరుపతిక్రైమ్

తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రాకపోకల సౌకర్యార్థం తిరుమల ప్రైవేట్ ట్యాక్సీ డ్రైవర్లతో జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా డ్రైవర్లు వ్యవహరించాలని పలు సూచనలు చేశారు. గరుడసేవ రోజున రద్దీ అధికంగా ఉండే దృష్ట్యా, భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ట్యాక్సీ డ్రైవర్లను ఆదేశించారు. భక్తులను ఇబ్బందులకు గురి చేస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి వాహనానికి ఫిట్‌నెస్ సర్టిఫికేట్ తప్పనిసరిగా ఉండాలని ఎస్పీ హెచ్చరించారు. అదేవిధంగా అతివేగంగా నడపరాదని, టీటీడీ పోలీసుల సూచనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ట్రాఫిక్ పోలీసులు నిర్ణయించిన రుసుములకే ట్యాక్సీ ఛార్జీలు వసూలు చేయాలని స్పష్టం చేశారు. పెద్దలకు రూ.110, చిన్నపిల్లలకు రూ.60 మాత్రమే వసూలు చేయాలని ఆదేశించారు.

**డయల్ 112 ద్వారా వెంటనే సహాయం...**

భక్తులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తినా వెంటనే డయల్ 112 ద్వారా పోలీసులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. భక్తుల భద్రత, సౌకర్యం కోసం డ్రైవర్లు తమ వంతు సహకారం అందించాల్సిన అవసరాన్ని ఎస్పీ వివరించారు. ఈ సమావేశంలో తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డీఎస్పీ విజయశేఖర్, ట్రాఫిక్ సీఐ హరిప్రసాద్‌తో పాటు అధికారులు, ట్యాక్సీ డ్రైవర్లు పాల్గొన్నారు.

# విద్యార్థి సమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో చర్చించాలి : ఏఐఎస్ఎఫ్

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :




ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా విద్యా రంగంలో ఉన్న సమస్యలపై జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలో చర్చించి పరిష్కారం చూపాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా శుక్రవారం శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయం ఎదుట జిల్లా స్థాయి నిరసన చేపట్టారు. ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కొగిలి మునిచందు, నియోజకవర్గ నాయకులు అభి, శివ మాట్లాడుతూ రాష్ట్రంలో 6400 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలని, వైద్య విద్య ప్రైవేటీకరణను వెంటనే ఆపాలని కోరారు. జీవో నెంబర్ 77, విద్యార్థి సంఘ నాయకులు విద్యాసంస్థల్లోకి ప్రవేశించకుండా చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, ఖాళీగా ఉన్న 3500 ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని, డిగ్రీ అడ్మిషన్లు ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలని కోరారు. హాస్టల్ మేస్‌చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. వారి డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేసి, చలో సీఎం కార్యాలయం ముట్టడి కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసనలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ముఖేష్, చైతు, సల్మాన్, షాహిద్, హనీ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సిటీ డి.ఎస్.పి శ్రీనివాసులును సన్మానించిన నాగలాపురం నేతలు

ప్రజాభూమి ప్రతినిధి- నాగలాపురం



తిరుపతి జిల్లా, వరదయ్యపాలెం మండలం శ్రీ సిటీ హైటెక్ పోలీస్ స్టేషన్ డిఎస్పీగా బి.వి. శ్రీనివాసులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నాగలాపురం మాజీ సర్పంచ్ విజయకుమార్, శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయం చైర్మన్ జగదీశ్ రెడ్డి శుక్రవారం డి.ఎస్.పి కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువ కప్పి సన్మానించారు. శ్రీ షిరిడి సాయిబాబా చిత్రపటాన్ని డీఎస్పీకి బహుకరించారు.

# సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 02వ తేదీ వరకు శ్రీ కలిగిరి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

ప్రజాభూమిప్రతినిధి - తిరుపతి / కలిగిరికొండ



చిత్తూరు జిల్లా కలిగిరి వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 02వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా సెప్టెంబరు 23న సాయంత్రం 06.00 గం.ల నుండి 08.00 గం.ల వరకు అంకురార్పణ, సేనాధిపతి ఉత్సవంతో వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. 24వ తేదీ బుధవారం ఉదయం 10.15 గం.ల నుండి 11.15 గం.ల వరకు వృశ్చిక లగ్నంలో ధ్వజారోహణం నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలలో ఉదయం 08.00 గం.ల నుండి 09.00 వరకు, రాత్రి 07.00 గం.ల నుండి 08.00 గం.ల వరకు వాహన సేవలు జరుగనున్నాయి. సెప్టంబర్ 27వ తేదీ ఉదయం 11.00 గం.ల నుండి 01.00 గం.ల వరకు కల్యాణోత్సవం జరుగనుంది. ఈ సందర్భంగా ప్రతిరోజూ టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# టీటీడీకి మొబైల్ ఫాస్ట్ ఫుడ్ వాహనం విరాళం

ప్రజాభూమిప్రతినిధి - తిరుమల



తిరుమల శ్రీవారికి శుక్రవారం బెంగళూరులోని ఎం.ఎస్.రామయ్య విద్యా సంస్థలకు చెందిన ఎం.ఎస్.సుందర్ రామ్ అనే భక్తుడు అన్న ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేసేందుకు రూ.14 లక్షల విలువైన అశోక్ లేల్యాండ్ కంపెనీకి చెందిన బడా దోస్త్ మొబైల్ ఫాస్ట్ ఫుడ్ వాహనాన్ని విరాళంగా అందించారు. దీంతో పాటు టీటీడీ శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు రూ.10లక్షలు విరాళం అందించారు. ఈ మేరకు దాత శ్రీవారి ఆలయం ముందు టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి వాహనం తాళాలు, డీడీని అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో లోకనాథం, డిఐ వెంకటాద్రి నాయుడు పాల్గొన్నారు.

# టీటీడీకి రూ.10 లక్షలు విరాళం

ప్రజాభూమిప్రతినిధి - తిరుమల



హైదరాబాద్ కు చెందిన ఆదిత్య పోలెపల్లి అనే భక్తుడు టీటీడీ శ్రీ బాలాజీ ఆరోగ్య వర ప్రసాదిని(స్విమ్స్) పథకానికి రూ.10,11, 116 విరాళంగా అందించా రు. ఈ మేరకు తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.

# పిడుగు పడి -యువకుడు మృతి

ప్రజాభూమిప్రతినిధి - నాయుడుపేటరూరల్

నాయుడుపేట మండలం కలిపేడు పంచాయతీ పరిధిలోని గంగమ్మ కట్ట వద్ద పిడుగుపాటుకు యువకుడు మృతి చెందాడు. మృతుడు గ్రామానికి చెందిన అదురు శివయ్య (22) గా గుర్తించారు. స్థానికులు తెలిపిన వివరాలు మేరకు గ్రామ సమీపంలోని పొలాల వద్ద పనులు చేస్తుండగా పిడుగుపాటుకు గురైనట్లు తెలిసింది. పిడుగుపాటుతో అక్కడికక్కడే అద్దురు శివయ్య మృతి చెందారు. శివయ్య మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# వాకాడు రెవెన్యూ కార్యాలయం ఇన్చార్జిల మయం

## రెండు మూడు పంచాయతీలకు ఒక్క విఆర్ఓ విధులు

ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు




తిరుపతి జిల్లా వాకాడు మండలం వాకాడు రెవెన్యూ కార్యాలయం ఇన్చార్జిల మయంగా మారింది. అందరూ ఇన్చార్జి బాధ్యతలను చూసే దుస్థితి ఏర్పడింది. వాకాడులో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ ని డిప్యూటేషన్ పై గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో పని చేస్తున్నారు. జూనియర్ అసిస్టెంట్ కూడా లేదు. విఆర్వోలకి అదనపు బాధ్యతలు అప్పగించారు. అందువల్ల పూర్తి స్థాయిలో ఇక్కడ బాధ్యతలు నిర్వర్తించలేని పరిస్థితి ఏర్పడింది వీఆర్వోలది. కనీసం పాస్ బుక్కులు చేయలేని పరిస్థితిలో తీవ్ర అవస్థలు పడుతున్న వీఆర్వోలు. ఈ నేపథ్యంలో ఒక్కొక్క విఆర్ఓకి మూడు పంచాయతీలు బాధ్యతలు అప్పగించారు. ఇంచార్జిగా వ్యవహరిస్తున్నారు. విఆర్వోలు రెగ్యులర్ గా పని చేసే రెండు మూడు పంచాయతీలకు అదనపు బాధ్యతలను చూస్తున్నారు. వాకాడు రెవిన్యూ ఆఫీసులో వీఆర్ఏలు, విఆర్వోలు, కంప్యూటర్ ఆపరేటర్లుగా పని చేసే దుస్థితి ఏర్పడింది. వాకాడు మండల రెవెన్యూ ఆఫీసులో మొత్తం మీద ఒక్క కంప్యూటర్ ఆపరేటర్ కూడా లేకపోవడం గమనార్హం. వాకాడు రెవెన్యూ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేయాల్సిన కంప్యూటర్ ఆపరేటర్ మరొక మండలంలో పని చేస్తున్నారు. ఒక సంవత్సరంగా సెలవు పై అక్కడే పని చేస్తున్నారు. కాగా ఇప్పటికైనా దీని పై ఉన్నతాధికారులు స్పందించి జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, రెగ్యులర్ కంప్యూటర్ ఆపరేటర్, విఆర్వోలు, ఆర్ఐ, నియామకానికి చొరవ చూపాల్సిన అవసరం ఎమ్మార్వో కు, సబ్ కలెక్టర్ కు, జిల్లా కలెక్టర్ కు, ఎంతైనా ఉంది. ఈ విషయం మీద తిరుపతి జిల్లా కలెక్టర్ శ్రద్ధ చూపి ఇన్చార్జి లేకుండా రెగ్యులర్ వాళ్ళని వేయవలసిందిగా వాకాడు మండల ప్రజలు కోరుకుంటున్నారు...

# ప్రజాభూమి



## సూపరింటెండెంట్ ప్రవీణ్‌కి కూటమి నేతలు శుభాకాంక్షలు



**ప్రజాభూమి, రామచంద్రపురం.**
రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు వేడుకని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని కూటమి నాయకులు మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పలువురు కూటమి పార్టీ నాయకులు ఆసుపత్రికి వెళ్లి డాక్టర్ ప్రవీణ్ ను దుస్సాలువాతో సత్కరించి, కేకు కోసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏరియా ఆసుపత్రి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో డాక్టర్ ప్రవీణ్ విశేషంగా కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు గొల్లపల్లి కృష్ణ, కడియాల రాఘవన్, చందమామ వాసు, కంచుమర్తి బాబురావు, శ్రీనివాస్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారానికి గురైన బాధితురాలు కుటుంబాన్ని ప్రభుత్వమే అన్ని విధాల ఆదుకోవాలి - పి డి ఎస్ యు (విజృంభణ) డిమాండ్.




**ప్రజాభూమి, గోకవరం,**
తూర్పుగోదావరి జిల్లా గోకవరంలో గత పది రోజుల క్రితం పదహారేళ్ల అమ్మాయిపై అత్యాచారం జరిగిన విషయంలో ప్రభుత్వం ఆర్దికపరంగా అమ్మాయి కుటుంబాన్ని ఆదుకోవాలని శుక్రవారం నాడు గోకవరం ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్యు విజృంభణ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, ఎమ్మార్వో గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఎమ్మార్వో గారు సానుకూలంగా స్పందించి ఈ రిపోర్టు ఉన్నత అధికారుల దృష్టిలో పెడతామని అన్నారు.ఈ సందర్భంగా పిడిఎస్యు విజృంభణ రాష్ట్ర కార్యదర్శి కె.సతీష్ మాట్లాడుతూ సమాజంలో ఇలాంటి ఘటనలు జరిగడం చాలా దుర్మార్గం,బాధాకరం, అవమానకరం కాబట్టి అన్ని విధాల ప్రభుత్వం బాధితురాలి కుటుంబానికి ఆర్థిక సహకారం అందించాలని ఆయన కోరారు. ప్రధానంగా ఒక దళిత మైనర్ అమ్మాయిపై అత్యాచారం జరిగితే ఓట్లు వేసి గెలిపించుకున్న నియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గారు ఆ కుటుంబానికి భరోసా కల్పించకపోవడం, పరామర్శించక పోవడం చాలా దుర్మార్గమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యే గారు,అలాగే జిల్లా కలెక్టర్ వారు స్పందించి వారి కుటుంబానికి 25 లక్షల నష్టపరిహారం ,రెండు ఎకరాల పొలం,ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) జిల్లా కన్వీనర్ డొక్కులూరి సంగీత, తల్లిదండ్రులు, బంధువులుగంగ, రాజు, స్వర్ణలత ,వెంకట్ ,గణేష్, వినయ్ పాల్గొన్నారు.

## సబ్ జైలుని పరిశీలించిన జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రెటరీ.



**ప్రజాభూమి, రామచంద్రపురం.**
రామచంద్రపురం పట్టణంలో గల సబ్ జైలును జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ ఎన్. శ్రీలక్ష్మి గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా రిమాండ్ లో ఉన్న ఖైదీలకు అందుతున్న ఆహార పదార్థాలు,తాగునీరు తదితర సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. రిమాండ్ లో ఉన్న వారికి న్యాయవాదిని పెట్టుకునే ఆర్థిక స్తోమత లేని వారికి ఉచితంగా న్యాయ సహాయం అందిస్తామని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సబ్ జైల్స్ అధికారిఎల్.రంగస్వామి, రామచంద్రపురంసబ్ జైలు సూపరిండెంట్ కె. వెంకటేశ్వరరావు, న్యాయవాది పి.వి. ఎస్.జానకి, లోక్ అదాలత్ సిబ్బంది సుభాషిణి, పేరా లీగల్ వాలంటీర్ ఎం. జ్యోత్స్న దేవి, పాల్గొన్నారు.

## మోడరన్ ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో కిరణ్ ఆసుపత్రి కంటి వైద్య శిబిరం



**ప్రజాభూమి, రామచంద్రపురం.**
రామచంద్రపురం పట్టణం మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో మోడరన్ ఎన్ఎస్ఎస్ యూనిట్ల సౌజన్యంతో కిరణ్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 700 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. 52 మంది విద్యార్థులకు ఉచితంగా కళ్ళజోళ్ళు అందజేశారు. 25 మంది విద్యార్థులను మెరుగైన వైద్యం కోసం కిరణ్ కంటి ఆసుపత్రి మెయిన్ బ్రాంచ్ కు రిఫర్ చేశారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు మాట్లాడుతూ.... సర్వేంద్రియానం నయనం ప్రధానం అనేది అక్షర సత్యమని పేర్కొన్నారు. కంటి సంబంధిత ఇబ్బందులను నిర్లక్ష్యం చేయవద్దని విద్యార్థులకు హితవు పలికారు. సామాజిక సేవ చేయటంలో కిరణ్ కంటి ఆసుపత్రి యాజమాన్యం పలువురికి ఆదర్శమన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ జి మాణిక్యం,ఎ. శ్రీనివాస్. ఎన్. సుధాకర్, బి.మల్లికార్జునరావు , మోడరన్ విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.



## సోదరీమణుల కోసం స్వస్థ్ నారీ స-శక్త్ పరివార్

### గొల్లపాలెంలో కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షులు ఆడబాల






**ప్రజాభూమి, కాజులూరు.**
దేశంలో సోదరీమణుల కోసం ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు పురస్కరించుకుని సేవా పక్షోత్సవాలు కార్యక్రమాల్లో స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ పేరిట ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందని వీటిని మహిళా మణులు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షులు ఆడబాల సత్యనారాయణ పిలుపునిచ్చారు. మూడో రోజు ఈ కార్యక్రమంలో భాగంగా గొల్లపాలెం పీహెచ్ సి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ
మాన్యశ్రీ ప్రధానమంత్రి నరేంద్ర మోడి పుట్టినరోజు సందర్భంగా మహిళలకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలనే సంకల్పంతో ప్రజలందరినీ కోరుకోమని అభ్యర్థిస్తూ సేవ ద్వారా అన్ని గ్రామాలలో ప్రజలకు సేవలు అందించి నరేంద్ర మోడీకి శుభాకాంక్షలు తెలియజేయాలని మండల బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా కాజులూరు మండల బిజెపి అధ్యక్షుడు పుణ్యమంతుల శివాజీ ఏర్పాటు చేసిన ఫ్రూట్స్ వితరణ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి మహిళ తన ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి, సమతుల్యమైన ఆహారం తీసుకుంటూ, బాధ్యతగా కుటుంబాన్ని చక్కబెట్టుకోవాలంటే, ఇలాంటి కార్యక్రమం చాలా అవసరమని, మోడీ మహిళలు అందరి దగ్గర మాట తీసుకోవడం జరిగింది కాబట్టి జిల్లాలో ఉన్న మహిళలందరూ కూడా ఈ కార్యక్రమాన్ని మీమీ గ్రామాల్లో సద్వినియోగం చేసుకోవాలని కోరారు, మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ, మాట్లాడుతూ గొల్లపాలెం దుగుదురు పిహెచ్సిల్లో ఆయా సంబంధిత గ్రామాల్లో ఏ రోజు ఏ కార్యక్రమం జరుగుతుందో అన్ని వివరాలు తమ దగ్గర ఉన్నాయని, అన్ని గ్రామాల నుండి అన్ని గ్రామాలలో కూడా బిజెపి కార్యకర్తలు ప్రతిరోజు పాల్గొంటున్నారని మహిళలందరూ కూడా తప్పకుండా ఈ వైద్య సేవల్ని ఉపయోగించుకుని తమ తమ ఆరోగ్యరీక్ష పరీక్షలు చేయించుకుని ఆరోగ్యంగా ఉండాలని ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆకాంక్ష అని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వృద్ధులకు మహిళలకు ఫ్రూట్స్ వితరణ చేశారు, జిల్లా కార్యవర్గ సభ్యులు పైడికొండల రామకృష్ణ, బిజెపి ఎంపీటీసీ కొప్పన లక్ష్మి, కార్యదర్శి బండారు సత్యనారాయణ, సేవ పక్వాడ మండల కన్వీనర్ పోలిశెట్టి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు నిమ్మన రాజేష్, వాసంశెట్టి రామకృష్ణ, తలాటం అమ్మాజీ హాసనబాధ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, జక్కా శ్రీనివాసరావు గుండారపు శ్రీను, కూటమి నాయకులు సలాది నానాజీ ,గొల్లపల్లి కృష్ణ, ప్రజలు పాల్గొన్నారు.

## నిరాశ్రయ కుటుంబానికి సొంత గూడు నిర్మాణానికి జనసేన యువనేత నాగేంద్ర శ్రీకారం

**విస్తరిస్తున్న డిఎన్ఎఫ్ ఫౌండేషన్ సేవలు**
**నాగేంద్ర తల్లిదండ్రులు చేతులు మీదుగా శంకుస్థాపన**
**నాగేంద్ర సేవలకు ఫిదా అవుతున్న ప్రజలు**





**ప్రజాభూమి, కాజులూరు**
కాజులూరు మండలం ఆర్యవటం గ్రామంలో ఇటివల ఎస్సీ పేటలో దళిత కుటుంబానికి చెందిన ఇల్లు అగ్నికి ఆహూతై సర్వం కోల్పోయి కట్టుబట్టలతో రోడ్డున పడ్డారు.దీంతో ఆకుటుంబంలో భార్యాభర్తలతో పాటు ముగ్గురు చిన్నపిల్లలు పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఈ విషయం స్థానికులు ద్వా తెలుసుకున్న జనసేన యువనేత నాగేంద్ర చలించిపోయరు.దీంతో గ్రామానికి చెందిన సందాల వీర వెంకట సత్యనారాయణ (బాబీ) విజ్ఞప్తి మేరకు దేగల నాగేంద్ర ఫౌండేషన్ (డిఎన్ఎఫ్) చైర్మన్ దేగల నాగేంద్రకుమార్‌బాధిత కుటుంబానికి అండగా నిలిచి ఆకుంబానికి కొత్త ఇల్లు నిర్మించి ఇవ్వానున్నట్ల హామి ఇచ్చారు. ఈ క్రమంలో నాగేంద్ర తల్లిదండ్రులు, బంధనపూడి సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్యనారాయణ దంపతుల చేతుల మీదుగా తమ కుమారు నాగేంద్ర ఇచ్చిన హామీ మేరకు నూతనంగా నిర్మించనున్న గృహానికి శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన భవాని దంపతులకు సర్పంచ్ దంపతులు కొత్త బట్టలు అందజేసి ఆ కుటుంబానికి భరోసా ఇచ్చి వారిని ఆశీర్వదించారు. ఈసందర్భంగా నెల రోజుల్లో ఇంటి నిర్మాణం పూర్తి చేసి అప్పగించనున్నట్లు డిఎన్ఎఫ్ ఫౌండేషన్ అధినేత నాగేంద్ర సూచనలు మేరకు అక్కడ కు విచ్చేసిన డిఎన్ఎఫ్ ప్రతినిధులు ఈసంధర్భంగా హామీ ఇచ్చారు.అనంతరం గ్రామానికి చెందిన పలువురు నాయకులు దేగల తిరుమలవేణి సత్యనారాయణ, దంపతులను చందాల వీరవెంకట సత్యనారాయణ (బాబీ), మాజీ ఎంపిటిసి రాగం పోలరాజు, దళిత నాయకుడు పీతల రాజేష్ బాబు, మాజీ ఉపసర్పంచ్వి.సత్యనారాయణమండల టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బొక్కా రాజు, గ్రామ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వై.నాగేశ్వరరావు, పెండ్రా బాలాజీ, చందాల నాగేంద్ర, దళిత నాయకులు శేషరావు, ఎమ్.సత్యవతి తదితరులు ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.
ఇది ఇలా ఉండగా ఇటివల నాగేంద్ర డిఎన్ఎఫ్ ద్వారా సేవా దృక్పథంతో తలపెట్టిన కార్యక్రమా లు తక్కువ సమయంలోనే విస్తరించి ఆపద వస్తే నేనున్నా నంటూ ముందుకు సాగుతున్న నాగేంద్ర సేవా గుణానికి మండల ప్రజలు ఫిదా అయిపోయి జేజేలు కొడుతున్నారు.

## మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా మోడీ స్త్రీ స్వావలంబన దిశగా బాబు, పవన్



**ప్రజాభూమి,కాజులూరు.**
మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం శక్తివంతంగా ఉంటుందని, బలమైన కుటుంబం బలమైన దేశానికి పునాది అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా, కరప మండలం గురజనాపల్లిలో మహిళల కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని స్థానిక నాయకులు పబ్బినీడి వెంకటకృష్ణ, మామిడాల వెంకటేష్, శర్మ, మాజీ సర్పంచ్ పంపన కన్నారావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా చప్పిడి వెంకటేశ్వరరావు, పెంకే శ్రీనివాస్ బాబా మాట్లాడుతూ, పేదల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రధాని మోడీ, మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. అలాగే మన ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళల స్వావలంబన ఉపాధి ఉచిత బస్ సర్వీసు అనేక విధములుగా కృషి చేస్తున్నారు సెప్టెంబర్ 17 నుంచి గాంధీ జయంతి అయిన అక్టోబర్ 2 వరకు ఈ ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు కొనసాగుతాయని ఐసీడీఎస్ సీడీపీఓ వై. లక్ష్మి వివరించారు. మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. రక్తదానం ప్రాముఖ్యతను వివరిస్తూ, రక్తనిధి ఏర్పాటు ద్వారా అత్యవసర సమయాల్లో రక్తం అవసరమైన రోగులకు ఎంతో మేలు జరుగుతుందని నాయకులు అన్నారు. ఇది పేద ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఆరోగ్య శిబిరంలో కరప పీహెచ్సీ వైద్యులు డాక్టర్ వి. ఏంజలీన్, డాక్టర్ సయ్యద్ ఖతీజా సత్తారి అఫ్రోజ్ మహిళలకు బీపీ, షుగర్, క్యాన్సర్ వంటి వ్యాధులకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే తీసుకోవాల్సిన పోషకాహారం, ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బండారు మురళి, దేవు వెంకటేశ్వరరావు, ముద్రగడ్డ రమేష్, చీపురుపల్లి జయేంద్రబాబు, కోన వెంకటలక్ష్మి, గ్రామసర్పంచ్ అనసూరి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు వై. వీరవేణి, గ్రామకార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ పురందేశ్వరి చొరవతో అక్టోబర్ 1 నుంచి రాజమండ్రి- తిరుపతి విమాన సర్వీసు - ఏపిడి ఎన్ కె శ్రీకాంత్



**ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం**
రాజమండ్రి విమానాశ్రయం నుంచి దేశంలోని ప్రధాన నగరాలకు ఇప్పటికే నడుస్తున్న విమాన సర్వీసులకు తోడు, త్వరలో తిరుపతికి కూడా నేరుగా విమాన సర్వీసులు త్వరలో ప్రారంభం కానున్నట్లు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కృషి ఫలితంగా అక్టోబర్ 1వ తేదీ నుంచి రాజమండ్రి-తిరుపతి మధ్య విమాన సర్వీసు ప్రారంభం అవుతున్నట్టు ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ ఎన్.కె. శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.వారానికి మూడు రోజులు ఈ సర్వీసు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ఏటీఆర్ 72 విమానం తిరుపతి నుంచి ఉదయం 7.40 గంటలకు బయలుదేరి రాజమండ్రి ఉదయం 9.25కి చేరుతుందన్నారు. తిరిగి రాజమండ్రి నుంచి ఉదయం 9.50 గంటలకు బయలుదేరి ఉ.11.15కి తిరుపతి చేరుకుంటుంది. ఈ సర్వీసు ప్రారంభానికి కావాల్సిన ఏర్పాట్ల కోసం ఎయిర్‌లైన్స్ బృందం త్వరలో రాజమండ్రి విమానాశ్రయానికి రానున్నదని శ్రీకాంత్ వెల్లడించారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం**



స్థానిక జిల్లా కోర్ట్ ఆవరణ లో తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత ను నూతన తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందచేసారు. తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ కీర్తి చేకూరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు డిఎల్ఎస్ఏ చైర్మన్ గంధం సునీత ని కలిసిన సంధ ర్భంలో జిల్లాకు చెందిన పలు అంశాలపై చర్చించడం జరిగింది.

## గోపాద క్షేత్రంలో కార్తీక సోమవారం గోదావరి నదికి హారతి.. కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత




**ప్రజా భూమి ప్రతినిధి కొవ్వూరు**
గోష్పాద క్షేత్రంలో అక్టోబర్ 27వ తేదీ కార్తీక సోమవారం గోదావరి హారతిని వైభవోపేతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత తెలిపారు.
శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో విభాగాల వారీగా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ జెడ్ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రతి శాఖ పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు.

భక్తుల సౌకర్యాలు పకడ్బందీ ఏర్పాట్లు

భక్తులకు త్రాగునీటి సదుపాయం, లైటింగ్ ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొనేందున ట్రాఫిక్ జామ్‌లు లేకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ బందోబస్తు కల్పించాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రసాదాల పంపిణీ కేంద్రాల వద్ద తొక్కిసలాట జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, బార్కెటింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి శాఖను ఆదేశించారు.

ఆరోగ్యం, భద్రత %-% ప్రత్యేక శ్రద్ధ

భక్తుల ఆరోగ్య భద్రత దృష్ట్యా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి, మెడికల్ ఆఫీసర్‌ను నియమించాలని డిప్యూటీ డీఎంహెచ్ఓకు సూచించారు. పంట్లులు ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ శాఖను ఆదేశించారు. గజేతగాళ్లను ఏర్పాటు చేసి, 15 బోట్లు అందుబాటులో ఉంచి, వారికి ప్రత్యేక టీషర్టు అందించాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు.

తిరుమల తిరుపతి దేవస్థానం సౌజన్యం

ఈ సందర్భంగా పి.ఆర్. ఆనంద తీర్థాచార్య మాట్లాడుతూ, తిరుమల తిరుపతి దేవస్థానం %-% దాస సాహిత్య ప్రాజెక్ట్ సౌజన్యంతో గోదావరి హారతి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరుకానుండగా, విజయవంతం చేయడానికి అధికారులు, సిబ్బంది అందరూ సహకరించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఈ.వి. సుబ్బారావు, పురపాలక సంఘ మేనేజర్ ఎం.భరత్ బాబు, ఏడి మత్స్యశాఖ ఎస్.కె. దిల్షద్, దాస సాహిత్య ప్రాజెక్ట్ సిబ్బంది, పంపన త్రిమూర్తులు, కలగర శ్రీనివాసు, నిమ్మగడ్డ శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.